అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 7-03-2023

సంపుటి : 9 సంచిక : 65 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50

సెబీ ఏం చేస్తోంది?



అదానీ గ్రూప్‌లో మారిషస్ పెట్టుబడులపై అనుమానాలు : రఘురామ్ రాజన్

- మార్కెట్ పెట్టుబడులపై నియంత్రణా సంస్థలు స్వేచ్ఛగా పనిచేస్తున్నాయా?
- భారత్‌లో 1960..70ల నాటి వృద్ధిరేటు..ఇది చాలా ప్రమాదకరం

న్యూఢిల్లీ : అదానీ గ్రూప్ కంపెనీల్లో మారిషస్ నుంచి వచ్చిన 6.9 బిలియన్ డాలర్ల (సుమారుగా రూ.56వేల కోట్లు) పెట్టుబడులపై సెబీ ఎందుకు విచారణ చేయటం లేదని ఆర్‌బీఐ ...5లో



గర్భంలో ఉండగానే...

మన సంస్కృతీ..విలువలు నేర్పాలి..

- గర్భస్థ శిశువు డీఎన్ఏ మార్చొచ్చు..
- జేఎన్‌యూలో ఆర్ఎస్ఎస్ 'గర్భ సంస్కార్' కార్యక్రమం

న్యూఢిల్లీ : 'గర్భంలో ఉండగానే శిశువుకు సాంస్కృతిక విలువలు' నేర్పించాలంటూ ఆర్ఎస్ఎస్‌కు చెందిన అనుబంధ సంస్థ ఒకటి 'గర్భ సంస్కార్' పేరుతో ప్రచారాన్ని మొదలుపెట్టింది. సమవర్ధినీ న్యాస్ అనే సంస్థ ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ వర్సిటీలో ఒక వర్క్‌షాప్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఢిల్లీలోని ప్రముఖ గైనకాలజిస్టులు, ఆయుర్వేద వైద్యులు హాజరయ్యారు. గర్భంలో ఉన్నప్పుడే శిశువుకు భారతీయ సంస్కృతి, విలువలు నేర్పించాలని, ఆ దిశగా గర్భిణీ స్త్రీలను ప్రోత్సహించాలని గైనకాలజిస్టులను, ఇతర వైద్యులను 'సమవర్ధినీ న్యాస్' జాతీయ కార్యదర్శి మాధురీ మరాథే కోరారు. "17వ శతాబ్దంలో జీజాభాయ్ 'శివాజీ'కి అలాంటి విషయాలే చెప్పింది. మహిళల పట్ల గౌరవం, దేశభక్తి కలిగిన ...5లో



ఆటవిక రాజ్యం

త్రిపురలో బీజేపీ మూకల హింసాకాండ

- ప్రజలపై అంతులేని దారుణాలు
- ఇండ్లు, కార్లను తగలబెట్టిన మూకలు
- రబ్బర్ తోటల ధ్వంసం
- ప్రజల జీవనోపాధి పైనే ప్రధాన దాడులు
- 668 హింసాత్మక సంఘటనలు నమోదు
- సీఐటీయూ, ఏఐకేఎస్ కార్యకర్తల ఇండ్లు కార్యాలయాలే లక్ష్యంగా...



అగర్తలా : త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో నామమాత్రపు మెజారిటీ లభించిన తర్వాత, బీజేపీ నాయకత్వం ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై భయోత్పాతాన్ని కలిగించే దాడులకు పాల్పడుతోంది. ముఖ్యంగా గ్రామాల్లో ఈ పరిస్థితి మరీ ఎక్కువగా కనిపిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వందలాది ఇండ్లు బూడిద కుప్పలుగా మారాయి. రాజకీయ ప్రత్యర్థుల జీవనోపాధులను ధ్వంసం చేయడం, భయానకమైన వాతావరణాన్ని సృష్టించడమే బీజేపీకి ఈ దాడుల వెనుక ...2లో

హింసను ఆపండి..

దేశవ్యాప్త నిరసనలకు సీపీఐ(ఎం) పిలుపు

న్యూఢిల్లీ : త్రిపురలో సీపీఐ(ఎం), వామపక్ష సంఘటన, ప్రతిపక్ష పార్టీకార్యకర్తలపై బీజేపీ సాగిస్తున్న ఎన్నికల అనంతర హింసాకాండను సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండించింది. పార్టీ పొలిట్‌బ్యూరో సోమవారం ఈ మేరకు ...2లో

జేబుకు చిల్లు

వృద్ధికి ధరాఘాతం... 30 ఏండ్ల కనిష్టానికి పొదుపు

- ద్రవ్యోల్బణం దెబ్బకు బతుకు భారం

న్యూఢిల్లీ : అధిక ధరలపై భారతీయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముడి సరుకుల ధరలు పెరగడంతో తయారీ కంపెనీలు ఆ భారాలను ప్రజలపై నెట్టుతున్నాయి. ఇది ద్రవ్యోల్బణంపై మరింత ఒత్తిడి పెంచడంతో ఆ ప్రభావం అంతిమంగా వినిమయంపై పడుతోంది. హెచ్చు ధరలు వృద్ధికి విఘాతంగా మారాయని ఓ ఆంగ్ల పత్రిక కథనం ప్రచురించింది. మరోవైపు కుటుంబాల పొదుపు 30 ఏండ్ల కనిష్టానికి పడిపోయింది. ఆర్‌బీఐ పరపతి విధాన సమీక్షకు భిన్నంగా గడిచిన కొన్ని త్రైమాసికాల్లో వినిమయం, పొదుపూ తగ్గడంతో వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉన్నదని నిపుణులు అంచనా వేస్తున్నారు. కరోనా తర్వాత ఆర్థిక వ్యవస్థ కొంత పుంజుకున్నప్పటికీ.. స్థూలంగా బలహీనంగానే ఉందని ఇటీవల నువామా ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. "దేశీయంగా వినియోగం తగ్గుదల స్పష్టంగా క్షీణిస్తోంది. పెట్టుబడుల వ్యయంలోనూ స్తబ్దత చోటు చేసుకుంటోంది. ఎగుమతులు తగ్గాయి." అని తెలిపింది.

అట్టడుగువర్గాల వినియోగంపై దెబ్బ

గడిచిన జనవరిలో వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ (సీపీఐ) 6.5 శాతానికి ఎగిసింది. గతేడాది డిసెంబర్‌లో ఇది 5.72 శాతంగా, నవంబర్‌లో 5.88 శాతంగా నమోదయ్యింది. 2022-23 ప్రథమార్థం (హెచ్1)లో దేశంలో ద్రవ్యోల్బణం సగటున 7.2 శాతానికి ఎగిసింది. ఇంతక్రితం రెండేండ్లలో ఈ సగటు 5.8 శాతంగా చోటు చేసుకుంది. అధిక ఇన్‌పుట్ ధరలను పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాన్ని ఎదుర్కోవటానికి వివిధ రంగాలలోని కంపెనీలు ఆ భారాన్ని వినియోగదారులపై నెట్టుతున్నాయి. దీంతో ముఖ్యంగా సమాజంలోని అట్టడుగు వర్గాల వినియోగం, పొదుపు స్థాయిలు దెబ్బతింటున్నాయి. "కరోనా తర్వాత దేశంలో వి-ఆకారపు వృద్ధి చోటు చేసుకోనుందనే అంచనాలు నిరుత్సాహంగా కనబడుతున్నాయి. కారణంగా దేశంలో పారిశ్రామిక వద్ధి నిరుత్సాహకరంగా ఉంటోంది. ఇది వేతన వృద్ధిపైనే ప్రభావం చూపుతుంది." అని ఇండియా రేటింగ్స్ పేర్కొంది.

దిగజారిన పొదుపు

మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఎంఓఎఫ్ఎస్ఎల్) విశ్లేషణ ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో కుటుంబాల పొదుపు 4 శాతానికి పడిపోయింది. 2021-22 ఇదే హెచ్1లో జీడీపీలో ప్రజల పొదుపు ...5లో




ఒకే దేశం ఒకే కులం అని ఎందుకనడం లేదు

హిందూ మతం ముసుగులో మనువాదం అమలు

బీజేపీ పాలనలో రాజ్యాంగానికే ప్రమాదం

- వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర, సామాజిక శక్తులు మోడీ సర్కారును ప్రతిఘటించాలి: నవతెలంగాణతో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ



ఒకే దేశం ఒకే పన్ను, ఒకే దేశం ఒకే భాష, ఒకే దేశం ఒకే మతం అంటున్నారు తప్ప ఒకే దేశం ఒకే కులం అని ఎందుకనడం లేదు. బీజేపీ హిందూ మతం ముసుగులో మనువాదాన్ని అమలు చేస్తున్నది.దేశంలోని కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, సామాజిక శక్తులైన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు, మహిళలతోపాటు అగ్రవర్ణాల్లోని కమ్మ, రెడ్డి, వెలమలకు సైతం బీజేపీ వ్యతిరేకం.వారు అధికారంలో ఉండొద్దనీ, చదువుకోవద్దనీ, మహిళలు ఇంటికే పరిమితం కావాలనీ ఆర్ఎస్ఎస్, మనువాదం చెప్తుంది.ఈ అంశాలను ప్రజలకు, సామాజిక శక్తులకు వివరిస్తాం. అయితే వాటి పట్ల వ్యతిరేకత రాకుండా ఉండేందుకు మతం ముసుగులో బీజేపీ ప్రజల మధ్య విద్వేషాలు పెంచి రాజకీయాలు చేస్తున్నది. సామాజిక శక్తులు, దోపిడీ, అణచివేతకు గురవుతున్న కార్మికులు, రైతులను సంఘటితం చేసి బీజేపీని ప్రతిఘటిస్తాం. వామపక్షాలు, సామాజిక శక్తులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, అభ్యుదయవాదు లంతా బీజేపీకి వ్యతిరేకంగా ముందుకు రావాలి. తిరుగుబాటు చేయటానికి కదిలి రండి. సీపీఐ(ఎం) ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జనచైతన్య యాత్ర నేపథ్యంలో నవతెలంగాణ ప్రతినిధి బొల్లె జగదీశ్వర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జాన్‌వెస్లీ చెప్పిన వివరాలు...

ములాఖాత్

నిజామాబాద్‌లో టీచర్ మల్లిఖార్జున్‌పైనా, ఇంకో ప్రాంతంలో భైరి నరేష్‌పైనా సంఘపరివార్ శక్తులు దాడి చేశాయి. మీరు యాత్ర అక్కడి నుంచే ప్రారంభిస్తున్నారు? ప్రజలకు ఏం చెప్తారు?



రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ మనువాద భావాలు విస్తృతంగా పెరుగుతున్నాయి. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామికవాదులు, సామాజిక శక్తులు, మేధావులపై హిందూ మతోన్మాద శక్తుల దాడులు పెరిగాయి. పాఠ్యాంశాల్లో ఉన్న విషయాన్ని బోధించినందుకు టీచర్ మల్లిఖార్జున్‌పై దాడి చేశారు. భైరి నరేష్‌పై దాడి చేయమంటూ నేనే చెప్పానని బండి సంజయ్ అంటున్నారు. మద్దూర్ మండలంలో ఒకరిపై, కొడంగల్‌లో బాలరాజుపై ఇలా చాలా మందిపై దాడులు జరుగుతున్నాయి. ఎంపీ అర్వింద్ లాంటి వారు మాకు రాజ్యాంగమే అవసరం లేదంటున్నారు. పార్లమెంటులో మెజార్టీ ఉంది కాబట్టి అవసరమైతే రాజ్యాంగాన్ని మారుస్తామంటున్నారు. హిందూత్వ ఎజెండాను అమలు చేస్తున్నారు. వర్ణవ్యవస్థ కొనసాగడం, శూద్రులకు చదువుకునే హక్కులేదు, పరిపాలకులుగా ఉండొద్దు, వారంతా సేవకులుగా ఉండాలంటున్నారు. దాన్ని అమలు చేయాలంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం బీజేపీకి అడ్డుగా ఉందని భావిస్తున్నారు. హిందూత్వ ఎజెండాలో భాగంగానే సామాజిక శక్తులపై దాడి జరుగుతున్నది. మల్లిఖార్జున్, నరేష్, బాలరాజు వంటి వారిపై దాడులు పెరిగాయి. మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారు. మైనార్టీలనే కాదు దళితులు, సామాజిక శక్తులను కూడా అణచివేస్తున్నది. ఓసీలుగా ఉన్న రెడ్డి, వెలమ, కమ్మ కులాల కూడా శూద్రులే. వారికీ అధికారం ఉండొద్దు, చదువుకోవద్దన్నది వారి అభిప్రాయం. బ్రాహ్మణ ఆధిపత్యం ఉండాలన్నదే వారి అభిప్రాయం. రాష్ట్రంలో ఉండే 93 శాతం జనాభా కలిగిన ప్రజలు దీన్ని అర్థం చేసుకోవాలి. దీనికి వ్యతిరేకంగా ఉద్యమాలొస్తున్నాయి. సామాజిక శక్తులు ఈ విషయాలను అర్థం చేసుకోవాలి.

వివరాలు 2లో..

తీహార్ జైలుకు సిసోడియా

14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ



- ఎమ్మెల్సీ కవిత ఆడిటర్ గోరంట్ల బుచ్చిబాబుకు బెయిల్

న్యూఢిల్లీ : ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. మార్చి 20 వరకూ 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు వెలువరించింది. అయితే సిసోడియా బెయిల్ అభ్యర్థనపై మార్చి 10న విచారణ ఉంటుందని కోర్టు తెలిపింది. గత శనివారం సిసోడియా కస్టడీని మార్చి 6 వరకూ కోర్టు పొడిగించింది. ఆ గడువు ముగియడంతో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రత్యేక న్యాయమూర్తి ...5లో

నిమ్స్ ఆస్పత్రి జాతీయ రికార్డు



2లో..

ఒకే నెలలో 15 కిడ్నీ మార్పిడి సర్జరీలు

- దేశంలోనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరికొత్త చరిత్ర
- ఆరోగ్యశ్రీ కింద పూర్తి ఉచితంగా శస్త్ర చికిత్సలు

తూముల వద్ద పడిగాపులు

సాగర్ నీరు రాక ఎండిపోతున్న పంటలు

- 7 గంటల పాటు డీఈ నిర్బంధం



నవతెలంగాణ - బోనకల్

నారాయణపురం మేజర్‌కు సాగర్ నీటిని విడుదల చేయాలని ఖమ్మం జిల్లా బోనకల్ నీటిపారుదల శాఖ ఇన్‌చార్జి డీఈ వల్లపు నాగబ్రహ్మయ్యను బీబీసీ పైనే 7 గంటల పాటు సోమవారం అన్నదాతలు నిర్బంధించారు. నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ పంటలు ఎండిపోతున్నాయని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన అన్నదాతలు నారాయణపురం మేజర్ కింద వందలాది ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారు. నారాయణపురం మేజర్‌కు తక్కువ స్థాయిలో సాగర్ నీటిని విడుదల చేయటంతో సాగుచేసిన మొక్కజొన్న పంట ఎండిపోతుందని రైతులు ఆరోపిస్తున్నారు. దాంతో కొన్ని రోజులుగా అన్నదాతలు సాగర్ నీటి కోసం రాత్రింబవళ్లు తూముల వెంట తిరుగుతున్నారు. ఈ క్రమంలో రావినూతల గ్రామానికి చెందిన సుమారు 100 మంది రైతులు ఆదివారం రాత్రి నుంచి బీబీసీ పరిధిలోని నారాయణపురం మేజర్ తూము వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఉదయం 11 గంటల సమయంలో డీఈ తన కారులో వస్తుండగా నారాయణపురం మేజర్ తూము వద్ద ఆయన కారుకు రైతులు అడ్డంగా పడుకున్నారు. దీంతో డీఈ చేసేదేమీ లేక అక్కడే ఉండిపోయారు. రైతుల డిమాండ్ మేరకు రెగ్యులేటర్ మూడు గేట్లను పూర్తిగా ...5లో

నారాయణపురం మేజర్‌కు నీరు విడుదల

రైతుల ఆందోళనతో నారాయణపురం మేజర్‌కు పూర్తిస్థాయిలో సోమవారం ఉదయం 12 గంటల నుంచి సాగర్ నీటిని విడుదల చేశామని డీఈ నాగ బ్రహ్మయ్య తెలిపారు. నారాయణపురం మేజర్‌కు శక్తికి మించి నీటిని విడుదల చేసినా రైతుల తనను నిర్బంధించటం బాధాకరమన్నారు. అధికారులను ఇబ్బందులకు గురి చేయటం వలన రైతులకు జరిగే ఉపయోగం ఏమీ లేదన్నారు. బీబీసీకి వచ్చిన సాగర్ నీటిని బీబీసీ పరిధిలోగల ...5లో

నదుల అనుసంధానానికి ఓకే

గోదావరి, కావేరి తొలిదశలో 140 టీఎంసీల తరలింపు

- తెలంగాణలో ఇచ్చంపల్లి నుంచి రూ.43 వేల కోట్ల ప్రాథమిక అంచనా వ్యయం
- ఛత్తీస్‌గఢ్‌కు ప్రత్యేక సాయం
- ఎన్‌డబ్ల్యూడీఏ భేటీలో తెలంగాణ,ఏపీ కొత్త ప్రతిపాదనలు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

నదుల అనుసంధానం ప్రక్రియకు తెలుగు రాష్ట్రాలు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపాయి. సోమవారం హైదరాబాద్ జలసౌధలో జాతీయ జల అభివృద్ధి సంస్థ 17వ టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించింది . ఎన్‌డబ్ల్యూడీఏ ఛైర్మెన్ భూపాల్‌సింగ్ రాష్ట్రాల అధికారులతోపాటు కేంద్ర శాఖ సలహాదారు శ్రీరామ్ వెదిరే కూడా పాల్గొన్నారు . దేశంలోని ప్రధాన నదుల అనుసంధానంపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు . తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు నదుల అనుసంధాన ప్రక్రియపై లేవనెత్తిన పలు సందేహాలకు సమావేశంలో స్పష్టతనిచ్చారు . తొలిదశ కింద గోదావరి, కష్ణా, పెన్నా ,కావేరి నదుల అనుసంధానంపై ఈ భేటిలో మాట్లాడారు . గోదావరి నదిలో తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉన్న నీటికేటాయింపుల్లో చుక్క నీటిని కూడా నదుల అనుసంధానం ప్రాజెక్టు కోసం వినియోగించుకోబోమని ఎన్‌డబ్ల్యూడీఏ నుంచి గట్టి హామీ లభించింది . రాష్ట్రానికి కేటాయించిన నీటిలో రాష్ట్రం అధికశాతం నీటిని ఉపయోగించుకోలేకపోవడంతో ఆ నీరంతా వధాగా పోతున్నదని భూపాల్ సింగ్ వివరణ ఇచ్చారు . ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఉపయోగించుకోకుండా మిగిలిపోతున్న 141 టిఎంసీలను మాత్రమే తొలిదశ కింద గోదావరి, కావేరి నదుల అనుసంధాన పథకంలో ఉపయోగించనున్నట్టు తెలిపారు. గోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన 980 టీఎంసీల నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పలు ప్రాజెక్టుల డీపీఆర్లకు కేంద్రం నుంచి అనుమతి ఇప్పించాలని తెలంగాణ రాష్ట్రం కోరగా , అందుకు కేంద్ర నదుల శాఖ సలహాదారు వెదిరే శ్రీరామ్ సీడబ్ల్యూసీతో చర్చించి ప్రాజెక్టుల అనుమతులకు కషి చేస్తానని హామీ ...5లో





నిమ్స్ ఆస్పత్రి జాతీయ రికార్డు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి జాతీయ రికార్డు సష్టించింది. ఈ ఏడాది జనవరిలో 15 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించింది. దేశంలో ఒకే నెలలో అత్యధిక కిడ్నీ మార్పిడులు చేసిన ప్రభుత్వ ఆస్పత్రిగా జాతీయ రికార్డు సాధించింది. ఈ సందర్భంగా ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు సోమవారం ఒక ప్రకటనలో నిమ్స్ యూరాలజీ విభాగాన్ని అభినందించారు. అవయవ మార్పిడి సర్జరీలను ఖర్చుకు వెనుకాడకుండా ఆరోగ్యశ్రీకింద పూర్తి ఉచితంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. నిమ్స్ డైరెక్టర్ బీరప్ప అధ్వర్యంలో, నిమ్స్ యూరాలజీ విభాగం ఒకే నెలలో 15 కిడ్నీ మార్పిడి సర్జరీలు విజయ వంతంగా నిర్వహించి జాతీయ రికార్డు సృష్టించడం, పేషంట్లందరూ ఆరోగ్యం గా ఉండటం మంచి విషయం. రాష్ట్ర ప్రభుత్వం అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలన్నీ ఆరోగ్యశ్రీ తో పూర్తి ఉచితంగా నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా ఈ సర్జరీల్లో భాగస్వాములైన వైద్య బృందం, జీవన్ దాన్ కోఆర్డినేటర్ స్వర్ణలతకు మంత్రి హరీశ్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

నిమ్స్ యూరాలజీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ రాహుల్ దేవరాజ్ నేతృత్వంలో డాక్టర్ సీహెచ్ రామ్ రెడ్డి, డాక్టర్ ఎస్ విద్యాసాగర్, డాక్టర్ జీ రామచంద్రయ్య, డాక్టర్ జీవీ చరణ్ కుమార్, డాక్టర్ ఎస్ఎస్ఎస్ ధీరజ్‌తో కూడిన బృందం ఈ సర్జరీలను విజయవంతంగా నిర్వహించింది. డాక్టర్ పద్మజ, డాక్టర్ జే.నిర్మల నేతృత్వంలోని అనస్థీషియా విభాగం నుంచి డాక్టర్ శిభాని, ఇందిర, డాక్టర్ టీ.గంగాధర్, డాక్టర్ భూషణ్ రాజ్ నేతృత్వంలోని నెఫ్రాలజీ విభాగం వారికి సహకరించారు.

మల్టీ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌గా నిమ్స్

నిమ్స్ ఆస్పత్రి మల్టీ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌గా మారింది. ఇక్కడ కిడ్నీతోపాటు కాలేయం, గుండె, ఊపిరితిత్తుల మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు. అవయవ మార్పిడులకు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు కేటాయిస్తూ, పూర్తి ఉచితంగా నిర్వహిస్తున్నది. అంతే కాకుండా రోగులకు జీవితాంతం అవసరమయ్యే మందులను ఉచితంగా అంజేస్తున్నది. ప్రభుత్వ ప్రోత్సాహంతో విజయవంతంగా సర్జరీలు చేస్తున్నట్టు యూరాలజీ విభాగం అధిపతి డాక్టర్ రాహుల్ దేవరాజ్, తెలిపారు. నిమ్స్‌లో 2014 నుంచి 839 కిడ్నీ మార్పిడులు జరిగాయి. ఇందులో 509 లైవ్ ట్రాన్స్‌ప్లాంట్ కాగా, 330 కెడవర్ నుంచి సేకరించినవి. 25 కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సలను నిర్వహించారు. ఇందులో 11 లైవ్, 14 కెడవర్ ఉన్నాయి. 10 గుండె మార్పిడి సర్జరీలను విజయ వంతంగా నిర్వ హించారు. ఒకరికి ఊపిరితిత్తుల మార్పిడి సర్జరీ జరిగింది.

అబ్దుల్లాపూర్‌మెట్ హత్య కేసులో.. మరో ఇద్దరు అరెస్ట్

- నిందితుడు స్నేహితుడు, స్నేహితురాలిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- తెలిసి నేరం దాచినా హంతకులే అవుతారు: డీసీపీ

నవతెలంగాణ-హయత్‌నగర్



రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లా పూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నవీన్ అనే యువకుడిని అతని స్నేహితుడు హరి హర కృష్ణ గత నెల 17న దారుణంగా హత్య చేసిన ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో హరిహరను పోలీస్ కస్టడికి తీసుకుని విచారిస్తున్నామని ఎల్బీనగర్ జోన్ డీసీపీ సాయిశ్రీ తెలిపారు. సోమవారం ఎల్బీనగర్ ఉన్న ఆమె కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. ప్రేమ వ్యవహారమే ఈ హత్యకు కారణమన్నారు. హరిహరా స్నేహితురాలు నిహారికతో పాటు స్నేహితుడు హసన్‌ను కూడా అరెస్ట్ చేశామని తెలిపారు. వారికి హత్య గురించి తెలిసినా కూడా పోలీసులకు చెప్పలేదని.. దాంతో ఇద్దరినీ కూడా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. హత్య జరిగిన తర్వాత నిహారిక రూ. 1500 హరిహరకు ట్రాన్స్‌ఫర్ చేసిందని తెలిపారు. అలాగే నవీన్‌ను హత్య చేసిన తర్వాత ఘటనాస్థలికి హరిహర, హసన్, నిహారిక ముగ్గురు వెళ్లారన్నారు. నిహారిక ఫోన్‌లోని డేటాను కూడా డిలీట్ చేసిందని చెప్పారు. నేరాన్ని చేసినా, చూసి దాచినా నేరమే అని, సమాజంలో నేరాన్ని ఎవరు ప్రోత్సహించినా చట్టవ్యతిరేకమైన చర్య తీసుకుంటామని డీసీపీ తెలిపారు. తాము హరి హర కృష్ణను తీసుకున్న కస్టడీ 9వ తేదీన ముగుస్తుందని తెలిపారు. ఆమె వెంట ఎల్బీ నగర్ ఏసీపీ శ్రీధర్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ ఇన్‌స్పెక్టర్ స్వామి ఉన్నారు.

నార్సింగి శ్రీచైతన్య కాలేజీ రద్దు

- విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు కమిటీ ఏర్పాటు
- దండించే అధ్యాపకులపై నిషేధం
- యాజమాన్యాల సమావేశంలో ప్రభుత్వ నిర్ణయం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రంగారెడ్డి జిల్లాలోని నార్సింగి శ్రీచైతన్య కాలేజీపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. వచ్చే విద్యాసంవత్సరంలో ఆ కాలేజీ గుర్తింపును రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. దీంతో వచ్చే విద్యాసంవత్సరం అక్కడ ప్రవేశాలుండవు. సోమవారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో శ్రీచైతన్య, నారాయణతోపాటు పలు ప్రయివేటు జూనియర్ కాలేజీ యాజమాన్యాలతో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ సమావేశాన్ని నిర్వహించారు. విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి హాజరు కావాల్సి ఉన్నా చివరినిమిషంలో రాలేదు. అయితే ఈ సమావేశంలో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలను తీసుకున్నది. షాద్‌నగర్‌కు చెందిన సాత్విక్ శ్రీచైతన్య కాలేజీ ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకుల వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకుని మరణించిన విషయం తెలిసిందే. కార్పొరేట్ కాలేజీల మార్కులు, ర్యాంకులకు సంబంధించి ప్రచారం చేయడం పైనా దృష్టి సారించింది. వాటి నియంత్రణ కోసం కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. ఇంకోవైపు విద్యార్థుల ఆత్మ హత్యలను నివారించేందుకు కమిటీ వేయాలని నిర్ణయించింది. త్వరలోనే కమిటీ సభ్యులు, విధి విధానాలను ప్రకటించనుంది. విద్యార్థులను దండించే, దూషించే అధ్యాపకులు ఎక్కడా పనిచేయకుండా నిషేధం విధించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు వివరించింది. ఈ సందర్భంగా నవీన్ మిట్టల్ మాట్లాడుతూ ఒక అనుమతి తీసుకుని పలు కాలేజీలను నిర్వహిస్తున్న యాజమాన్యాలకు చెక్ పెడతామని చెప్పారు. విద్యార్థుల ఆత్మహత్యలకు అనేక కారణాలున్నాయనీ, వాటిని అధ్యయనం చేస్తామన్నారు. గ్రేడింగ్ విధానం తేవాలని ప్రభుత్వానికి సూచించామని వివరించారు. నియమ నిబంధనల ప్రకారమే కాలేజీలు నడిచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఎంతో ముఖ్యమనీ, వారిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా నడిచే కాలేజీలపై కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. ప్రయివేటు జూనియర్ కాలేజీల్లోనూ బయో మెట్రిక్ విధానాన్ని ప్రవేశపెడ తామని అన్నారు. వాటిలో కౌన్సిల ర్లను నియమించాలని చెప్పారు. తప్పనిసరిగా విద్యార్థులకు ఒత్తిడి లేకుండా ఎలా ఉండాలో చెప్పేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.కార్యక్రమంలో శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థల ప్రతినిధులు, వివిధ కాలేజీల అధినేతలు, టీపీజేఎంఏ అధ్యక్షులు గౌరి సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

వెబ్‌సైట్‌లో ఇంటర్ విద్యార్థుల హాల్‌టికెట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్ వార్షిక పరీక్షలు ఈనెల 15 నుంచి వచ్చేనెల నాలుగో తేదీ వరకు జరుగుతాయి. విద్యార్థుల హాల్‌టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల ఫొటో, పేరు, సంతకం, మాధ్యమం, సబ్జెక్టులు వంటి వ్యక్తిగత వివరాలను పరిశీలించాలనీ, తప్పులుంటే ఆయా కాలేజీల ప్రిన్సిపాళ్ల దృష్టికి తేవాలని కోరారు. డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను అనుమతించాలని చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు.


ఒకే దేశం ఒకే కులం అని ఎందుకనడం లేదు

(మొదటిపేజీ తరువాయి)

రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వ వైఖరి ఎలా ఉందంటారు?

సామాజిక శక్తులకు రాజ్యాంగం అనేక హక్కులు కల్పించింది. అందులో భాగంగా రిజర్వేషన్లు అమలవుతున్నాయి. ప్రభుత్వరంగ సంస్థల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు ఉద్యోగాలు పొందుతున్నారు. ఇప్పుడు ఓసీల్లో కూడా పేదలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయి. కానీ ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటుపరం చేయడం బీజేపీ విధానం. దీనివల్ల ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు అమలు కావు. డిగ్రీ, పీజీ వంటి ఉన్నత చదువులున్నా అడ్డా కూలీలుగా మారుతున్నారు. ప్రయివేటురంగంలో రిజర్వేషన్లు కావాలన్నా దానిపై కేంద్రం చట్టం తేవడం లేదు. 50 శాతానికిపైగా ఉన్న బీసీలకు రూ.45 లక్షల కోట్ల బడ్జెట్‌లో రూ.రెండు వేల కోట్లు కేటాయించింది. పెట్టుబడిదారులకు రూ.14 లక్షల కోట్ల రాయితీలిచ్చింది. బీసీ గణన చేయాలంటున్నా కేంద్రం అనుకూలంగా లేదు. అది జరిగితే కేంద్రం చేస్తున్న అన్యాయం పట్ల బీసీలు తిరగబడతారని బీజేపీ భావిస్తున్నది. వారిని మభ్యపెట్టేందుకు మతాన్ని వాడుకుంటున్నది. దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం.

> **ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణతో రిజర్వేషన్లు ప్రశ్నార్థకం**
> **దోపిడీ, అణచివేతకు గురయ్యేవారిని సంఘటితం చేస్తాం**
>
> ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటుపరం చేయడం బీజేపీ విధానం. దీనివల్ల ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు అమలు కావు. డిగ్రీ, పీజీ వంటి ఉన్నత చదువులున్నా అడ్డా కూలీలుగా మారుతున్నారు. ప్రయివేటురంగంలో రిజర్వేషన్లు కావాలన్నా దానిపై కేంద్రం చట్టం తేవడం లేదు. 50 శాతానికిపైగా ఉన్న బీసీలకు రూ.45 లక్షల కోట్ల బడ్జెట్‌లో రూ.రెండు వేల కోట్లు కేటాయించింది. పెట్టుబడిదారులకు రూ.14 లక్షల కోట్ల రాయితీలిచ్చింది. బీసీ గణన చేయాలంటున్నా కేంద్రం అనుకూలంగా లేదు.





> హిందూ ముస్లిం మధ్య వైషమ్యాలను బీజేపీ రెచ్చగొడుతున్నది. మెజార్టీ ప్రజలైన హిందువుల ఓట్లతో అధికారంలోకి రావాలని భావిస్తున్నది. కార్పొరేట్లకు వనరులను కట్టబెడుతూ దోపిడీ కొనసాగిస్తున్నది. మత విద్వేషాలు పెంచి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నది. భాగ్యలక్ష్మి ఆలయం, మసీదులను తవ్వాలంటూ బండి సంజయ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. భగత్‌సింగ్ చరిత్రను తొలగించి ఆర్ఎస్ఎస్ వారి చరిత్రను పాఠ్యాంశాల్లో పెడుతున్నారు.

రాష్ట్రంలో బీజేపీ చాపకింద నీరులా విస్తరిస్తున్నదని భావిస్తున్నారా? బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం ఏ పార్టీ?

తెలంగాణపై బీజేపీ కేంద్రీకరించింది. ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు చాపకింద నీరులా ప్రచారం చేస్తున్నాయి. ఇప్పుడున్న నాయకులను నమ్మే పరిస్థితిలో ప్రజల్లేరు. అందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో బలమైన నాయకులు, ప్రజాప్రతినిధులను కొని బలపడాలని భావిస్తున్నది. మోడీ, షా కూడా అదే పనిలో ఉన్నారు. మునుగోడులో ఓటమితో బీజేపీ దూకుడు తగ్గింది. తెలంగాణ పోరాటాల గడ్డ. సాయుధ రైతాంగ పోరాటానికి వేదిక. అభ్యుదయ భావాలున్న ఈ ప్రాంతంలో బీజేపీ ఆటలు సాగవు. రాబోయే కాలంలో ఉన్న సీట్లు నిలబెట్టుకోవడం కూడా ఇబ్బందే.

రాష్ట్రంలో బీజేపీని నిలువరించేందుకు బీఆర్ఎస్‌తో కలిసి నడవాలని సీపీఐ(ఎం) నిర్ణయం తీసుకున్నది. దీనివల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలేంటీ?

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో కార్పొరేట్ల ఆస్తులు పెరుగుతున్నాయి. సామాన్యులపై భారాలు పడుతున్నాయి. ఉపాధి హామీకి రూ.రెండు లక్షల కోట్లు అవసరమైతే బడ్జెట్‌లో కేవలం రూ.60 వేల కోట్లు కేటాయించింది. ఎరువులు, పురుగుమందులపై సబ్సిడీలు ఎత్తేస్తున్నది. దీనివల్ల రైతాంగంపై భారాలు పడుతున్నాయి. కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను హరిస్తున్నది. కార్మిక కోడ్‌లను తెచ్చి సమ్మె హక్కు, వేతన సవరణ హక్కును లేకుండా చేస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తున్నది. ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలు అవలంభించే బీజేపీ దేశానికి ప్రమాదకరం. బీజేపీ విధానాలు మతోన్మాదానికి అనుకూలం. సామాజిక న్యాయానికి గొడ్డలి పెట్టు. ఒకే దేశం, ఒకే భాష, ఒకే మతం, ఒకే సంస్కృతి అంటున్నది. హిందూమతంలో అనేక కులాలున్నాయి. హిందువులంతా ఒకే కులం అని ఎందుకు అనడం లేదు. బీజేపీని ఓడించడం కోసమే బీఆర్ఎస్‌కు మునుగోడులో మద్దతిచ్చాం. భవిష్యత్తులో బీజేపీ పట్ల బీఆర్ఎస్ వైఖరిని బట్టి మా విధానం ఉంటుంది. వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర, సామాజిక శక్తులు ఐక్యం కావాలి. ప్రత్యామ్నాయంగా ఎదగాలి. అప్పుడే రాష్ట్రానికి, ప్రజలకు మేలు కలుగుతుంది.

బీజేపీ విధానాలను నిరంతరం విమర్శిస్తూనే ఉన్నారు. ప్రజలు ఎందుకు అర్థం చేసుకోవడం లేదు. బీజేపీని నిలువరించే శక్తి మీకు ఉందంటారా?

బీజేపీ ప్రమాదాన్ని ఎప్పుడూ చెప్తూనే ఉంటాం. అయితే ఓటు సరుకుగా మారింది. ఇది సీపీఐ(ఎం), ఇతర వామపక్ష పార్టీలకు ఇబ్బందిగా ఉన్నది. అందుకే వామపక్ష అభ్యర్థులకు ఆశించిన ఓట్లు రావడం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వామపక్షాలకు ఎవరిని ఓడించాలో ఆ శక్తి ఉన్నది. బీజేపీని ఓడించడమే మా ప్రధాన లక్ష్యం. ప్రజా వ్యతిరేక విధానాలు, మతోన్మాదం, సామాజిక న్యాయానికి విఘాతం కలిగించే అనేక అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తాం. బీజేపీ కార్మికులకు, రైతులకు వ్యతిరేకం. సామాజిక శక్తులైన దళితులు, గిరిజనుల హక్కులను కాలరాస్తున్నది. బీసీలను ఓటుబ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నది. మైనార్టీలు అభివృద్ధిలో వెనకబడి ఉన్నా సచార్ కమిటీ సిఫారసులను అమలు చేయడం లేదు. కార్మికులు, రైతులతోపాటు సామాజిక శక్తులను బీజేపీకి వ్యతిరేకంగా సంఘటితం చేసి ఉద్యమిస్తాం.



> ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయి. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు, మహిళలు రిజర్వేషన్లను కోల్పోతున్నారు. దీన్ని ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరమున్నది. సామాజిక తరగతులకు తీరని అన్యాయం జరుగుతున్నది. కొందరు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న బీజేపీ పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నది. ఉప్పెనలా ప్రజలు తిరగబడి బీజేపీని ప్రతిఘటిస్తారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించుతారు. ఆ రకమైన చైతన్యాన్ని మేం కల్పించేందుకు ఈ యాత్ర ద్వారా కృషిచేస్తాం.

నిజామాబాద్ ఎంపీ అర్వింద్ కుమార్ గత ఎన్నికల్లో పసుపుబోర్డు ఏర్పాటు చేస్తానంటూ హామీ ఇచ్చారు. ఆ విషయాన్ని రైతుల్లోకి ఎలా తీసుకెళ్తారు?

గెలిపిస్తే పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానంటూ రైతులకు బాండ్ పేపర్ల మీద సంతకం చేసి మరీ హామీ ఇచ్చారు. గెలిచాక ఆ ఊసేలేదు. పోరాడిన రైతులను హేళన చేశారు. ఇచ్చిన హామీ అమలు కోసం ప్రయత్నించడం లేదు. ప్రజాస్వామిక విలువలను అపహాస్యం చేస్తున్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే పద్ధతుల్లో మాట్లాడుతున్నారు. దీన్ని అక్కడి ప్రజలకు, రైతులకు అర్థమయ్యేలా చెప్తాం. వచ్చే ఎన్నికల్లో అర్వింద్‌ను ఓడిస్తాం.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వలసలు ఆగిపోయాయా? ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు లభించాయా?

దేశంలోనే వెనుకబడిన జిల్లాగా ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు పేరున్నది. ఏటా వేలాది మంది ఉపాధి కోసం వలసలు పోతారు. గతంలో కాంగ్రెస్, టీడీపీ అధికారంలో ఉన్నా అభివృద్ధికి చర్యలు చేపట్టలేదు. తెలంగాణ వచ్చాక కొంత మార్పు వచ్చింది. అయినా వలసలు ఆగిపోలేదు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి కాలేదు. నీటి వనరులు పూర్తిస్థాయిలో రైతాంగానికి అందలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదు. కానీ బీజేపీని వ్యతిరేకిస్తున్నందుకే బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నాం. డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలుకు రాజీలేని పోరాటం చేస్తాం.

హిందూ ముస్లిం మత ప్రాతిపదికన, కులాల పేరుతో ప్రజల మధ్య విభజన రాజకీయాలున్నాయి. దీన్ని ఎలా అధిగమిస్తారు?

హిందూ ముస్లిం మధ్య వైషమ్యాలను బీజేపీ రెచ్చగొడుతున్నది. మెజార్టీ ప్రజలైన హిందువుల ఓట్లతో అధికారంలోకి రావాలని భావిస్తున్నది. కార్పొరేట్లకు వనరులను కట్టబెడుతూ దోపిడీ కొనసాగిస్తున్నది. మత విద్వేషాలు పెంచి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నది. భాగ్యలక్ష్మి ఆలయం, మసీదులను తవ్వాలంటూ బండి సంజయ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. భగత్‌సింగ్ చరిత్రను తొలగించి ఆర్ఎస్ఎస్ వారి చరిత్రను పాఠ్యాంశాల్లో పెడుతున్నారు. పురాణాలను చదవాలంటున్నారు. మా యాత్ర సందర్భంగా బీజేపీ చేసే ఈ చర్యలను వివరిస్తాం. లౌకిక శక్తులు, సామాజిక శక్తులు, మేధావులను ఐక్యం చేసి మతోన్మాద చర్యలు ఎండగడతాం.

ప్రభుత్వరంగ సంస్థలను కేంద్రం అడ్డగోలుగా ప్రయివేటువారికి అమ్మడాన్ని ప్రజలు ఎలా భావిస్తున్నారు? కేంద్రం తీరుపై ప్రజల్లో వ్యతిరేకత ఉందంటారా?

పార్లమెంటులో మెజార్టీ ఉంది కాబట్టి ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తున్నది. కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెడుతున్నది. దీనివల్ల సంపద కొందరి చేతుల్లోనే కేంద్రీకృతమవుతున్నది. ఇంకోవైపు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయి. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు, మహిళలు రిజర్వేషన్లను కోల్పోతున్నారు. దీన్ని ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరమున్నది. సామాజిక తరగతులకు తీరని అన్యాయం జరుగుతున్నది. కొందరు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న బీజేపీ పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నది. ఉప్పెనలా ప్రజలు తిరగబడి బీజేపీని ప్రతిఘటిస్తారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దెదిం చుతారు. ఆ రకమైన చైతన్యాన్ని మేం కల్పించేందుకు ఈ యాత్ర ద్వారా కృషిచేస్తాం.

ఆటవిక రాజ్యం

(మొదటిపేజీ తరువాయి)

గల ఉద్దేశ్యంగా వుంది. అందువల్ల, డెయిరీ, పౌల్ట్రీ ఫారాలు, రబ్బర్‌తో సహా అన్ని రకాల పంటలను పూర్తిగా ధ్వంసం చేశారు. చివరకు ఆవులను కూడా బీజేపీ కార్యకర్తలు వదిలిపెట్టలేదు. పశువుల శాలలతో సహా పశువులను తగలబెట్టేశారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాతనే ఈ భయోత్పాతాన్ని కలిగించే దాడులు ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 5వ తేదీ ఉదయం వరకు, త్రిపురలో ఇలాంటి హింసాత్మక సంఘటనలు 668 జరిగాయి. త్రిపురవ్యాప్తంగా సీఐటీయూ, ఏఐకేఎస్ కార్యాలయాలను, కార్యకర్తల ఇండ్లను బీజేపీ లక్ష్యంగా చేసుకుంది. సీఐటీయూకి చెందిన త్రిపుర మోటార్ శ్రామిక్ యూనియన్ కార్యాలయాన్ని పూర్తిగా దోచుకుని ధ్వంసం చేశారు. అఖిల భారత కిసాన్ సభకి చెందిన రాష్ట్ర కమిటీ సభ్యులతో సహా కీలక కార్యకర్తలు తీవ్రంగా గాయపడడంతో ఆస్పత్రిలో చేర్చారు.

బీజేపీ గూండాల దాడుల్లో అపారమైన ఆస్తి నష్టం సంభవించింది. ఇండ్లు, ఇంటి ఫర్నిచర్, టెలివిజన్లు, ఫ్రిజ్‌లు, వాహనాలు, పాలిచ్చే పశువులు, పశువుల కొట్టాలు, రబ్బర్ తోటలు, కాపుకొచ్చిన పంటలు, చెట్లు, చేపలు, కోళ్ళ ఫారాలు ఇలా ప్రతీదీ పూర్తిగా ధ్వంసం చేయబడింది. వామపక్షాలకు చెందిన వందలాదిమంది రాజకీయ కార్యకర్తలు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి గానూ ఇళ్ళు వదిలిపెట్టి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాల్సి వచ్చింది. ఏఐకేఎస్ నేతలు - శంకర్ దేవ్‌నాథ్ (మేఖలీపారా) కాళీంద్ర నాథ్, అజయ్ నాథ్(ఖేయార్‌పూర్ నియోజకవర్గం), బ్రజాపూర్‌కి చెందిన అమర్ దేవ్‌నాథ్, మధ్య లగ్జింబిల్‌కి చెందిన మనీర్ హుస్సేన్, ఘనియామారాకి చెందిన రఫిక్ ఇస్లామ్, గోపాల్ దేవ్‌నాథ్, దులాల్ దేవ్‌నాథ్, బిషాల్‌ఘర్ నియోజకవర్గంలోని పరిమళ్ చౌక్ హమోనికి చెందిన సుఖ్‌లాల్ దేవ్‌నాథ్‌లు ఈ హింసాకాండలో తీవ్రంగా నష్టపోయారు.

జుబరాజ్‌నగర్ నుంచి కొత్తగా ఎన్నికైన ఎంఎల్ఎ, త్రిపుర కిసాన్ సభ రాష్ట్ర కమిటీ సభ్యుడు శైలేంద్ర నాథ్‌కి చెందిన చిన్న రబ్బర్ తోటను కూడా బీజేపీ కార్యకర్తలు తీవ్రంగా ధ్వంసం చేశారు. శైలేంద్ర నాథ్‌కు ఈ రబ్బర్ తోట ఒక్కటే ఆదాయ వనరు. అలాగే, బాక్సానగర్‌లో నిధిర్ లస్కర్, ప్రదీప్ దాస్‌ల రబ్బర్ తోటలు కూడా బీజేపీ గూండాల దాడుల్లో ధ్వంసమయ్యాయి. ఇప్పటివరకు అందని వార్తల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా 50కి పైగా రబ్బర్ తోటలను ధ్వంసం చేశారు.

చాందిపూర్ సీపీఐ(ఎం) అభ్యర్థి కృష్ణేంద్రు చౌదరి ఇంటిపై దాడి చేసి కూల్చివేశారు. మాజీ ఎంఎల్ఎ, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు, త్రిపుర గణ ముక్తి పరిషత్ ప్రధాన కార్యకర్త, ఆయన వ్యక్తిగత అంగరక్షకుడిపై దాడి జరిగింది. ఆయనను ప్రస్తుతం రాష్ట్ర రిఫరల్ ఆస్పత్రిలో చేర్చారు. ఖేయార్‌పూర్‌కి చెందిన సంగీత వాయిద్యకారుడు, ప్రముఖ కళాకారుడు మాణిక్ దాస్ ఇల్లును మార్చి 4వ తేదీన పూర్తిగా ధ్వంసం చేశారు. ఓడిపోయిన బీజేపీ అభ్యర్థి తుఫాజల్ హుస్సేన్ ఆధ్వర్యంలో బాక్సానగర్ నియోజకవర్గంలో ఇలాంటి అర్థరహితమైన, దాడులు అనేకం జరిగాయి. ఏఐకెఎస్ కార్యకర్తలు ఆసీస్ సర్కార్, సురేష్ బర్మాన్, అజిత్ బర్మాన్‌ల ఇండ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. వారి ఇళ్ళలోని సామానును లూటీ చేసి తగలబెట్టారు. అలమిన్, అబూనబి, రోషన్ అలీ దుకాణాలు, ప్రబీర్ బిశ్వాస్ పుస్తకాల దుకాణం కూడా లూటీ చేశారు. ఖుర్షెదార్ రహమాన్, రోషన్ అలీ, హరదన్ సర్కార్ ఇళ్ళు, రతన్ దాస్ ఇండ్లపై బాంబులతో దాడులు చేశారు. లూటీ చేశారు. తుఫాజల్ హుస్సేన్ నాయకత్వంలోని ఇదే బీజేపీ కార్యకర్తల క్రిమినల్ ముఠా రహింపూర్ మార్కెట్, మాణిక్య మార్కెట్, పుతియా మార్కెట్, మాటినగర్ మార్కెట్, బాక్సానగర్ మార్కెట్‌లను ధ్వంసం చేశారు. కమలానగర్, అమండా బజార్ మార్కెట్‌లను బలవంతంగా మూసివేయించారు. నెంబర్ ప్లేట్లు లేకుండా కార్లు, ఇతర వాహనాలు ఉపయోగించి ఈ విధ్వంసకాండను కొనసాగించారు.

ఏఐకేఎస్‌కు బలమైన ప్రాంతాలైనందున ఈ ప్రాంతాలను వారు లక్ష్యంగా చేసు కున్నారు. ఈ అన్ని సంఘటనల్లో, బీజేపీ గూండాలను నివారించడంలో పోలీసు యంత్రాంగం విఫలమైంది. పోలీసు స్టేషన్ ఎదురుగా ఏఐకేఎస్ కార్యకర్తలు గుమిగూడి ధర్నా చేయడంలో ఇక పోలీసులు రంగంలోకి దిగి ఏదో చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించారు. కానీ రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు, దుండ గులు విస్తృతంగా సాగించిన ఈ అమానవీయమైన, విస్తృత హింసాకాండలో ఎవరినీ అరెస్టు చేయలేదు. దాడులను ప్రతిఘటించడానికి, అసెంబ్లీ ఎన్నికల్లో గరిష్ట పోలింగ్ జరిగేలా చూసేందుకు కార్మికులను, రైతులను సమీకరించి, వారిలో విశ్వాసాన్ని నింపడంలో త్రిపుర కిసాన్ సభ, గణ ముక్తి పరిషత్, సీఐటీయూలు అగ్రభాగంలో వుండడంతో ఎఐకెఎస్, సిఐటియులను బిజెపి లక్ష్యంగా చేసుకుంది. గత ఎన్నికలతో పోలిస్తే బిజెపి, దాని మిత్రపక్షాలు ఈసారి 11శాతం ఓట్లు కోల్పోయాయి. ఈసారి ఎన్నికల్లో చాలా స్వల్ప మెజారిటీతో గెలుపొందింది. అఖిల భారత మాజీ జాయింట్ కార్యదర్శి, ఏఐకేఎస్ ప్రస్తుత సికెసి సభ్యుడైన జితేంద్ర చౌదరి మినహా ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు షామ్‌సల్ హక్, ఇస్లాముద్దీన్, శైలేంద్ర నాథ్ కూడా కొత్త అసెంబ్లీకి ఎన్నికయ్యారు. త్రిపురలో తమ కార్యకర్తలు, సభ్యులపై సాగించిన ఈ ఆటవిక్ హింసాకాండకు వ్యతిరేకంగా ఏఐకేఎస్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఆందోళనలు చేపట్టింది. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు, ఎన్నికల అనంతర హింసాకాండను అంతమొందించేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని సీఐటీయూ, ఏఐకేఎస్ లు ఎన్నికల కమిషన్‌ను డిమాండ్ చేశాయి. ఈ హింసకు బాధ్యులైన వారందరినీ అరెస్టు చేసి, ప్రజల జీవితాలకు వారి జీవనో పాధులకు భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని త్రిపుర చీఫ్ సెక్రటరీని, పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశాయి. ఈ తరహా నిరంకుశవాదం, అప్రజాస్వామికవాదం, అమానవీయ ప్రవర్తనాశైలిని ఏ మాత్రమూ సహించలేం. సంఘటిత రైతాంగ, కార్మికోద్యమం ఈ దారుణమైన హింసాకాండ బాధితులకు పూర్తి సంఘీభావాన్ని ప్రకటిం చింది. రైతులు, కార్మికులు ముందుకు వచ్చి ఈ హింసను ప్రతిఘటించాలని, ఈ విస్తృతమైన నేరాలకు పాల్పడిన వారందరిపై కఠినమైన న్యాయపరమైన చర్యలు తీసుకునేలా ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేసింది.



వికలాంగులకు పీఎన్‌బీ సాయం

హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా నగరంలోని వికలాంగులు, అంధులు, సీనియర్ సిటిజన్స్‌కు సాయం అందించింది. ఆ బ్యాంక్ హైదరాబాద్ సర్కిల్ ఆఫీసు ఆధ్వర్యంలో వెల్ఫేర్ ఆఫ్ డిజెబుల్డ్ సీనియర్ సిటిజన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేందర్ సారథ్యంలో 770 మందికి మద్దతును అందించింది. పీఎన్‌బీ సర్కిల్ హెడ్ ఎస్‌వీఎస్‌పి రెడ్డి 36 సీలింగ్ ఫ్యాన్లు అందించారు.

హింసను ఆపండి..

(మొదటిపేజీ తరువాయి)

ఒక ప్రకటన విడుదలజేసింది. మార్చి 2న ఫలితాలు వెలువడిన తర్వాత త్రిపురలో క్రూరమైన దమనకాండకు తెగబడడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అది పట్టపగలే ఖూనీ చేసిందని పొలిట్‌బ్యూరో విమర్శించింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో దాదాపు 10శాతం ఓట్లను, 11 సిటింగ్ సీట్లను కోల్పోయి, అతి స్వల్ప మెజారిటీతో గట్టెక్కిన విషయాన్ని అంగీకరించడానికి ఇష్టపడకే బీజేపీ ఈ క్రూరమైన దమనకాండకు పాల్పడుతోందని పొలిట్‌బ్యూరో విమర్శించింది. రాష్ట్రవ్యాప్తంగా, సీపీఐ(ఎం) మద్దతుదారుల ఇండ్లపై భౌతిక దాడులు, ఆస్తుల ధ్వంసం, బలవంతపు వసూళ్ళ, సామాన్యుల జీవనోపాధిని హరించడం వంటి హింసాత్మక చర్యలతో బీజేపీ పేట్రేగిపోతోంది. వెయ్యికి పైగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోగా, ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు.

వీటిలో 668 కేసులకు సంబంధించి వివరాలను గవర్నర్ అందుబాటులో లేకపోవడంతో రాష్ట్ర యంత్రాంగానికి అందజేశారు. శాంతి భద్రతల పరిస్థితులను పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, శాంతి భద్రతల యంత్రాంగం తక్షణమే జోక్యం చేసుకోవాలని, బాధితులకు తగు ఆర్థిక, వైద్య సాయం అందించాలని పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, త్రిపురలో బీజేపీ సాగిస్తున్న భయోత్పాత రాజకీయాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలకు పూనుకోవాలని సీపీఐ(ఎం) తన శాఖలన్నిటికీ పిలుపిచ్చింది.

దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి ..ఏఐకేఎస్ డిమాండ్

త్రిపురలో తమ కార్యకర్తలు, సభ్యులపై బీజేపీ దుండగులు సాగిస్తున్న ఆటవిక హింసాకాండపట్ల ఏఐకేఎస్ తీవ్ర ఆగ్రహాన్ని, నిరసనను వ్యక్తం చేసింది. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు, ఎన్నికల అనంతర హింసాకాండను అంతమొందించేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని ఏఐకేఎస్ ఎన్నికల కమిషన్‌ను డిమాండ్ చేసింది. ఈ హింసకు బాధ్యులైన వారందరినీ అరెస్టు చేసి, ప్రజల జీవితాలకు, వారి జీవనోపాధులకు భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని త్రిపుర చీఫ్ సెక్రెటరీని, పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేసింది. ఈ తరహా నిరంకుశవాదం, అప్రజాస్వామికవాదం, అమానవీయ ప్రవర్తనాశైలిని ఏ మాత్రమూ సహించలేమని ఏఐకేఎస్ అధ్యక్ష కార్యదర్శులు విజూ కృష్ణన్, అశోక్ ధావలెలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దారుణమైన హింసాకాండ బాధితులకు సంఘటిత రైతాంగ, కార్మికోద్యమం పూర్తి సంఘీభావాన్ని ప్రకటించింది. రైతులు, కార్మికులు ముందుకు వచ్చి ఈ హింసను ప్రతిఘటించాలని, విస్తృతమైన నేరాలకు పాల్పడిన వారందరిపై కఠినమైన న్యాయపరమైన చర్యలు తీసుకునేలా ఒత్తిడి తేవాలని వారు ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి .సీఐటీయూ

త్రిపురలో ఎన్నికల అనంతరం బీజేపీ దుండగులు సాగించిన హింసాకాండను సీఐటీయూ తీవ్రంగా ఖండించింది. తక్షణమే ఈ హింసను నిలుపుచేసేందుకు ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ కోరారు. ఈ మేరకు ప్రకటన జారీ చేశారు. రాష్ట్రంలో హింసను అరికట్టి, సాధారణ పరిస్థితులు పునరుద్ధరించి, అందరికీ రక్షణ కల్పించాలని, ప్రజాస్వామిక హక్కులు పునరుద్ధరించాలని కోరారు. త్రిపురలో అసెంబ్లీ ఎన్నికలు ప్రకటించిన వెంటనే ప్రజలపై ముఖ్యంగా ప్రతిపక్షాలకు చెందిన వారిపై, మద్దతుదారులపై సంఘటిత హింసాకాండ మొదలైందని, ఫలితాలు వచ్చిన తర్వాత ఇంకా ఆ హింస పెరిగిందని, ఇప్పటికీ కొనసాగుతోందని అన్నారు. ఇప్పటివరకు ప్రజలపై, నేతలపై, కార్యకర్తలపై, ప్రతిపక్షాల కార్యాలయాలపై, ట్రేడ్ యూనియన్ కార్యాలయాలపై వెయ్యికి పైగా దాడులు చోటు చేసుకున్నాయని, భౌతిక దాడులు, గృహ దహనాలు, లూటీలు, బలవంతపు వసూళ్ళు కొనసాగుతునే వున్నాయని పేర్కొన్నారు. కార్మికులు ఎంతో కష్టపడి సంపాదించిన సొమ్ముతో కట్టుకున్న యూనియన్ కార్యాలయాలు ఈ దాడుల్లో పూర్తిగా ధ్వంసమయ్యాయని తపన్‌సేన్ పేర్కొన్నారు. చాలా తక్కువ మెజారిటీతో గెలుపొందడం, పైగా తన ఓటు బ్యాంక్ క్షీణించడం వంటి కారణాలు బిజెపి నేతలను తీవ్ర ఆగ్రహానికి గురి చేశాయని, దీంతో వారు తీవ్ర నిరాశా నిస్పృహలతో ఆటవిక దాడులకు తెగబడ్డారని తపన్‌సేన్ పేర్కొన్నారు. ప్రస్తుతం అడ్డూ అదుపు లేకుండా సాగుతున్న ఈ హింసాకాండతో పాలక బిజెపి, ప్రభుత్వ యంత్రాంగం దాహం తీరిందని, ఇది అత్యంత శోచనీయమైన అంశమని అన్నారు. ప్రభుత్వం, రాజ్యాంగపరంగా సంక్రమించిన బాధ్యతలను నెరవేర్చి, శాంతి భద్రతల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఫాసిస్ట్ తరహాలో పాలక పార్టీ సాగిస్తున్న ఈ దాడులకు వ్యతిరేకంగా సమైక్యంగా నిరసన కార్యాచరణ చేపట్టాల్సిందిగా సీఐటీయూ దేశవ్యాప్తంగా గల తన సభ్యులకు యూనియన్లకు విజ్ఞప్తి చేసింది.

వీజీసెట్-2023 క్లాస్ వీ ప్రవేశాల దరఖాస్తు తేదీ పొడిగింపు

• రొనాల్డ్ రోస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

2023-24 విద్యా సంవత్సరానికిగాను వీజీసెట్ - 2023 క్లాస్ వీ లోకి ప్రవేశాలు - దరఖాస్తు స్వీకరించే తేదీ 06.03.2023 నుంచి 16.03.2023 వరకు పొడిగించనున్నట్టు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ సొసైటీ కార్యదర్శి రొనాల్డ్‌రోస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తులను http://tswreis.ac.in, http://mjpt-bcwreis.telangana.gov.in వెబ్‌సైట్‌లలో సమర్పించాలని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

• టీయుఎంహెచ్ఇయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్టంలో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఫిబ్రవరి నెల వేతనాన్ని వెంటనే చెల్లించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఫసియుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొట్లాడి కోరుకొని తెచ్చుకున్న ధనిక రాష్ట్రం తెలంగాణ ఎనిమిదేండ్లకే అప్పులపాలు కావడం దేనికి నిదర్శనమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 33 జిల్లాల్లో వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు గత కొన్ని నెలల నుంచి సక్రమంగా వేతనాలు అందకపోవడం దుర్మార్గం అని పేర్కొన్నారు. ఫలితంగా సిబిల్ స్కోర్ పడి పోతుందనీ, దీని కారణంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త అప్పులు ఇచ్చే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వ కంగా సమస్యలు పరిష్కరించకుండా ఉద్యోగులను చిన్న చూపు చూసి ప్రజల్లో గౌరవం లేకుండ చేయడం త గదని హితవు పలికారు. ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే వేతనాలు చెల్లించకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లను ఐక్యం చేసి దశల వారి ఆందోళన పోరాటాల కోసం కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు.

సత్యానికి, అబద్ధానికి మధ్య తేడాను గమనించాలి



• విలేకర్ల అవగాహన కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి రాజేందర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సత్యానికి, అబద్ధానికి మధ్య తేడాను గమనించి వార్తలు రాయాలని రిటైర్డ్ జడ్జి మంగారి రాజేందర్ చెప్పారు. తమ మనోభావాల విషయంలో ఇద్దరి మధ్య జరిగిన సంభాషణపై పరువునష్టదావా వేస్తామంటే కుదరదనీ, మూడో వ్యక్తి కూడా ఉండాలని చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని నవతెలంగాణ కేంద్ర కార్యాలయంలో ఎడిటర్ ఆర్ సుధాభాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర, జిల్లాస్థాయి విలేకర్లు, డెస్క్ ఇంచార్జీల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం ప్రతి ఒక్కరికి భావప్రకటనా స్వేచ్ఛ ఉందనీ, దానికి పరిమితులు కూడా ఉన్నాయనీ, వాటిని దాటితేనే పరువునష్టదావా ముందుకు వస్తున్నదని తెలిపారు. పరువునష్టదావాను పోలీస్‌స్టేషన్‌లో స్వీకరించరనీ, నేరుగా కోర్టులో చూసుకోవాలని చెప్పారు. ఉద్దేశపూర్వకంగా, కావాలని పరువు దెబ్బతీసేలా ఉండకూడదని సూచించారు. వార్తలు ప్రచురించడంలోనూ, ప్రసారం చేయడంలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర నాయకులు పార్థసారధి, మొఫిసిల్ ఇంచార్జి జి వేణుమాధవరావు, హెచ్ఆర్ మేనేజర్ నరేందర్‌రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే... పాత పెన్షన్ పథకం

• ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, రాజస్తాన్ తరహాలో సీపీఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ ఎంపీ ఎన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. జీవో 317 వల్ల కోల్పోయిన స్థానికతను తీసుకొస్తామన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు మహేష్ కుమార్‌గౌడ్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రోహిన్‌రెడ్డి, బొల్లు కిషన్, నగేష్ ముదిరాజ్, ప్రదీప్ గౌడ్, ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేజీబీవీ టీచర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలనీ, ఉపాధ్యాయుల ప్రమోషన్ల విషయంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఏర్పడిం దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి నెల మొదటి రోజే జీతాలు అందేలా చూస్తామని తెలి పారు. బీఆర్ఎస్ సర్కారుపై ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయని చెప్పారు. కేసీఆర్ సర్కార్‌పై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నదన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయని చెప్పారు. కాంగ్రెస్ చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాద యాత్రకు ప్రజల్లో మంచి స్పందన వస్తున్నదన్నారు. మహేష్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 9న కరీం నగర్‌లో కాంగ్రెస్ భారీ బహిరంగసభ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేష్ భగేల్ హాజరు కానున్నట్టు తెలిపారు.

ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బెదిరింపులు సరైందికాదు

టీపీసీసీ ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్‌ను ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బెదిరించడం సరైందికాదని మహేష్‌కుమార్‌గౌడ్ చెప్పారు. ఇలాంటి వ్యాఖ్యలు పార్టీకి మంచివి కావని తెలిపారు. ఈ విషయాన్ని ఏఐసీసీకి దృష్టికి తీసుకెళతామని చెప్పారు.

సాత్విక్ ఆత్మహత్యపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరపాలి

నగేష్ ముదిరాజ్

శ్రీచైతన్య కళాశాల విద్యార్థి సాత్విక్ ఆత్మహత్యకు బాధ్యులైన వారిని శిక్షించేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఇప్పటికే విచారణ కమిటీ నివేదికలో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయని గుర్తు చేశారు. విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేయడమేకాక, భౌతిక దాడులు చేస్తున్నారని ఆరోపించారు.

ఈ విష యంలో మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి ఉన్నతస్థాయి సమావే శాలంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.కమిటీ నివేదికపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సంపాదకీయం

ప్రజలపై 'గ్యాస్' భారం

ఈశాన్య రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే గ్యాస్ సిలిండర్ ధరలను భారీ ఎత్తున పెంచి సామాన్యుడిని కేంద్ర ప్రభుత్వం బండ బాదుడు బాదింది. ఏరు దాటక ముందు ఓడ మల్లయ్య... దాటిన తరువాత బోడి మల్లయ్య... అనే ఈ తరహా విన్యాసాలు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కొత్తేమి కాదు. ఎన్నికలకు ముందు పెట్రో ఉత్పత్తుల ధరలను స్థిరంగా ఉంచి, ఆ తరువాత భారీగా పెంచడం

> ప్రజలకు అండగా ఉండాల్సిన కేంద్ర ప్రభుత్వం దానికి భిన్నంగా వ్యవహరిస్తూ భారాలు మోపుతోంది. ఇప్పటికే ఉపాధి హామీ నిధుల్లో భారీగా కోత పెడుతున్నట్లు బడ్జెట్ ప్రతిపాదనల్లో పేర్కొంది. ఆహార సబ్సిడీతో సహా వివిధ సంక్షేమ పథకాలకు నిధులను తగ్గించింది. పులిమీద పుట్రలా ఇప్పుడు గ్యాస్ ధర పెంపు! ఈ భారాన్ని మోసే స్థితిలో ప్రజలు ఎంత మాత్రం లేరు. పెంచిన ధరలను కేంద్ర ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలి. లేని పక్షంలో ప్రజాగ్రహాన్ని ఎదుర్కోక తప్పదు.


గతంలోనూ చూశాం. వరుసగా జరిగిన వివిధ రాష్ట్రాల ఎన్నికల పుణ్యమా కొన్ని నెలలుగా స్థిరంగా ఉన్న గ్యాస్ సిలిండర్ ధరలను కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఒక్కసారి పెంచేసింది. అదికూడా ఐదు, పది రూపాయలు కాదు. వంటగ్యాస్ సిలిండర్‌పై 50రూపాయల మోత మోగించింది. వాణిజ్య అవసరాలకు ఉపయోగించే సిలిండర్‌పై ఏకంగా రూ.350.50లు పెంచింది. ఫలితంగా రోడ్డు పక్కన విక్రయించే టీ నుండి అన్ని రకాల తినుబండారాల ధరలు పెరిగి సామాన్యులు సమిధలు కానున్నారు. పెరిగిన ధరల వివరాలు ప్రజలకు తెలిసే లోపే యుద్ధప్రాతిపాదికన వాటిని అమలులోకి తీసుకురావడం కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ వైఖరికి నిదర్శనం. సామాన్యుడిపై పెనుభారం మోపిన మోడీ సర్కారు అదే సమయంలో విమానాలకు వాడే ఇంధనం ధరలను గణనీయంగా తగ్గించింది. ఈ చర్యవల్ల ఎవరికి లాభమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.



మోడీ ప్రభుత్వం మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రంలో వంటగ్యాస్ ధర 414 రూపాయలే! ఇప్పుడు 1,125 రూపాయల నుండి 1,150 రూపాయల వరకు వివిధ ప్రాంతాల్లో చెల్లించాల్సిన పరిస్థితి. దేశీయ కరెన్సీ విలువను పరిగణలోకి తీసుకుంటే గ్యాస్ ధర మనదేశంలోనే అత్యధికం. గతంలో రాయితీని మినహాయించి మిగిలిన మొత్తాన్ని మాత్రమే ప్రజల నుండి వసూలు చేసేవారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం క్రమేణా ఈ పద్ధతిని మార్చివేసింది. రాయితీ మొత్తాన్ని వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా వేస్తామని చెబుతూ సిలిండర్ మొత్తం ధరను వసూలు చేసే పద్ధతిని ప్రారంభించింది. క్రమేణా ఆ రాయితీ మొత్తాన్ని నామమాత్రానికి తగ్గించివేసింది. 2015లో సిలిండర్‌పై 168 రూపాయల రాయితీరాగా, 2018లో గరిష్టంగా 221 రూపాయిల రాయితీ ప్రజలకు లభించింది. ప్రస్తుతం 10 నుండి 16 రూపాయిల రాయితీ మాత్రమే వస్తుండగా, అది కూడా ఖాతాల్లో జమ కావడం లేదు. అంటే, ఒక పథకం ప్రకారం రాయితీకి కేంద్ర ప్రభుత్వం సున్నా చుట్టి, మొత్తం భారాన్ని ప్రజల మీద మోపింది. ఫలితంగా ఉజ్వల యోజన పథకం కింద సబ్సిడీ సిలిండర్లు తీసుకున్న వారు అనివార్యంగా గ్యాస్ వినియోగానికి దూరంగా మారాల్సిన పరిస్థితి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారమే గత ఏడాది కాలంలో 10శాతం మంది ఉజ్వల యోజన పథకం లబ్ధిదారులు ఒక్క గ్యాస్ సిలిండర్‌ను కూడా తీసుకోలేదు. 56.5శాతం మంది నాలుగు, అంతకన్నా తక్కువ సిలిండర్లతో సర్దుకున్నారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. పేద ప్రజలు గ్యాస్‌కు ప్రత్యామ్నాయం వెతుక్కోవాల్సిన స్థితి ఏర్పడుతోంది. ఇది వారి ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు, పర్యావరణానికి హానిగా మారుతోంది.

నిజానికి కొంత కాలంగా ప్రజల ఆర్థిక పరిస్థితులు దుర్భరంగా మారుతున్నాయి. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు తగ్గట్టుగా నిజవేతనాలు పెరగడం లేదు. మరోవైపు ఉన్న అరకొర ఉపాధి కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమి తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం నిరుద్యోగ రేటు గణనీయంగా పెరుగుతోంది. జనవరిలో 7.14శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు ఫిబ్రవరిలో 7.45శాతానికి చేరింది. పట్టణాలతో పాటు, గ్రామాల్లో కూడా పనులులేక ఈసురోమంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. దీంతో ప్రజల కొనుగోలు శక్తి రోజురోజుకి తగ్గుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రజలకు అండగా ఉండాల్సిన కేంద్ర ప్రభుత్వం దానికి భిన్నంగా వ్యవహరిస్తూ భారాలు మోపుతోంది. ఇప్పటికే ఉపాధి హామీ నిధుల్లో భారీగా కోత పెడుతున్నట్లు బడ్జెట్ ప్రతిపాదనల్లో పేర్కొంది. ఆహార సబ్సిడీతో సహా వివిధ సంక్షేమ పథకాలకు నిధులను తగ్గించింది. పులిమీద పుట్రలా ఇప్పుడు గ్యాస్ ధర పెంపు! ఈ భారాన్ని మోసే స్థితిలో ప్రజలు ఎంత మాత్రం లేరు. పెంచిన ధరలను కేంద్ర ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలి. లేని పక్షంలో ప్రజాగ్రహాన్ని ఎదుర్కోక తప్పదు.

'మౌలికానికి' నిధులు వ్యూహాత్మకం!



ప్రభాత్ పట్నాయక్

"భౌతిక మౌలిక వసతుల కల్పన " ప్రతీ దేశంలోనూ అత్యంత అవశ్యమైనదిగా అందరూ పరిగణిస్తారు. దేశాభివృద్ధికి అవసరమైన దానికన్నా ఎప్పుడూ మౌలిక వసతులు తక్కువ మోతాదులోనే ఉంటాయని అందరూ అంగీకరిస్తారు. అందుచేత మౌలిక వసతుల కల్పన రంగంలో ఎంత పెట్టుబడి పెట్టినా అది తక్కువే అవుతుందన్నది వారి అభిప్రాయం. ఈ మాదిరి అభిప్రాయం అభ్యుదయవాదులైన మేధావులు సైతం వ్యక్తం చేస్తారు.

ఈ కారణంగానే మౌలిక వసతుల కల్పన రంగానికి ఎంత కేటాయించినా మామూలుగా ఎవ్వరూ అభ్యంతరం పెట్టరు. ఆ ప్లానుల అమలు సాధ్యమా కాదా అన్న విషయం గురించి, అవి వాస్తవంగా ఆచరణలోకి వస్తాయా రావా అన్న విషయం గురించి, ఆ ప్రాజెక్టులకు కేటాయించిన బడ్జెట్ నంతటినీ ఖర్చు చేయగలుగుతారా లేదా అన్న విషయం గురించి చర్చలు జరుగుతాయే తప్ప అసలు ఆ ప్రాజెక్టులు అవసరమా కాదా అన్న విషయం గురించి చర్చ జరగదు.

ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో మౌలిక వసతుల కల్పన రంగానికి భారీగా కేటాయింపులు పెంచారు. దానిపై చర్చ జరుగుతున్నప్పుడు కూడా బడ్జెట్‌లో కేటాయించిన మొత్తాన్ని యావత్తూ ఖర్చు చేయలేకపోతున్నారన్న విషయం మీద చర్చ జరిగిందే తప్ప అంత ఎక్కువ మొత్తాన్ని కేటాయించడం ఉచితమా కాదా అన్న దాని మీద జరగలేదు. అంత ప్రాధాన్యతను మౌలిక వసతుల కల్పన రంగానికి ఇవ్వడం ఎందుకన్న అంశం మీద చర్చ లేదు. ఈ రంగాన్ని అత్యంత 'పవిత్రమైన' రంగంగా, ఎవరూ ప్రశ్నించడానికి వీలులేని రంగంగా భావించడం వల్లే ఆ విధంగా జరుగుతోంది.

> మన జీడీపీలో కనీసం మూడు శాతం కూడా వైద్య ఆరోగ్య రంగానికి కేటాయించడం సాధ్యం కాదు అని, విద్యారంగానికి కనీసం 6శాతం కూడా కేటాయించడం కుదరదని పాలకులు చెపుతున్నారు. ఆర్థిక వనరుల కొరత కారణంగా ఆ విధమైన కేటాయింపులు చేయడం కుదరడంలేదని వారు అంటున్నారు. అదే మౌలిక వసతుల కల్పన రంగం దగ్గరికి వచ్చేసరికి మాత్రం ఆ మాట అనడంలేదు. నిజానికి ముందు మౌలిక వసతుల రంగానికి అధిక కేటాయింపులు చేసిన తర్వాతనే ఆర్థిక వనరుల కొరత గురించి మాట్లాడటం మొదలుపెడుతున్నారు. ఇలా విద్య, వైద్యం రంగాలను నిర్లక్ష్యం చేయడం అసమానతలను మరింత పెంచే ఆర్థిక వ్యూహంలో భాగమే.

భౌతిక మౌలిక వసతుల కల్పన ఏ మోతాదులో ఉండాలనేది ఒక దేశం అమలు చేసే ఆర్థికాభివృద్ధి వ్యూహం బట్టి ఉండాలి. అంతే తప్ప ఆయా దేశాల ప్రత్యేక పరిస్థితులతో నిమిత్తం లేకుండా అన్ని దేశాలకూ, అన్ని కాలాలకూ ఒకే విధమైన ప్రాధాన్యతతో మౌలిక వసతుల కల్పన రంగం ఉండకూడదు.

సామ్రాజ్యవాదం విస్తరిస్తున్న కాలంలో పోర్టుల నిర్మాణం అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగంగా ఉండేది. భారతదేశాన్ని సామ్రాజ్యవాదులు ఆక్రమించుకున్నప్పుడు సముద్ర మార్గాల ద్వారా అంతర్జాతీయ వాణిజ్యం జరిగే అవకాశాలు పెరిగాయి. సంపన్న దేశాలకు కావలసిన ముడిపదార్థాలను ఎగుమతి చేయడానికి, సంపన్న దేశాలలో ఉత్పత్తి అయిన సరుకులను మార్కెట్లకు తరలించడానికి పోర్టుల అవసరం చాలా రెట్లు పెరిగింది. అందుకే వలసదేశాల్లో అంతకు ముందెన్నడూ లేనంత ఎక్కువగా పోర్టుల నిర్మాణం అవసరం ముందుకొచ్చింది.

అదే పదహారో శతాబ్దంలో పాలించిన షేర్ షా సూరి కూడా తన హయాంలో మౌలిక వసతుల కల్పనకు ఎక్కువ వనరులు కేటాయించాడు. అయితే అతడు ఎక్కువగా రోడ్ల నిర్మాణానికి కేటాయించాడు. ఎందుకంటే అప్పటి ఆర్థిక వ్యూహంలో రోడ్ల ద్వారా సుదూర వ్యాపారం చేయడం ప్రధాన భాగం అయింది. అంత ప్రాధాన్యత సముద్ర వ్యాపారానికి అతను ఇవ్వలేదు.


పోర్టులకు ఇచ్చినట్టే రైల్వే లైన్ల నిర్మాణానికి కూడా బ్రిటిష్ పాలనా కాలంలో అధిక ప్రాధాన్యతనిచ్చారు. మన దేశంలోని ముడి పదార్థాలను రేవు పట్టణాల వరకూ తరలించడానికి అవి అవసరమయ్యాయి. వాటి నిర్మాణంలో పెట్టుబడులు పెట్టే ప్రయివేటు కంపెనీలకు లాభాలు గ్యారంటీ ఇస్తామని కూడా ప్రకటించారు.

అయితే ఎవరు ఎందుకోసం మౌలికవసతుల కల్పనకు ప్రాధాన్యతనిచ్చినా, అంతిమంగా అది దేశానికి లాభమే కదా ఎప్పటికైనా వాటిని నిర్మించాల్సినదే కదా అని వాదించవచ్చు. అయితే భవిష్యత్తులో ఎప్పటికో అవసరం కావచ్చు అన్న పేరుతో మనకున్న పరిమితమైన వనరులను ఎక్కువ ఫలితాలు రాబట్టేలా, మన ఆర్థికవ్యూహం సక్రమంగా అమలు జరిగేలా వినియోగించడం మానేసి మౌలిక వనరుల రంగానికే కేటాయించడం సరైనది కాదు. దానివల్ల ఎక్కడ ఉపాధి కల్పన తక్షణం అవసరమో అక్కడ కల్పించడం సాధ్యం కావడం లేదు.

ఇదే కార్ల్ మార్క్స్ అయితే ఉత్పత్తి శక్తుల ఆధునీకరణను ఎప్పుడూ సమర్థిస్తాడు గనుక తక్షణమే ఉపయోగపడని మౌలికవసతుల కల్పన ప్రాజెక్టులకోసం చేసే కేటాయింపులను కూడా బలపరిచివుండేవాడు అన్న అభిప్రాయం కొంతమందిలో ఉంది. ఉదాహరణకు- బ్రిటిష్ వారు భారతదేశంలో రైల్వేల నిర్మాణం చేపట్టినప్పుడు ఆ రైల్వేలు తక్షణమే వలస పాలకుల దోపిడీకి తోడ్పడేవే అయినా దీర్ఘకాలంలో భారత సమాజం ఆధునీకరణకు ఆ రైల్వేలు దోహదం చేస్తాయి గనుక దానిని మార్క్స్ సమర్థించి ఉండేవాడు అని వారంటారు. కాని న్యూయార్క్ డైలీ ట్రిబ్యూన్ పత్రికకు మార్క్స్ రాసిన ఒక వ్యాసంలో ఈ తరహా ఆధునీకరణకు పూర్తి వ్యతిరేకతను వెలిబుచ్చాడు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఇండియాలో నిర్మిస్తున్న రైల్వేలు భారతీయులకు ఎందుకూ పనికిరావు అని కూడా అన్నాడు. అయితే... దానర్థం రైల్వేలు అసలు ఏ మాత్రమూ భారతీయులకు ఉపయోగపడవు అన్నట్టుగా మనం తీసుకోకూడదు. రైల్వేలు ప్రస్తుతం భారతీయులకు ఉపయోగకరంగా ఉండడమే కాదు, వాటిని ప్రారంభించిన తొలి దినాల్లో కూడా మనకు ఉపయోగపడ్డా యన్నది వాస్తవం. ఆ కాలంలో మన దేశ వనరులను కొల్లగొట్టడం కోసమే వాటిని ప్రారంభించి ఉండొచ్చు. కానీ అవి భారతీయులకు ఎందుకూ పనికిరావు అని చెప్పడం కొంత అతిగా ఉంది. అయితే ఇక్కడ మార్క్స్ నొక్కిచెప్ప దలచుకున్న అంశం వేరు. ఆనాటి కాల మాన పరిస్థితుల్లో భారతీయులకు రైల్వేల నిర్మాణం అంత ప్రాధాన్యత కలిగిన అంశం కాదు. అది అప్పటి వలస పాలకులకు ప్రాధాన్యత కల అంశం. అందుకే వాటి నిర్మాణం చేపట్టడం జరిగింది. అందుకోసం ఇక్కడి వనరులను కూడా ఎక్కువగా ఖర్చు చేయడం జరిగింది. అదే భారతీయులకే స్వేచ్ఛ ఉండివుంటే వారు ఆనాడు అంతంత భారీ వనరులను రైల్వేలకోసం కేటాయించి ఉండేవారు కాదు.

మౌలిక వసతుల స్థాయి ఒక దేశంలో ఎప్పుడైనా, అప్పటి అవసరాలకన్నా కొంత తక్కువగానే ఉంటుంది. ఎప్పటికప్పుడు పెట్టుబడులు పెట్టి ఆ కొరతను అధిగమించాల్సివుంటుంది. అయితే ఎంత మోతాదులో ఆ పెట్టుబడులు ఉండాలి అన్నది ఆనాడు ఆ దేశం రూపొందించుకున్న ఆర్థికాభివృద్ధి వ్యూహం బట్టి నిర్ణయించబడాలి. అంతే తప్ప ఎంత ఎక్కువ పెట్టుబడి మౌలికవసతుల కల్పన రంగంలో పెట్టినా అది తక్కువే అన్న దృక్పథం కూడదు.

ప్రస్తుతం నయా ఉదారవాద దశలో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ పరిస్థితి ఒక ప్రత్యేకమైన డిమాండ్‌ను సృష్టించింది. ఆ డిమాండ్ వ్యక్తమైన ఒకానొక రూపం విమానయాన రంగంలో రద్దీ విపరీతంగా పెరగడం. ఈ రద్దీకి తగినట్టు విమానాశ్రయాలను ఆధునీకరించడం, కొత్తవి నిర్మించడం, పాత వాటిని పునరుద్ధరించడం వంటివి చేపట్టడం అవసరమైంది. ఆ విధంగా చేయకపోతే రద్దీ మరింత పెరిగిపోయేది, ప్రయాణీకులు మరింతగా ఇబ్బందులు పడేవారు. ఈ వాస్తవ పరిస్థితిని చూపించి విమానాశ్రయాల నిర్మాణానికి ఎక్కువ పెట్టుబడులు కేటాయించడాన్ని సమర్థించుకోవచ్చు. ఇటువంటి కేటాయింపులను ఎవరూ వ్యతిరేకించరు. అది ప్రభుత్వ రంగంలో జరిగినా, లేక ప్రయివేటు పెట్టుబడులతో జరిగినా అందుకు అభ్యంతరం వ్యక్తం కాదు. కానీ ఈ పెట్టుబడుల కేటాయింపు అనేది కచ్చితంగా నయా ఉదారవాద ఆర్థిక వ్యూహానికి తగినట్టుగా ఉంది. అదే ఈ దేశంలో ఆర్థిక సమానత్వం సాధించే లక్ష్యంతో వేరే ఆర్థిక వ్యూహం చేపడితే అప్పుడు విమాన ప్రయాణాలకు డిమాండ్ తక్కువగా ఉంటుంది. విమానాశ్రయాల వద్ద రద్దీ తక్కువగా ఉంటుంది. అప్పుడు వాటిని ఆధునీకరించడం కోసం ఇంత భారీగా కేటాయింపులు చేయనవసరం ఉండదు.



ఆర్థిక వ్యూహానికి, మౌలిక వసతుల రంగానికి కేటాయింపులు పెంచాలన్న డిమాండ్‌కి ఏ సంబంధమూ లేదన్న వైఖరి తీసుకోవడం ద్వారా ఆ డిమాండ్ వర్గ స్వభావాన్ని మరుగు పరుస్తున్నారు. అంటే మౌలిక వసతుల కల్పనకు కేటాయింపులు పెంచాలన్న డిమాండ్ కూడా వర్గ

> ప్రస్తుతం నయా ఉదారవాద దశలో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ పరిస్థితి ఒక ప్రత్యేకమైన డిమాండ్‌ను సృష్టించింది. ఆ డిమాండ్ వ్యక్తమైన ఒకానొక రూపం విమానయాన రంగంలో రద్దీ విపరీతంగా పెరగడం. ఈ రద్దీకి తగినట్టు విమానాశ్రయాలను ఆధునీకరించడం, కొత్తవి నిర్మించడం, పాత వాటిని పునరుద్ధరించడం వంటివి చేపట్టడం అవసరమైంది. ఆ విధంగా చేయకపోతే రద్దీ మరింత పెరిగిపోయేది, ప్రయాణీకులు మరింతగా ఇబ్బందులు పడేవారు. ఈ వాస్తవ పరిస్థితిని చూపించి విమానాశ్రయాల నిర్మాణానికి ఎక్కువ పెట్టుబడులు కేటాయించడాన్ని సమర్థించుకోవచ్చు. ఇటువంటి కేటాయింపులను ఎవరూ వ్యతిరేకించరు.

డిమాండ్‌గానే పరిగణించాలి. ఆ డిమాండ్ అతి పవిత్రమైనదనో, వర్గాలకు అతీతమైనదనో అనుకుంటే అప్పుడు జరుగుతున్న అభివృద్ధి వర్గ స్వభావాన్ని మనం గుర్తించలేం.

మన జీడీపీలో కనీసం మూడు శాతం కూడా వైద్య ఆరోగ్య రంగానికి కేటాయించడం సాధ్యం కాదు అని, విద్యారంగానికి కనీసం 6శాతం కూడా కేటాయించడం కుదరదని పాలకులు చెపుతున్నారు. ఆర్థిక వనరుల కొరత కారణంగా ఆ విధమైన కేటాయింపులు చేయడం కుదరడంలేదని వారు అంటున్నారు. అదే మౌలిక వసతుల కల్పన రంగం దగ్గరికి వచ్చేసరికి మాత్రం ఆ మాట అనడంలేదు. నిజానికి ముందు మౌలిక వసతుల రంగానికి అధిక కేటాయింపులు చేసిన తర్వాతనే ఆర్థిక వనరుల కొరత గురించి మాట్లాడటం మొదలుపెడుతున్నారు. ఇలా విద్య, వైద్యం రంగాలను నిర్లక్ష్యం చేయడం అసమానతలను మరింత పెంచే ఆర్థిక వ్యూహంలో భాగమే. ప్రజల సంక్షేమానికి చేయువలసిన ఖర్చును బాగా తగ్గించి అలా మిగిల్చిన వనరులను మౌలిక వసతుల కల్పన రంగానికి కేటాయిస్తున్నారు. అందులో ప్రయివేటు పెట్టుబడిదారులు బాగా దోచుకోవచ్చు.

దేశ ఆర్థిక వ్యూహాన్ని మార్చినప్పుడు పాలకులు చెప్పే వాదనలు పని చేయవు. అయితే ఆర్థిక వ్యూహం మారాలంటే అందుకు శ్రామిక వర్గ ప్రజానీకాన్ని యావత్తూ సంఘటితం చేసి కదిలించగలగాలి. అంతా ఎందుకు కదిలి పోరాడాలో ఆ శ్రామిక వర్గానికి అర్థం కావాలంటే వారికి ఈ మౌలిక వసతుల కల్పన రంగానికి చేస్తున్న అధిక కేటాయింపుల వెనుక ఉన్న వర్గ వ్యూహం ఏమిటో బోధపరచాలి.

(స్వేచ్ఛానుసరణ)



శ్రామికవర్గ ఐక్యపోరాటాలే మార్గం



కాసు మాధవి
9492585106

మహిళలు ఎక్కడ పూజింప బడతారో అక్కడ దేవతలు సంచరిస్తారని భారతీయ సంస్కృతిలో నానుడి. నాటి నుండి నేటి వరకు సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఉత్పత్తిలో, అభివృద్ధిలో అంతే స్థాయిలో భాగస్వామ్యం వహిస్తున్నారు. చరిత్రలో ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు మహిళల సగభాగం భాగస్వామ్యంతోనే విజయం సాధించారు. సమాజ అభివృద్ధిలో ఎంతో ప్రాధాన్యత గల మహిళ నాటి నుండి నేటి వరకు వివక్ష, అణచివేత, హింస, వెనుకబాటుతనానికి గురవుతూనే ఉంది. 1990 న్యూయార్క్ టైమ్స్‌లో ఆసియా మరియు ఆఫ్రికాలో లింగ నిష్పత్తి గురించి అమర్త్య సేన్ రాసిన వంద మిలియన్లకు పైగా మహిళలు తప్పిపోయారు అనే వ్యాసం మూడు దశాబ్దాల తర్వాత నేటికి కూడా భారత దేశానికి వర్తిస్తుంది. భారత్‌లో 2011 జనాభా లెక్కల ప్రకారం లింగ నిష్పత్తి ప్రతి 1000 మంది పురుషులకు 940 మహిళలు మాత్రమే ఉన్నారు. మగ పిల్లాడు పుడితే పండగ, ఆడ పిల్ల పుడితే దండగ అని పుత్రుడు పున్నామ నరకం నుండి కాపాడేవాడు అనే ధోరణి తల్లిదండ్రులలో బలంగా ఉంది. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఆడపిల్ల అని తెలియగానే సెక్స్-సెలక్టివ్ అబార్షనులు, భ్రూణ హత్యలు అధికమయ్యాయి. ఐక్యరాజ్యసమితి రూపొందించిన లైంగిక అసమానతల సూచీలో భారతదేశం 134వ స్థానంలో ఉంది. కార్మికశక్తి, వారి ఆదాయాలు, అక్షరాస్యత, జననాల నిష్పత్తిలో అడుగున ఉన్న ఇరవై దేశాలలో భారత్ మొదటి స్థానంలో ఉంది. విద్యా నివేదిక ప్రకారం దేశంలో నిరక్షరాస్యులలో మహిళలు 68శాతం ఉన్నారు. 18ఏండ్లు నిండకముందే 41శాతం బాల్య వివాహాలు జరుగు తున్నాయి. 70శాతం బాలికలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.

ఐ.ఎల్.ఓ. ఫిలడెల్ఫియా ప్రకటన 1944 ప్రకారం జాతి, సంప్రదాయం, లింగ భేదాలు లేకుండా స్వేచ్ఛగా, గౌరవ ప్రదంగా, ఆర్థిక భద్రతతో, సమాన అవకాశాలతో మనుష లందరూ తమ తమ ఆర్థిక పరిపుష్టిని, మానసిక ఉన్నతిని సాధించుకునే హక్కును కలిగి ఉన్నారు. ఆస్ట్రేలియన్ హ్యూమన్ రైట్స్ కమిషన్ టెలీఫోన్‌లో జరిపిన ఒక సర్వే ప్రకారం లైంగిక వేధింపులు అనేవి పని ప్రదేశాలలో దేశ వ్యాప్తంగా విస్తరించి ఉన్నట్లు తేలింది. పదిహేను ఆపై వయసున్న ప్రతి నలుగురు మహిళలలో ఒకరు తమ సహ ఉద్యోగుల చేతిలో వేధింపులకు గురయ్యారు. లైంగిక వేధింపులకు గురైనప్పుడు అది ఆ వ్యక్తులపైన మానసిక, శారీరక వ్యధ కలిగించడమే కాక ప్రతికూల, వేధనా భరిత ప్రభావాన్ని చూపుతుంది. వేధింపులకు గురైన శ్రామికులు తమ వృత్తిలో ఉన్నత ప్రతిభను చూపలేకపోతారు. దీని ప్రభావం మిగిలిన శ్రామికుల మీద కూడా పడి సమిష్టి పని మందగించడం, ఆర్థిక నష్టం, ఉత్పత్తి సామర్థ్యం కుంటు పడుతుంది. ఇది దేశ సమగ్ర అభివృద్ధిపై, దేశ ప్రజల సంక్షేమంపై హానికారక ప్రభావాన్ని కలిగిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇది సహించ కూడనిది. శ్రామికులు తమ రోజులోని అధిక భాగాన్ని గడిపే స్థలం గనుక అందరు శ్రామికులకు రక్షణనిచ్చే, భద్రమైన, వ్యత్యాసాలు పాటించని, హింసలేని పనిప్రదేశం హక్కుగా కలిగి ఉంటారు. అందువలన లైంగిక వేధింపులు నిరోధించడం, వాటిపై చర్యలు తీసుకోవడం రెండూ సమాజానికి అవసరం.

> ఇంట్లో, సమాజంలో, పని ప్రదేశంలో కనీస వేతనం కోసం, పని భద్రత కోసం, గౌరవ ప్రధమైన జీవనం కోసం పెట్టుబడిదారీ దోపిడీకి గురవుతున్న శ్రామిక వర్గాన్నంతటినీ కలుపుకొని లెనిన్ మహాశ యుడు చెప్పినట్లు ప్రతీ వంటగత్తె ఒక ఉద్యమకారిణిగా మారి అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తిగా పోరాడవలసిన అవసరం ఉంది.

నేడు దేశాన్ని పట్టి పీడిస్తున్న మరో సమస్య మహిళల, బాలికల అక్రమ రవాణా. దేశంలో కోట్ల డాలర్ల వ్యాపారంగా సాగుతుంది. వెట్టి చాకిరీ, లైంగిక దోపిడీ, అశ్లీలత, అవయవాల తొలగింపు, నిర్బంధం, హింస, వంచన, బలాత్కారం, భయపెట్టడం, పనికి తగిన వేతనం చెల్లించకపోవడం, వివాహం పేరుతో వంచించడం, బలవంతపు నిర్బంధంతో మానసిక క్షోభకు గురిచేయడం లేదా మహిళను గర్భవతిని చేయడం, మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు బానిసగా మార్చడం వంటివి మానవ అక్రమ రవాణా కింద పరిగణిస్తారు. ప్రభుత్వం మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు జాతీయ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. ఇమ్మోరల్ ట్రాఫికింగ్, బాల కార్మిక నిర్మూలన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి. దిశ, నిర్భయ చట్టాలకు బడ్జెట్ కేటాయించి ఖర్చు చేయాలి.

భారతదేశంలో స్త్రీ సమస్యలకు సంబంధించి మహిళగా, శ్రామిక మహిళగా, పౌరురాలిగా సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగా లలో వివక్షకు, దోపిడీకి గురవుతుంది. ప్రపంచీకరణ, నయా ఉదారవాద విధానాలు మరింత దిగజారుస్తూ స్త్రీని వ్యాపార వస్తువుగా చిత్రీకరిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో మహిళ లకు అండగా ఉండవలసిన ప్రభుత్వం మహిళల చేత అధిక పని గంటలు వెట్టి చాకిరీ చేయించుకుంటూ ఎలాంటి వేతనం లేకుండా ఫ్యాన్సీ పేర్లతో పిలుస్తూ శ్రమ దోపిడీకి గురిచేస్తుంది. ఇంట్లో, సమాజంలో, పని ప్రదేశంలో కనీస వేతనం కోసం, పని భద్రత కోసం, గౌరవ ప్రథమైన జీవనం కోసం పెట్టుబడిదారీ దోపిడీకి గురవుతున్న శ్రామిక వర్గాన్నంతటినీ కలుపుకొని లెనిన్ మహాశ యు డు చెప్పినట్లు ప్రతీ వంటగత్తె ఒక ఉద్యమకారిణిగా మారి అంతర్జాతీ య మహిళా దినోత్సవం స్ఫూర్తిగా పోరాడవలసిన అవసరం ఉంది.

పారిశ్రామిక కార్మికుల వెతలు తీరేదెన్నడు?



భూపాల్

రాష్ట్రం పారిశ్రామికంగా దూసుకుపోతు న్నదని మంత్రి కేటీఆర్ పదే పదే చెబుతున్నారు. 2014 నుండి ఇప్పటివరకు 19,454 కొత్త పరిశ్రమలు వచ్చాయని, 16.48 లక్షల మందికి ఉపాధి లభించిందని అంటున్నారు. రాష్ట్ర జీఎస్‌డీపీలో 11.6శాతం వాటా ఉత్పత్తి రంగం, 3శాతం వాటా మైనింగ్ రంగానిదని లెక్కలు చెబుతున్నాయి. వాస్తవం ఉండవచ్చును. ఈ అభివృద్ధిలో ప్రభుత్వం యజమానులకే పెద్ద పీట వేస్తున్నది. కార్మికుల శ్రమకు విలువ ఇవ్వడం లేదు. ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా రూ.4,000 కోట్లు పారిశ్రామికవేత్తల రాయితీల కోసమే కేటాయించారు. వందల ఎకరాల భూములు, మౌలిక సదుపాయాలు, వందల కోట్ల రూపాయల సబ్సిడీలు ఇచ్చినా యాజమాన్య సంఘాలైన సిఐఐ, ఎఫ్‌టిసిసిఐలు కార్మికుల వేతనాలు పెంచకుండా అడ్డుకుంటున్నాయి.

> రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోని ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు, చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్స్, చివరికి సర్పంచుల వరకు కూడా వేతనాలు పెంచుకున్నది. పారిశ్రామిక కార్మికుల పట్ల మాత్రం వివక్ష చూపిస్తూ పారిశ్రామికవేత్తల కొమ్ము కాస్తున్నది. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. 1957 సంవత్సరం 15 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ తీర్మానం, 1991 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికుల కుటుంబ అవసరాలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి.

ప్రతి ఐదేండ్లకొకసారి పెరిగిన ధరలకు అనుగుణంగా చట్టబద్ధంగా ప్రభుత్వం వేతనాలు సవరించాలి. కానీ 2014లో కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా టీఆర్ఎస్ ప్రభుత్వం వేతనాలు సవరించలేదు. రాష్ట్రంలో 75షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లోని కార్మికులకు కనీస వేతనాలు సవరించబడలేదు. ప్రయివేటు రంగంలో పనిచేస్తున్న సుమారు కోటి మందికి పైగా ఉన్న కార్మికుల శ్రమను యజమానులు పిండుకుంటున్నారు.

పెరిగిన శాస్త్ర సాంకేతికత దృష్ట్యా కేంద్ర దోపిడీ యంత్రాల మీద తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తి జరుగుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా పని గంటలు తగ్గించాలని కార్మికవర్గం కోరుకుంటున్నది. మన దేశంలో కూడా రోజుకు 7గంటల పని, వారానికి 5రోజుల పని దినం ఉండాలని కోరుతున్నాం.



కోట్లాది కార్మికులు ప్రతిఘటించినా కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లోని మంద బలంతో నాలుగు లేబర్ కోడ్‌లను తీసు కొచ్చింది. సంఘాలు పెట్టుకోడానికి ఆంక్షలు పెట్టింది. స్వాతంత్ర్యానికి పూర్వం, ఆ తర్వాత కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తున్నది. మినిమం ఫ్లోర్ లెవెల్ వేజ్ పేరిట రోజుకు రూ.178గా నిర్ణయించింది. ఈ వేతనంతో కార్మికులు ఎలా బతకగలుగుతారు? ఈ విషయంలో మాత్రం కేంద్ర ప్రభుత్వంతో పోల్చుకొని రాష్ట్రంలో వేతనాలు పెంచడం లేదు.

తెలంగాణలోని స్థానికులకు పరిశ్రమల యజమానులు ఉద్యోగాలు ఇవ్వడం లేదు. నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎంతమంది స్థానికులకు పరిశ్రమలో ఉద్యోగాలు ఇచ్చారో లెక్కలు చెప్పాలి. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో కాంట్రాక్ట్ కార్మికులు నూటికి 90శాతంపైగా ఉంటున్నారు. హమాలీలు మొదలుకొని భారీ పరిశ్రమలోని స్కిల్డ్ వర్కర్స్ వరకు వలస కార్మికులే అత్యధికంగా ఉంటున్నారు. ఇందులో 80శాతం బీహార్, ఒరిస్సా, బెంగాల్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్తాన్, మహారాష్ట్ర, ఈశాన్య, దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అంతర్రాష్ట్ర వలస కార్మికులే ఉన్నారు.

కాంట్రాక్ట్ లేబర్ యాక్ట్ గానీ, 1979 అంతరాష్ట్ర వలస కార్మిక చట్టం ప్రకారం పీఎఫ్, ఈఎస్ఐ సెలవులు, బోనస్, గ్రాట్యుటీ ఇతర సౌకర్యాలు, చట్టబద్ధ హక్కులు అమలు చేయడం లేదు. చట్టబద్ధంగా రోజుకు 8గంటల పని దినం బదులు 12 గంటలు పని చేయించుకుంటున్నారు. ఓవర్ టైం వేతనాలు ఎక్కడా చెల్లించడం లేదు. అనేక భారీ పరిశ్రమంలో కాంట్రాక్టు, క్యాజువల్, ట్రైనీలు, లాంగ్‌టర్మ్ ట్రైనీలు, ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ నీమ్, న్యాప్స్, న్యాట్స్ లాంటి అప్రెంటీస్ స్కీమ్‌ల ద్వారా నియమింపబడిన వారిని ఉత్పత్తిలో శాశ్వత కార్మికులతో సమానంగా పని చేయిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారు. వలస కార్మికులనైతే కంపెనీల ఆవరణలో చిన్న చిన్న గదులలో 10 నుంచి 15 మందిని పెట్టి కనీస సౌకర్యాలు లేకుండా బానిసల మాదిరి గొడ్డు చాకిరీ చేయిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం లేదా కార్మికశాఖ పర్యవేక్షణ లేదు. ఫిర్యాదు చేసినా పట్టించుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వం కార్మికశాఖ అధికారుల కోరలు పీకింది. కార్మికుల ఆందోళనల నేపథ్యంలో 2021 జూన్‌లో 5 రంగాలకు జీఓ ఫలిచ్చింది. కనీస వేతనం రూ.18,019గా నిర్ణయించింది. విడిఏ రూ.12గా నిర్ణయించారు. కానీ యజమానుల ఒత్తిడికి లొంగి గెజిట్ చేయలేదు. 2012లో నిర్ణయించబడిన కాంట్రాక్ట్ లేబర్ కనీస వేతనం రూ.5,579లే నేటికి అమలవుతున్నది. వీడీఏతో కలిపినా రూ.12,000లకు మించడం లేదు. మిగిలిన రంగాల్లో కూడా ఇంతకన్నా తక్కువ బేసిక్‌లతో కార్మికులు వేతనాలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం మాత్రం అన్ని రాష్ట్రాల కన్నా తెలంగాణలోనే ఎక్కువ వేతనాలున్నాయని బుకాయిస్తున్నది. కనీస వేతనాల విషయంలో కార్మికులను మభ్యపెట్టి యజమానులకు లాభం చేకూర్చుతున్నది. కనీస వేతనం రూ.26,000లు ఉండాలని అన్ని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పెరిగిన ధరలను పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. వంట గ్యాస్ ధర రూ.1,350లు, లీటర్ పెట్రోల్ రూ.120లు, డీజిల్ రూ.110, నిత్యావసర సరకుల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. కాబట్టి పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలను పెంచాలి.

రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోని ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు, చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్స్, చివరికి సర్పంచుల వరకు కూడా వేతనాలు పెంచుకున్నది. పారిశ్రామిక కార్మికుల పట్ల మాత్రం వివక్ష చూపిస్తూ పారిశ్రామికవేత్తల కొమ్ము కాస్తున్నది. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. 1957 సంవత్సరం 15 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ తీర్మానం, 1991 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికుల కుటుంబ అవసరాలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి.

2014 తర్వాత రెండుసార్లు కనీస వేతనాల సలహా మండలిని ఏర్పాటు చేసింది. కనీస వేతన సలహా మండలి ప్రతిపాదనల మేరకు కార్మికశాఖ ద్వారా కాలపరిమితి ముగిసిన అన్ని జీఓలను సవరిస్తూ ప్రతిపాదనలు తెప్పించుకున్నది. ముఖ్యమంత్రి ఆదేశాల కోసం 2015 సంవత్సరం నుండి వేతనాల ఫైళ్ళు సచివాలయంలో మూలుగుతున్నాయి. ఈ స్థితి మారాలని కార్మికులు కోరుతున్నారు.



ప్రపంచ వ్యాప్తంగా రేపు మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోబోతున్నాం. ప్రతి ఏటి లాగానే ఈ ఏడాది కూడా ఎక్కడ చూసినా కూడా లింగ సమానత్వంపై దృష్టి పెడదాం అంటున్నారు. 2023వ సంవత్సరంలో కూడా ఇంకా లింగ సమానత్వంపై దృష్టి పెట్టండి అని అంతర్జాతీయంగా అంటున్నారు అంటే ఈ ఒక్క కోట్ చాలు మహిళల స్థితి సమాజంలో ఎలా ఉందో తెలుసుకునేందుకు. ఇంకా లింగ వివక్షతకు ఎంత గురవుతుంది అని చెప్పడానికి.

నిన్ను నీవు ప్రేమించుకో...



మహిళ తనకంటూ ఒక వ్యక్తిత్వం కోసం పోరాటం చేయకుండా ఇంటికి మాత్రమే అది కూడా స్పెషల్‌గా వంటింటికి మాత్రమే పరిమితమై పిల్లల్ని కనడం, వాళ్ళని పెంచడమే తన జీవిత పరమావధిగా సాగింది ఒకప్పుడు. అక్కడి నుంచి మొదలై తన ప్రయాణాన్ని భూతలం నుంచి విస్తరించి గగనతలం వరకు.. ఎన్నో ఎన్నెన్నో రంగాలలో విస్తరింపజేసుకుంది. తనకంటూ ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకుని నేటి మహిళ - మేటి మహిళగా మారింది. ఈ రూపాంతరంలో స్త్రీ చేసిన పోరాటాలు, త్యాగాలు, మానసిక, శారీరక హింసలు, బలిదానాలు చరిత్రలో ఎన్నో ఎన్నెన్నో ఉన్నాయి. కానీ తను అనుకున్నంతగా ప్రగతి సాధించగలిగిందా అనేది ఓ ప్రశ్న.

మనస్ఫూర్తిగా గౌరవిస్తున్నారా..?

నేటి సమాజంలో స్కవెంజర్ లేదా రోడ్లు ఊడ్చే వనిత నుంచి కలెక్టర్ లేదా దేశాధినేతల వరకు ఉన్న యే మహిళకైనా సరే పూర్తి సాధికారత లభించిందా? లింగ సమానత్వం ఏర్పడిందా..? అన్నది మాత్రం ఇప్పటికీ మిలియన్ డాలర్ క్వశ్చన్ గానే ఉంది. ఇక్కడ నేను ఒక ప్రశ్న వేస్తున్నాను.. ఒక సంస్థకు ఎవరైనా ఒక మహిళ అధికారి ఉంటే ఎంత మంది పురుషులు ఆమెను మనస్ఫూర్తిగా గౌరవిస్తున్నారు? ఒక్కసారి ఆలోచించండి..! పురుషుడి కన్నా స్త్రీ ఎక్కువ సంపాదిస్తూ, సమాజంలో గౌరవ మర్యాదలు పొందుతుంటే అలాంటి వారిని ఎంత మంది భర్తలు తమ భార్యలకు సపోర్ట్ చేస్తున్నారు...? చాలా కొద్ది మంది మాత్రమే అలా ఉన్నారని చెప్పొచ్చు. ఇది పురుషుల మీద ద్వేషంతో కాకుండా బాధతో చెబుతున్నటువంటి విషయం.

పురుషాధిక్యతే కారణం

ఇప్పటికీ అమ్మాయిలు అన్నదమ్ములతో సరి సమానంగా అన్ని విషయాలను, అన్ని అవకాశాలను తమ హక్కులను అధికారాన్ని వినియోగించుకోలేకపోతున్నారు. అలా వాళ్ళు వినియోగించకుండా అడ్డుపడేది కూడా వాళ్ళ ఇంట్లో మొట్టమొదటి స్థానంలో ఉంటుంది తల్లే. దానికి కారణం సమాజంలో ఉన్నటువంటి అత్యంత హేయమైనటువంటి, దుర్భరమైనటువంటి పురుషాధిక్య పరిస్థితులే. భార్యా భర్తలిద్దరూ ఉన్నత ఉద్యోగస్థులై సంపాదిస్తున్నా ఇంటికి వచ్చిన తర్వాత ఇంటి పనులలో భార్యకు చేదోడువాదోడుగా ఎంతమంది భర్తలు ఉంటున్నారో పరిశీలించాలి.

మనమేం చేద్దాం..?

డియర్ మహిళా...! చీరల కోసం, నగల కోసం, సీరియల్ కోసం కాదు నువ్వు చేయాల్సిన పోరాటం. అవి కాదు నీకు నిజమైన అలంకరణ నిచ్చేది "ది బెస్ట్ బ్రాండ్ యు కెన్ వేర్ ఈజ్ యువర్ సెల్ఫ్ ఐడెంటిటీ". డియర్ గర్ల్....! క్యాట్ వాక్‌లు కాదు నీకు కావాల్సింది. కాన్ఫిడెంట్ వాక్‌లు కావాలి. ఆత్మవిశ్వాసం తొణికిసలాడే చూపులూ, నింగిలోనే కాదూ అన్నింటా సగం అని తెలిపే ధీర నడక కావాలి. సమానత్వం నీకు ఒకరు ఇచ్చేది కాదు.. అది నీ జన్మ హక్కు అంటూ నిరూపించుకునేలాగా నీ ప్రతి కదలికలో నీ జ్ఞానం ప్రతిబింబించేలాగా నీ ప్రతి అడుగు ముందుకు సాగాలి. దానికోసం నీవు చేయాల్సింది చాలా చిన్న విషయమే.

ఆరోగ్యం చాలా అవసరం

ఒక మహిళ జీవితం పరిపూర్ణంగా ముందుకు సాగాలన్నా.. ప్రథమంగా కావాల్సింది ఆరోగ్యవంతమైన శరీరం. ప్రతి ఇంట్లో కూడా సహజంగా ఆరోగ్యాన్ని విస్మరించి కుటుంబం కోసం యంత్రంలా పనిచేస్తూ అనారోగ్యం పాలు అయ్యే వాళ్ళల్లో మొదటి స్థానంలో ఉండేది మహిళే. దీనికి కారణం తనకు తన శరీరం మీద ధ్యాస లేకపోవడం. చిన్ననాటి నుంచి ఒక ఆడపిల్లకు తన శరీరాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవడం ఎంత అవసరమో నేర్పించాలి. ఆరోగ్యంవంతమైన శరీరం ఉంటేనే ఆరోగ్యవంతమైన మనసు ఏర్పడుతుంది. సమాజంలో, ముఖ్యంగా మన సమాజంలో స్త్రీలకు ఈ స్పృహ కొరవడిందని కచ్చితంగా చెప్పవచ్చు.

నిర్లక్ష్యం వద్దు

"హెల్తీ మైండ్ రెసిస్ట్ ఇన్ హెల్దీ బాడీ" ఇది చాలా చాలా నిజం. స్త్రీల ఆరోగ్యం ఎప్పుడు నిర్లక్ష్యానికి గురి అవుతూ ఉంటుంది దీనికి కారణం వాళ్ల మైండ్ సెట్టింగ్స్ కూడా అని చెప్పవచ్చు. ఏ చిన్న జబ్బు వచ్చినా ఏమి జరిగినా దాచేసుకోవడం మహిళలకు చాలామటుకు అలవాటు. చెప్పడానికి రకరకాల ఇబ్బందులను ఎదుర్కొంటుంటారు. సహకారం లేని వాతావరణం కూడా దీనికి ఓ ప్రధాన కారణం. ఒక్కసారి యవ్వనాన్ని దాటి 30- 35 ఏండ్లలోకి ఒక మహిళ వచ్చిందంటే ఆమె శరీరంలో ఎన్నో మార్పుల వల్ల ఊబకాయానికి గురవుతుంది. సరైన పోషణ ఉండడం లేదు. తనకు సంబంధించిన చిన్న విషయాలను కూడా పట్టించుకోవాలన్న ధ్యాసే ఉండకపోవడం మహిళలకు సహజంగా తనపైన తమకు ఉండే నిర్లక్ష్యం. చాలా మందికి ఇంట్లో అలాంటి వాతావరణం లేకపోవడం బాధాకరమైన విషయంగా చెప్పొచ్చు.

మీ శరీరాన్ని ప్రేమించుకోండి

అందుకే మొట్టమొదటగా నువ్వు నీ శరీరాన్ని ప్రేమించు. ఎప్పుడైతే ఆరోగ్యవంతమైనటువంటి శరీరం ఉంటుందో అప్పుడు ఆరోగ్యవంతమైన ఆలోచనలు వస్తాయి. "మెదడుకూ, శరీరానికి మధ్యలో ఒక మంచి కోఆర్డినేషన్ అనేది ఏర్పడుతుంది" మంచి ఆలోచనలు వస్తాయి. అలా నిన్ను సృజనాత్మకంగా తీర్చిదిద్దుకుంటూ నీ లక్ష్యసాధనలో ముందుకు వెళ్లడానికి 50 ఏండ్లు వచ్చినా 70 ఏళ్ళు వచ్చినా ఆనందమైన జీవితాన్ని గడపడానికి అవకాశం ఉంటుంది. సో మై డియర్ లేడీస్... లవ్ యువర్ బాడీ. ఎవరైతే తన శరీరాన్ని ప్రేమించుకుంటారో తమ శరీరాన్ని అందంగా ఆరోగ్యవంతంగా ఉంచుకోగలుగుతారు. అప్పుడు మంచి ఆలోచనలనే వస్తాయి. అనుకున్నటువంటి లక్ష్యాన్ని చేరడానికి కూడా చాలా దోహదకారిగా ఉంటుంది. అంతే కాకుండా ఆరోగ్యమైన, బలిష్టమైన శరీరం ఉన్నవారు తమపై జరుగుతున్న దాడులను కూడా ధైర్యంగా ఎదుర్కోగలరు. ఇటీవలె మెడికల్ విద్యార్థి ప్రీతిపై జరిగిన దుర్మరణాన్ని మనం గమనించవచ్చు. శరీరం ఆరోగ్యవంతంగా ఉంటే మనసు కూడా ఆరోగ్యంగా పనిచేసి సమస్య వచ్చినప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే విచక్షణను, ప్రజ్ఞా స్థితిని నేర్పుతుంది. కనుక సో లవ్ యువర్ బాడీ లవ్ యువర్ మైండ్, అండ్ లవ్ యువర్ సోల్. అనేది ప్రతి మహిళా నేర్చుకోవాలి. చివరిగా నేను చెప్పేది ఏమిటంటే మీ ఆరోగ్యం ఎడల మీరు శ్రద్ధ వహించండి. నీవు ఆరోగ్యంగా ఉండడం సమాజం కోసమే కాదు నీ కోసం కూడా.

శరీరం మాట వినండి

నీవు కనుక నిన్ను నీవు ప్రేమించుకో గలిగితే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. నీకేం కావాలి..! నీ శరీరం మాట్లాడుతుంది విను. శరీరం తనకు ఏమి కావాలో చెబుతుందని మీకు తెలుసా..! "ఎస్.. బాడీ స్పీక్స్". నీ శరీరానికి ఎంత శక్తి కావాలి, ఎంత విశ్రాంతి కావాలి. శరీరవయవాలు ఎందుకు సహకరించట్లేదు, ఎందుకు చిరాకు కలుగుతుంది, ఎందుకు అకారణంగా ఏడుపు వస్తుందో చెబుతుంది. దయచేసి వినండి. దానికి సరైన పోషణనిచ్చి సమయానికి మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటూ ఉండండి. ఒక తల్లి గనుక ఆరోగ్యవంతురాలయితే ఆ కుటుంబమంతా చాలా ఆరోగ్యంగా హాయిగా ఉంటుంది. కుటుంబ సభ్యులకు కూడా నాదో విన్నపం. మీ ఇంట్లో ఉన్న మహిళల ఆరోగ్యం ఎడల, వాళ్ళ ఆలోచన ఎడల దృష్టిని నిలపండి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మీ ఇంట్లో ఉన్న మహిళలకు మీరేదైన చేయాలనుకుంటే 'చెక్ దేర్ హెల్త్ అండ్ టేక్ కేర్ ఆఫ్ దేర్ హెల్త్' ఆరోగ్యాన్ని ఇవ్వండి ఆనందంగా జీవించే వాతావరణాన్ని ఇవ్వండి. అలాగే మీ ఆరోగ్యం కూడా.. మీ జన్మ హక్కుగానే భావించాలని మరొక్కసారి మహిళలందరి కోరుకుంటాను. చివరిగా మరోసారి నిన్ను నీవు ప్రేమించుకో అని కోరుతూ... అందరికీ మరో మారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

- రమాదేవి కులకర్ణి, 8985613123

మంచి స్నేహితులుగా ఉండాలంటే...



నిత్యం ఎందరితోనో మాట్లాడుతుంటాం. కానీ వారిలో ఒకరిద్దరే మనసుకు నచ్చుతారు. ఇందుకు బోలెడు కారణాలు. ఈ విషయం పక్కన పెడితే... అసలు మీరే ఓ మంచి స్నేహితురాలిగా ఉండాలంటే మాత్రం ఈ నియమాలను పాటించాలంటారు మానసిక నిపుణులు.

- ఇద్దరి మధ్య స్నేహమైనా మరే బంధమైనా సరే! ఎక్కువకాలం నిలవాలంటే ఒకరిపై మరొకరికి నమ్మకం ఉండాలి. సరదాలు, సంతోషాలు, కష్టసుఖాలు... అన్నింటిలోనూ ఒకరికొకరుగా కలిసిపోవాలి. అప్పుడే మనసుకి దగ్గరవుతారు.
- స్నేహం చేస్తున్నాం కదా అని ఫ్రెండ్‌ని గుడ్డిగా నమ్మేయమని కాదు. వారి భావాలూ, ఆలోచనలూ, ప్రవర్తన వంటివీ గమనించండి. ఎక్కడైనా తేడా వస్తోంటే స్నేహితురాలిగా...హెచ్చరించండి. మీ ఇద్దరి మధ్య ఎంత స్నేహం ఉన్నా.. కొన్ని పనులు చేయడానికి పరిధిని పెట్టుకోవడం మరిచిపోవద్దు. లేదంటే మీకు తెలియకుండానే చిక్కుల్లో పడే ప్రమాదం ఉంది.
- ఫ్రెండ్ ఏదైనా సమస్యలో ఉంటే.. గుడ్డిగా సమర్థించడం, లేదంటే నేను చెప్పినా వినలేదంటూ వాదనకు దిగడం వల్ల మీ స్నేహానికి విలువ ఉండదు. స్నేహితురాలు పొరపాటు చేస్తే సరిదిద్దాల్సిన బాధ్యత మీ మీదే ఉంటుంది. తప్పు తనవైపు లేకపోయినా ఇబ్బందిపడుతోంటే.. కచ్చితంగా మీరు తోడుండాలి. వాస్తవాలనూ, వారి భావోద్వేగాలనూ అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. మీపై వారికి మరింత నమ్మకం పెరుగుతుంది.
- స్నేహితుల మధ్య అపార్థాలకు అవకాశాలను ఇచ్చేది మాటల తూటాలే. మన స్నేహితురాలే అన్న నమ్మకమో లేక మేమేం మాట్లాడినా ఫరవాలేదన్న ధైర్యమో కానీ కొందరు స్నేహితులని చెబుతూనే వారిలోని లోపాలను పదే పదే ఎత్తిచూపడానికి ప్రయత్నిస్తుంటారు. నిజంగా ఇతరుల నడవడికలో సమస్య ఉన్నప్పుడు దాన్ని సరిదిద్దే ప్రయత్నమే అయినా.. ప్రతిదానికీ హద్దులుంటాయని గుర్తించండి. లేదంటే నలుగురిలో వారు చిన్నబుచ్చుకుంటారు. ఎంత స్నేహితురాలే అయినా కొంత వ్యక్తిగత స్వేచ్ఛ అవసరమం.

చిరాకేస్తుందా..?



ఈకాలం త్వరగా పొద్దెక్కుతుంది. వేడీ వేగంగా ప్రారంభమవుతుంది. కాబట్టి రోజూ చేసే సమయానికి గంట ముందుకి షెడ్యూల్ మార్చుకోండి. సూర్యోదయానికి ముందే వ్యాయామం ప్రారంభిస్తే.. వాతావరణం చల్లగా ఉంటుంది. చెమట సమస్య ఉండదు. చల్లటి నీటితో స్ప్రే బాటిల్ దగ్గర పెట్టుకోండి. వ్యాయామం తర్వాత ఒళ్లు వేడెక్కినట్టు అనిపించినా, చిరాగ్గా అనిపించినా ముఖాన ఈ నీటిని స్ప్రే చేసుకుంటే తాజాగా అనిపిస్తుంది.

- ఏకధాటిగా చేయడం కూడా ఒక సమస్యే! కాబట్టి, ఉదయం లేదా సాయంత్రం ఒక గంటన్నా పక్కా నియమాలొద్దు. ఉదయం 10 నిమిషాలే చేయాలనిపించిందా అంతే చేయండి. సాయంత్రం కుదిరితే అప్పుడే చేయండి. ఆఫీసులో భోజనమయ్యాక నాలుగు అడుగులేసినా సరే!
- వేడికి ఒంట్లో సత్తువ అంతా క్షీణిస్తున్నట్లు అనిపిస్తుంది. రోజూ చేసే వ్యాయామాలైనా ఈ కాలం త్వరగా అలసిపోతుంటాం. కాబట్టి పక్కాగా అనుకున్నవన్నీ చేసేయాలన్న కఠిన నిబంధనలొద్దు. ఇంట్లో, జిమ్‌లో కుస్తీలు పట్టలేకపోతున్నా అనిపిస్తే స్విమ్మింగ్, షటిల్, సాయంత్ర చల్లగాలికి నడక.. ఇలా ఏవైనా కొత్తవి ప్రయత్నించినా ప్రయోజనకరమే!
- దుస్తుల ఎంపికనీ చూసుకోవాలి. వదులుగా, తక్కువ వేడిని గ్రహించే లేత రంగు వస్త్రాలకే ప్రాధాన్యం ఇవ్వండి.

సెబీ ఏం చేస్తోంది?

(మొదటిపేజీ తరువాయి)

మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ ప్రశ్నించారు. షెల్ కంపెనీలు (డొల్ల కంపెనీలు)గా ముద్ర పడిన ఎలారా ఇండియా అపార్చునిటీస్ ఫండ్, క్రెస్టా ఫండ్, అల్బులా ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్, ఏపీఎంఎస్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్..మారిషస్ కేంద్రంగా ఉన్నాయి. డొల్ల కంపెనీలుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సంస్థల నుంచి అదానీ గ్రూప్‌లోకి భారీ ఎత్తున పెట్టుబడులు తరలివెళ్లాయి. స్టాక్‌మార్కెట్ వ్యవహారాల్ని నియంత్రించే సెబీ..'అదానీ వ్యవహారం'పై మౌనంగా ఉండటాన్ని రఘురామ్ రాజన్ తప్పుబట్టారు. విచారణ జరపడానికి కేంద్ర దర్యాప్తు సంస్థ సహాయం సెబీకి అవసరమా? అని ప్రశ్నించారు. ఒక కంపెనీపై ఆరోపణలు వస్తే, మొదట విచారణ జరపాల్సింది సెబీ, మరి సెబీ స్వతంత్రంగా ఎందుకు వ్యవహరించటం లేదు? అని ఆందోళన వ్యక్తం చేశారు.

"దేశంలోని కొన్ని బడా కార్పొరేట్, వ్యాపార కుటుంబాలకు అనుకూలమైన విధానాలు అమల్లోకి వస్తున్నాయి. వారికి పెద్ద పీట వేస్తున్నారు. ఇది దేశానికి మంచిది కాదు. వ్యాపారరంగం..తెలివితేటలు, సామర్థ్యం ఆధారంగా ఉండాలి తప్ప, పాలకులకు వారికి ఉన్న సంబంధాల ఆధారంగా ఆర్థిక వ్యవస్థ నడపరాదు" అని చెప్పారు. ఇదే విషయమై ప్రతిపక్ష నాయకులు మోడీ సర్కార్‌ను ప్రశ్నిస్తున్నారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, గనుల తవ్వకం, విద్యుత్ ఉత్పత్తి..ఇలా అనేకరంగాల్లో అదానీ గ్రూప్‌నకు కేంద్ర పెద్ద పీట వేయటాన్ని ప్రశ్నించారు. ఆర్థిక నిపుణుడు, ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ కూడా తాజాగా పలు అనుమానాలు వ్యక్తం చేశారు.

1960..70ల నాటి వృద్ధి రేటు ఇది

తాజాగా పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజన్ భారత్ వృద్ధి గణాంకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "వృద్ధి మెల్ల మెల్లగా క్షీణిస్తోంది. ప్రయివేటు పెట్టుబడి రావటం లేదు. ప్రపంచవ్యాప్తంగా వృద్ధి మందగించింది. అలాంటప్పుడు అదనంగా వృద్ధి వస్తుందని భారత్ ఎలా అంచనా వేయగలుగుతుందో..నాకర్థం కావటం లేదు" అని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో భారత్ నమోదు చేసిన వార్షిక వృద్ధి రేటు 4.4శాతం. దీనికంటే ముందు రెండో త్రైమాసికం 6.3శాతంతో పోల్చితే చాలా తక్కువ. అయినప్పటికీ కేంద్రం 2022-23 వృద్ధిరేటు 7శాతం ఉంటుందని చెబుతోంది. అక్టోబర్-డిసెంబర్‌లో నమోదైన వృద్ధి..మూడేండ్ల క్రితం (కరోనాకు ముందు) నమోదైన 3.7శాతంకు దగ్గరగా ఉంది. ప్రస్తుత భారత ఆర్థిక వృద్ధి...చాలా ఏండ్ల క్రితం నాటి 'హిందూ గ్రోత్ రేట్' (1960, 70ల నాటి అత్యల్ప వృద్ధి)ను తలపిస్తోంది. ఇలా ఉండటం చాలా ప్రమాదకరం.

జేబుకు చిల్లు

(మొదటిపేజీ తరువాయి)



స్థాయి 7.3 శాతంగా, కరోనా కాలం 2020-21లోనూ 12 శాతంగా పొదుపు ఉన్నది. గడిచిన ఐదేండ్లలో జీడీపీలో పొదుపు 20 శాతంగా ఉంది. దీంతో పోల్చితే గడిచిన హెచ్1లో ఇది 15.7 శాతం తగ్గుదలను నమోదు చేసింది. అదే విధంగా పసిడి, ఆస్తులు తదితర భౌతిక రూప పెట్టుబడుల పొదుపు తగ్గిపోయింది.

వత్తిడిలో వ్యవసాయ రంగం

"దేశీయ వినియోగం డేటాలో చాలా కాలంగా బలహీనత స్పష్టంగా కనిపిస్తుంది. వ్యవసాయ రంగం ఒత్తిడిలోనే ఉంది. వ్యవసాయేతర వేతనాల్లో నిరంతర పతనం చోటు చేసుకుటోంది. ద్విచక్ర వాహన విక్రయాలు తక్కువ వృద్ధిని కనబర్చాయి. వాస్తవ వ్యవసాయ ఎగుమతులు కూడా తగ్గాయి. స్థూలంగా గ్రామీణ, పట్టణ వినియోగంలో తగ్గుదల చోటు చేసుకుంది." అని ఎంఒఎఫ్ఎస్ఎల్ పేర్కొంది. నిరుద్యోగాన్ని నిర్మూలించడం, హెచ్చు ధరలను కట్టడి చేయడం, వేతనాల్లో పెంపుదల తదితర చర్యల ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరగడంతో వృద్ధికి మద్దతునివ్వొచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

తీహార్ జైలుకు సిసోడియా

(మొదటిపేజీ తరువాయి)

ఎంకె నాగ్‌పాల్ ఎదుట సిసోడియాను హాజరుపర్చారు. ఆప్ సీనియర్ నేత అతిషి మర్లెనా కోర్టుకు వచ్చి సిసోడియాను కలిశారు. విచారణ సందర్భంగా సీబీఐ తరఫు న్యాయవాది తన వాదన వినిపిస్తూ రాబోయే 14 రోజుల్లో జ్యుడీషియల్ రిమాండ్ కోరారు.

మార్చి 20 వరకూ సిసోడియాకు జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో ఆయనను తీహార్ జైలుకు తరలించారు. ధ్యాన గదిలో ఉంచాలని సిసోడియా అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని జైలు సూపరింటెండెంట్‌కు ప్రత్యేక కోర్టు సూచించింది. డైరీ, పెన్, భగవద్గీత, కండ్లద్దాల కోసం సిసోడియా దరఖాస్తును కోర్టు అనుమతించింది. సిసోడియా సీబీఐ అధికారులు నిర్వహించే మెడికల్ పరీక్షల్లో సూచించిన మందులను అందచేసేందుకు కోర్టు అనుమతించింది. కాగా, తన అరెస్టును వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 28న సిసోడియా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే తొలుత హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు సూచించింది. ఈ క్రమంలోనే ఆయన బెయిల్ కోసం ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. సిసోడియా బెయిల్ పిటిషన్‌పై విచారణ మార్చి 10న చేపడతామని కోర్టు తెలిపింది. మనీశ్ సిసోడియా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై మార్చి 10న సీబీఐ సమాధానం ఇవ్వనున్నది.

ఎమ్మెల్సీ కవిత ఆడిటర్ గోరంట్ల బుచ్చిబాబుకు బెయిల్

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సీఏ బుచ్చిబాబుకు రౌస్ అవెన్యూ సీబీఐ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రెండు లక్షల రూపాయల పూచీకత్తుపై బెయిల్ ఇచ్చింది. అదే సమయంలో పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. సీబీఐ ఫిబ్రవరి 8న బుచ్చిబాబును అరెస్టు చేసింది. తెలంగాణ సీఎం కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వద్ద గోరంట్ల బుచ్చిబాబు కొంతకాలం ఆడిటర్‌గా పని చేశారు. మరోవైపు ఈ కేసులో ఇప్పటివరకూ అభిషేక్ బోయినపల్లి, విజయ్ నాయర్, బుచ్చిబాబుకు బెయిల్ లభించినట్టైంది.

మరోవైపు ఇదే మద్యం కుంభకోణం కేసులో వ్యాపారవేత్త అమన్ దీప్ సింగ్‌ను అరెస్ట్ చేసిన ఈడీ అధికారులు రౌస్ అవెన్యూ సీబీఐ కోర్టులో ప్రవేశ పెట్టారు. అమన్ దీప్‌ను ఐదు రోజుల ఈడీ కస్టడీకి సీబీఐ ప్రత్యేక కోర్టు అప్పగించింది. అమన్ దీప్ సింగ్‌కు సౌత్ గ్రూప్‌తో సంబంధాలు ఉన్నాయని ఈడీ అధికారులు ఆరోపించారు. ఈ కేసులో ఐదుగురు నిందితులకు బెయిల్ లభించింది. కుల్దీప్‌సింగ్, నరేంద్రసింగ్, అరుణ్ రామచంద్రన్ పిళ్లై, ముత్తా గౌతమ్, సమీర్ మహేంద్రులకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. సీబీఐ నమోదు చేసిన కేసు తొలి చార్జీ షీట్‌లో ఏడుగురి నిందితులపై అభియోగాలు మోపింది. తొలి చార్జీ షీట్‌లో సమీర్ మహేంద్రు, అభిషేక్, విజయ్ నాయర్, కుల్దీప్ సింగ్, నరేంద్ర సింగ్, అరుణ్ రామచంద్రన్ పిళ్లై, ముత్తా గౌతమ్ నిందితులుగా ఉన్నారు. ప్రస్తుతం ఈడీ కేసులో సమీర్ మహేంద్రు, విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి తీహార్ జైల్లో ఉన్నారు. ప్రస్తుతం ఈడీ నమోదు చేసిన కేసులో ముగ్గురు నిందితులు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఇప్పటికే సీబీఐ నమోదు చేసిన కేసులో విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి బెయిల్ పొందారు. కుల్దీప్ సింగ్, నరేంద్ర సింగ్, అరుణ్ రామచంద్రన్ పిళ్లై, ముత్తా గౌతమ్‌లను అరెస్టు చేయకుండానే సీబీఐ ప్రత్యేక కోర్టు సాధారణ బెయిల్ మంజూరు చేసింది. అరుణ్ పిళ్లైని ఈడీ ఇటీవలే ప్రశ్నించింది.

నదుల అనుసంధానానికి ఓకే

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చారు. తెలంగాణలో వెనుకబడిన కరువు ప్రాంతాలకు సాగునీటిని అందించటంలో ప్రాధాన్యత ఇవ్వాలనీ, నదుల అనుసంధానం ప్రాజెక్టులో వినియోగించే నీటిలో 50 శాతం నీటిని తెలంగాణకు కేటాయించాలని కోరగా , ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకుపోతామని తెలిపారు . గోదావరి కావేరి అనుసంధానం కోసం ఇన్‌టేక్ పాయింట్ ఇచ్చంపల్లి వద్ద ఎంపిక చేస్తే ఎగువన మేడిగడ్డకు దిగువన సమ్మక్క బ్యారేజికి సమస్యలు వస్తాయన్న సందేహాలను కూడా తెలంగాణ ప్రభుత్వం సమావేశంలో ప్రస్తావించింది. సాంకేతికంగా సమగ్ర అధ్యయనం చేసిన తరువాతే,ఉన్న ప్రాజెక్టులకు ఎలాంటి ఇబ్బంది. లేకుండా ఇన్‌టేక్ పాయింట్లను ఎంపిక చేస్తామని ఎన్‌డబ్ల్యూడీఏ హామీ ఇచ్చింది .

పోలవరం నుంచి అనుసంధానం చేయ్యండి :ఏపీ

గోదావరి కావేరి నదుల అనుసంధానం పోలవరం ప్రాజెక్టు నుంచి ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమావేశం దష్టికి తెచ్చింది . పోలవరం కుడి కాలువ నుంచి నీటిని మళ్లీస్తే నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి , అటు నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి నీటిని ఎత్తిపోసే ప్రతిపాదనను కూడా ఎన్‌డబ్ల్యూడీఏ ముందు పెట్టింది . ఈ ప్రతిపాదనలను కూడా పరిశీలన చేస్తామని సలహాదారు వెదిరే శ్రీరామ్ వెల్లడించారు . ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి ఈ రాష్ట్ర పరిధిలోని 141 టీఎంసీల మిగులు జలాలను ఉపయోగించుకోవచ్చనీ, ఆ రాష్ట్రం నుంచి పూర్తి అంగీకారం లభించాకే గోదావరి కావేరి నదుల అనుసంధానం చేపట్టాలని ఏపీ వెల్లడించింది .

నీటి కేటాయింపులు పున:పంపిణీ

గోదావరి, కావేరి నదుల అనుసంధానం ద్వారా వినియోగించుకునే నీటిలో ఆయా రాష్ట్రాలకు పున:పంపిణీ చేయాలన్న ప్రతిపాదనలకు సమావేశం సానుకూలత వ్యక్తం చేసింది. బేసిన్ పరిధిలో ఉన్న రాష్ట్రాలకే పున:పంపిణీలో ప్రథమ ప్రాధాన్యం ఇచ్చేందుకు 1:3 దామాషాగా కేటాయింపులు చేసే అవకాశం ఉన్నట్టు తెలిసింది.

రూ.43 వేల కోట్ల అంచనాతో అనుసంధానం

గోదావరి, కావేరి నదుల అనుసంధానికి రూ.43 వేలకోట్ల మేర ఖర్చవుతుందని ప్రాథమిక అంచనా వేసింది. ఇందులో 90 శాతం కేంద్రం, 10 శాతం ఆయా రాష్ట్రాలు భరించాల్సి ఉంటుందని చెప్పింది. ఈ సమావేశంలో రాజస్థాన్. మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఉపయోగపడే పర్బంతిదంబల్ నదుల అనుసంధానంపై కూడా చర్చించారు . వీటికి సంబంధించిన డీపీఆర్ ప్రతులను ఆయా రాష్ట్రాలకు టాస్క్‌ఫోర్స్ సమావేశంలో అభిప్రాయాలు సేకరించారు. ఈ సమావేశంలో ఏపీ, తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ రాష్ట్రాల ప్రతినిధులు, టాస్క్‌ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్రం నుంచి నీటిపారుశాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఈఎన్సీలు మురళీధర్, హరిరామ్ సమావేశానికి హాజరుకాగా, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ నారాయణరెడ్డి, సీడబ్ల్యూసీ చైర్మెన్ నవీన్‌కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

డ్రిప్ ప్రాజెక్టులకే కేంద్రం అనుమతి

సాగునీటి ప్రాజెక్టులను నిర్మించుకునేందుకు ఇక నుంచి తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ పంటలు పండించుకునేలా డ్రిప్, స్ప్రింక్లర్ తదితర విధానాలు అమలుచేసే వాటికే అనుమతి ఇచ్చేలా కేంద్ర జలసంఘం విధానాన్ని సవరించనున్నట్టు సలహాదారు వెదిరె శ్రీరామ్ తెలిపారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. గోదావరి నదిలో మిగులు జలాలే లేవని జలసంఘం అధ్యయనం ద్వారా తేల్చిందని చెప్పారు. కాగా ప్రతియేటా వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని గుర్తు చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి నదుల అనుసంధానం కోసం 141 టీఎంసీల నీటిని వినియోగించనున్న కారణంగా, ఆ రాష్ట్రం నష్టపోకుండా ప్రత్యామ్నాయంగా లాభం చేకూరే దిశగా ప్రధాని మోడీ ఆ ప్రభుత్వంతో ప్రత్యేకంగా చర్చలు జరపనున్నట్టు వివరించారు.

గర్భంలో ఉండగానే...

(మొదటిపేజీ తరువాయి)

పిల్లల్ని తయారుచేయాలంటే గర్భంలో ఉండగానే విలువలు నేర్పాలి" అని అన్నారు.'గర్భ సంస్కార్' అనే కాన్సెప్ట్‌ను సమవర్ధినీ న్యాస్ రూపొందించింది. భగవద్గీత, రామాయణంలోని శ్లోకాల్ని గర్భిణీలకు వినిపించటం, యోగా ఆసనాలు వేయటం వంటివి ఇందులో ప్రధాన అంశాలు. ప్రతిఏటా కనీసం వెయ్యిమంది గర్భిణీ స్త్రీలతో 'గర్భ సంస్కార్' అమలయ్యే విధంగా చూడాలని వర్క్‌షాప్‌కు హాజరైన గైనకాలిజిస్టులను, వైద్యులను వక్తలు కోరారు. శ్వేతా డాంగ్రా అనే వక్త మాట్లాడుతూ, "కొంతమంది పిల్లల్లో హోమో సెక్సువల్ లక్షణాలు ఉండటానికి కారణం తల్లిదండ్రులే. మొదటి ప్రసవంలో మగశిశుపుట్టాక, రెండోసారి ఆడశిశువు కావాలని కోరుకుంటున్నారు. అలా తల్లి రెండవ సంతానం ఆడపిల్ల కావాలని ఆశిస్తూ మగబిడ్డకు జన్మనిస్తే ఆ బిడ్డ 'హోమో సెక్సువల్'గా మారొచ్చు' అని అన్నారు. మరికొంత మంది వక్తలు మాట్లాడుతూ, "గర్భ సంస్కార్..ప్రక్రియ చేపడితే..శిశువు డీఎన్ఏ కూడా మారుతుంది" అని చెప్పారు.

తూముల వద్ద పడిగాపులు

(మొదటిపేజీ తరువాయి)

కిందకు దింపారు. దీంతో నారాయణపురం మేజర్‌కు పూర్తిస్థాయిలో సాగర్ నీరు పోతున్నాయి. కింది భాగాన ఉన్న ఆళ్ళపాడు మేజర్‌కు నీరు రాకపోవడంతో ఆళ్ళపాడు గ్రామానికి చెందిన అన్నదాతల కూడా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దాంతో ఆళ్ళపాడు, రావినూతల గ్రామాలకు చెందిన అన్నదాతలు డీఈతో వాదనకు దిగారు. మంగళవారం నుంచి వారబందీ నిలిపివేస్తున్నారని, తమ పంటలను ఎలా కాపాడుకోవాలని అన్నదాతలు ఆయనపై విరుచుకుపడ్డారు. నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే బీబీసీకి సక్రమంగా సాగర్ నీరు రావడంలేదని రావినూతల, ఆళ్ళపాడు సర్పంచ్‌లు కొమ్మినేని ఉపేందర్, మర్రి తిరుపతిరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీబీసీ పరిధిలోనే కలకోట, నారాయణపురం, ఆళ్ళపాడు మేజర్లకు ఏనాడు సక్రమంగా సాగర్ నీటిని విడుదల చేయలేదని, దీని ఫలితంగానే మొక్కజొన్న పంట ఎండిపోతుందని దీనికంతటికీ కారణం అధికారుల నిర్లక్ష్యమేనని ఆరోపించారు.


నారాయణపురం మేజర్‌కు నీరు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

అన్ని కాలవలకు సమాన స్థాయిలో పంపిణీ చేయవలసిన బాధ్యత తనపై ఉందన్నారు. అలా కాకుండా ఒకే మేజర్‌కు నీటిని విడుదల చేయాలని ఒత్తిడి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఒకరకంగా ఆళ్లపాడు మేజర్ రైతులు పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ముందు వాళ్ల సాగర్ నీటిని ఎక్కువగా తీసుకొని పోవటం వలన కింద భాగాన గల ఆళ్ళపాడు మేజర్‌కు పూర్తిస్థాయిలో సాగర నీటిని ఇవ్వలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని కాలవలకు సాగర్ నీటిని విడుదల చేసి పంటలను కాపాడేందుకు తాము విశ్వ ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అన్నదాతలు అధికారులకి పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు.

ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఆర్టీసీ డిపోల కేటాయింపు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ, విస్తరణ, కార్యకలాపాల కోసం టీఎస్‌ఆర్టీసీ జంటనగరాల్లోని ఐదు డిపోలను కేటాయించింది. దిల్‌సుఖ్‌నగర్, హయత్‌నగర్, జీడిమెట్ల, మియాపూర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిపోలను దీనికోసం కేటాయించింది. అయితే ఇప్పటికే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల నుంచి 40 ఎలక్ట్రిక్ బస్సులు తిరుగుతున్నాయి. వీటి నిర్వహణ కోసం గతంలోనే మియాపూర్, కంటోన్మెంట్ డిపోలను కేటాయించారు. బస్సుల పార్కింగ్‌తో పాటు చార్జింగ్ కేంద్రాలను కూడా ఇక్కడ ఆర్టీసీ ఏర్పాటు చేస్తుంది. డిపోల కేటాయింపు విషయాన్ని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) అనుబంధ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కేవీ ప్రదీప్ తెలిపారు. తమ సంస్థలకు టీఎస్‌ఆర్టీసీ నుంచి 500 ఇంట్రాసిటీ, 50 ఇంటర్ సిటీ ఎలక్ట్రిక్ బస్సుల ఆర్డర్ లభించిందని వివరించారు. త్వరలోనే తొలిదశ బస్సుల్ని ఆర్టీసీకి అప్పగిస్తామన్నారు. వీటిలో ఎయిర్ కండీషన్డ్ ఇంటర్‌సిటీ కోచ్ ఎలక్ట్రిక్ బస్సులు హైదరాబాద్, విజయవాడ మధ్య తిరుగుతాయని చెప్పారు. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 325 కి.మీ కంటే ఎక్కువ దూరం ప్రయాణించవచ్చన్నారు. ఇంట్రాసిటీ ఎలక్ట్రిక్ బస్సులు హైదరాబాద్ సిటీలో తిరుగుతాయనీ, వీటిని ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 225 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణిస్తాయని వివరించారు. దీనిపై టీఎస్‌ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ స్పందిస్తూ వచ్చే రెండేండ్లలో రాష్ట్రవ్యాప్తంగా 3,400 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ 2025 మార్చి నాటికి హైదరాబాద్ అంతటా ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా తొలిదశలో 550 బస్సులను ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు.

నవతెలంగాణ


బిజినెస్

జీరోతో హీరో మోటో కార్ప్ ఒప్పందం



న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద ద్విచక్ర వాహనాల తయారీ కంపెనీ హీరో మోటో కార్ప్ విద్యుత్ బైకుల తయారీ కోసం అమెరికాకు చెందిన జీరో మోటర్‌సైకిల్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ రెండు సంస్థలూ కలిసి ప్రీమియం ఇవి మోటార్ సైకిళ్లను తయారు చేయనున్నాయి. ఇవి బైకుల తయారీలో జీరో మోటార్ సైకిల్ హీరోకు సహకారం అందించనుంది. ప్రపంచలోనే అతిపెద్ద మోటార్ సైకిల్ తయారీ కంపెనీ జీరోతో ఒప్పందం చేసుకోవడం సంతోషంగా ఉందని హీరో మోటో ఛైర్మన్, సిఇఒ పవన్ ముంజల్ పేర్కొన్నారు. గతేడాది సెప్టెంబర్‌లో జీరో మోటార్‌సైకిల్స్ సంస్థలో హీరో ఆటోమొబైల్స్ 60 మిలియన్ డాలర్ల మేరకు ఈక్విటీ పెట్టుబడి పెట్టింది.

మాక్స్‌లైఫ్‌తో ఉజ్జీవన్ ఎస్ఎఫ్‌బీ జట్టు



హైదరాబాద్: జీవిత బీమా సంస్థ మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్, ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లు భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఇందులో భాగంగా ఆ బ్యాంక్ 73 లక్షల మంది ఖాతాదారులకు మాక్స్ లైఫ్ రిటైల్, సమూహ బీమా ఉత్పత్తులు లభించనున్నాయి. ఉజ్జీవన్ ఎస్ఎఫ్‌బి దేశంలో 606 శాఖలతో విస్తరించి ఉంది. జీవిత బీమా ద్వారా భద్రత, ఆర్థిక కలయికతో మరింత మంది వినియోగదారులకి స్వాలంభన ఇచ్చే మా ప్రయాణంలోకి ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌ని స్వాగతిస్తున్నామని మాక్స్ లైఫ్ ఎండీ ప్రశాంత్ త్రిపాఠి పేర్కొన్నారు.

మరో 125 నగరాలకు ఎయిర్‌టెల్ 5జి



న్యూఢిల్లీ : ప్రయివేటు టెల్కో భారతీ ఎయిర్‌టెల్ మరో 125 నగరాల్లో 5జీ సేవలను ప్రారంభించినట్టు ప్రకటించింది. దీంతో దేశంలో తమ ఈ సేవలు 265 నగరాలకు విస్తరించినట్లయ్యిందని వెల్లడించింది. నూతన 5జీ టెక్నలాజీతో హై-డెఫినిషన్ వీడియో స్ట్రీమింగ్ గేమింగ్, మల్టిపుల్ చాటింగ్, ఫోటోల ఇన్‌స్టంట్ అప్‌లోడ్ వంటి వాటికి సూపర్‌ఫాస్ట్ యాక్సెస్ అందిస్తుందని తెలిపింది. 5జీ ఇంటర్నెట్ నూతన శకానికి నాంది పలికిందని భారతీ ఎయిర్‌టెల్ సీటీఓ రణదీప్ సెఖోన్ పేర్కొన్నారు. మరిన్ని నగరాలకు తమ నూతన సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు.

రాష్ట్రంలో హెచ్‌డీఎఫ్‌సీ 25 శాఖలకు విస్తరణ

హైదరాబాద్ : ప్రముఖ గృహ రుణాల జారీ సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ రాష్ట్రంలో 25 శాఖలకు విస్తరించినట్టు ప్రకటించింది. కొత్తగా కామారెడ్డిలో కార్యాలయం ప్రారంభించడం ద్వారా తెలంగాణలో తన ఉనికిని మరింత బలోపేతం చేసుకున్నట్లయ్యిందని పేర్కొంది. దీన్ని ఆ సంస్థ సీనియర్ అధికారుల సమక్షంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రీజినల్ బిజినెస్ హెడ్ రాజన్ టాండన్ ప్రారంభించారని తెలిపింది. ఈ కొత్త కార్యాలయం చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ కలల ఇంటిని సొంతం చేసుకోడానికి అత్యంత అనుకూలంగా ఉంటుందని తెలిపింది.

బీఎల్‌వీసెట్-2023 దరఖాస్తు తేదీ పొడిగింపు:రొనాల్డ్ రోస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీఎల్‌వీసెట్-2023- దరఖాస్తు స్వీకరించే తేదీ 07.03.2023 నుంచి 13.03.2023 వరకు పొడిగించినట్టు గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి రొనాల్డ్ రోస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.2023-24 విద్యా సంవత్సరానికిగానూ గురుకుల సంక్షేమ పాఠశాలల 6, 7,8,9 తరగతుల బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులను 13వ తేదీవరకు పొడిగించినట్టు పేర్కొన్నారు. అభ్యర్థులు ww. tsw reis.ac.in వెబ్ సైట్‌ను సందర్శించాలనీ, ww. tgtwgurukulam. telangana. gov.in లో ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించాలని కోరారు.

వర్ధమాన నాయకురాలు రష్మీ వడ్లకొండ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



వర్ధమాన నాయకురాలిగా రష్మీ వడ్లకొండ పేరు సంపాదించారు. స్థిరమైన భవిష్యత్తుకు నిబద్ధత, సాంకేతికంగా డిమాండ్‌ని కొనసాగించ డంలో ఆమె విజయం సాధించారు. సముచిత క్షేత్రం, అభివృద్ధి చెందుతున్న నాయకురాలిగా కూడా పేరు పొందారు. ప్రస్తుతం ట్రాన్ కొలంబి యా, సౌత్‌లో తయారీ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. ట్రాన్ టెక్నాలజీ ఫ్యాక్టరీ, ఇంజినీరింగ్ కేంద్రాలకు ఆమె రెండుసార్లు అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ట్రాన్ టెక్నాలజీలో అవార్డును గెలుచుకున్నారు. ఇది ఆమె విజయాలకు నిదర్శనం. ఆమెలోని మేథస్సు తర్వాతి తరం నాయకులకు అందించడం కోసం మద్దతుగా నిలిచారు. ఆమె తన వద్ద అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్ విద్యార్థులకు మార్గదర్శకత్వం చేయడం ప్రారంభించింది. అల్మా మేటర్, నార్త్ కరోలినా స్టేట్ యూనివర్శిటీలో 2016లో అక్కడ ఆమె వారికి సహాయం చేసింది. భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని లేజర్ పౌడర్‌తో శిక్షణ పొందేందుకు వారిని పరిచయం చేసింది. బెడ్ ఫ్యూజన్, ఎలక్ట్రాన్ బీమ్ త్రీడీ ప్రింటింగ్ మిషిన్లు, హైస్పీడ్ కెమెరాల తయారీకి సంబంధించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆరుగురు ప్రధాన సభ్యుల బృందంలో ఇద్దరికి ఆమె సహ-నాయకత్వం వహిస్తున్నారు. అక్కడ ఆమె యువ విద్యార్థులను తయారీలో వారి ప్రత్యేక మార్గాలను కనుగొనేలా ప్రేరేపించారు.

నాసిక్‌లో అకాల వర్షాలు..పంటలకు తీవ్ర నష్టం

నాసిక్ : మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో సోమవారం కురిసిన అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. జిల్లాలోని నిఫాడ్ డివిజన్‌లోని చందోరి, సైఖేడా, ఓఢా, మొహది తదితర గ్రామాల్లో ఆదివారం సాయంత్రం నుంచి బలమైన గాలుతో కూడిన వర్షాలు ప్రారంభమ య్యాయి. బలమైన గాలులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. అర్ధరాత్రి నుంచి వర్షాలు మరింత ఎక్కువయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో వడగళ్లతో కూడిన భారీ వర్షాలు కూడా కురిసాయి. ఈ వర్షాలకు గోధుమ, మినుము, మొక్కజొన్న, టమాటా వంటి పంటలు భారీ నష్టాన్ని చవిచూశాయి. మరో వైపు ఈదురు గాలులకు చెట్లు విరిగి రోడ్లపై పడిపోవడంతో ట్రాఫిక్‌కు కూడా అంతరాయం కలిగింది. మహారాష్ట్రలో రాబోయే మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. కాగా, ఈ ఏడాదిలో అకాల వర్షాలతో రైతులు పంటలను నష్టపోవడం ఇదే మొదటిసారి కాదు. ఫిబ్రవరిలో తమిళనాడులోని తంజావూరు, తిరువారూర్, నాగపట్నం, మైలాడుదురై జిల్లాలో అకాల వర్షాలు కురిసి పంటలకు నష్టం కలిగించాయి. దీంతో రాష్ట్రంలోని డిఎకెం ప్రభుత్వం పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం కూడా ప్రకటించింది. హెక్టారుకు రూ. 20 వేల వరకూ అందచేస్తామని తెలిపింది. అలాగే ఈ విషయంపై కేంద్రం మద్దతును కోరుతు ప్రధానమంత్రి నరేంద్ర మోడికి ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ లేఖ కూడా రాసారు.

అదానీ బొగ్గు కుంభకోణంపై విచారణ జరిపించండి : ఆప్

న్యూఢిల్లీ : బొగ్గు కుంభకోణానికి సంబంధించి అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌పై విచారణ జరిపించాలంటూ ఆప్ కేంద్రాన్ని కోరింది. రాజస్తాన్ ప్రభుత్వంతో భాగస్వామ్య ఒప్పందంలో భాగంగా అదానీ ఎంటర్ ప్రైజెస్ చత్తీస్‌గఢ్ నుండి బొగ్గును తవ్వి తీస్తోందని, అయితే ఆ బొగ్గును ఆ కంపెనీకి చెందిన మరో ప్లాంట్‌కు తరలిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. అదానీ బొగ్గు కుంభకోణంపై విచారణ జరిపించాలని ఆప్ ప్రతినిధి సంజయ్ సింగ్ కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖను కోరారు. మోడీ ప్రభుత్వానికి చెందిన దర్యాప్తు సంస్థలు అదానీ లక్ష్యంగా ఎందుకు దాడులు చేయడం లేదని మండిపడ్డారు. అదానీ కంపెనీ గుజరాత్ ఊర్జా వికాస్ నిగమ్‌కు 150 మెగావాట్ల విద్యుత్‌ను అందించే ఒప్పందాన్ని ఉల్లంఘించడంపై దర్యాప్తు చేయాలంటూ కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ మరియు గుజరాత్ ప్రభుత్వానికి గతేడాది అదనపు విద్యుత్ శాఖ కార్యదర్శి లేఖ రాశారని కూడా సంజయ్ సింగ్ పేర్కొన్నారు. బొగ్గు సంక్షోభం సమయంలో కంపెనీ బొగ్గును అధిక ధరకు పవర్ ఎక్స్ఛేంజీలకు విక్రయించిందని లేఖలో

ఆ పోలీసులపై కేసు నమోదు చేయాల్సిందే

దిశ నిందితుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో వాదనలు

నవతెలంగాణ - హైదరాబాద్

షాద్‌నగర్ సమీపంలో 2019 డిసెంబర్ ఆరో తేదీన జరిగిన దిశ హత్య కేసు నిందితుల ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులపై కేసులు నమోదు చేయాల్సిందేనని సీనియర్ న్యాయవాది (ఎమికస్‌క్యూరీ) డి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ప్రాణాలను కాపాడుకునే క్రమంలోనే ఎన్‌కౌంటర్ చేశారో లేదో కింది కోర్టులో కేసు విచారణలో తేలుతుందని, అప్పటి వరకు పోలీసులపై కూడా కేసులు నమోదు చేయాలని కోరారు. దిశ హత్య నిందితుల ఎన్‌కౌంటర్ ఘటనపై దాఖలైన రిట్‌ను సోమవారం చీఫ్‌జస్టిస్ ఉజ్జల్‌భూయాన్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారించింది. ప్రకాశ్‌రెడ్డి వాదనలు కొనసాగిస్తూ, సుప్రీంకోర్టు నియమించిన జస్టిస్ సిర్పూర్కర్ కమిషన్ నివేదికలో పోలీసుల పాత్ర ఉందన్నారు. పోలీసులు ఆత్మరక్షణ కోసమే కాల్పులు జరిపారో లేదో విచారణలో తేలాలన్నారు. ఆత్మరక్షణకే పోలీసులు కాల్పులు జరిపామని చెబుతున్నారనీ, ఈ విషయం ట్రయల్‌కోర్టులో తేలాల్సి ఉందని చెప్పారు. దిశ హత్య కేసు నిందితుల ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న కేసులో తమను ప్రతివాదిగా చేర్చేందుకు అనుమతించాలంటూ తెలంగాణ పోలీసు అధికారుల సంఘం కోరింది. వాదనల తర్వాత తగిన నిర్ణయాన్ని వెలువరిస్తామని హైకోర్టు చెప్పింది. దిశ తండ్రి కూడా ఇంప్లీడ్ అవుతానని చెప్పారు.

సుప్రీంకోర్టు నియమించిన జస్టిస్ సిర్పూర్కర్ కమిషన్ నివేదికపై అభ్యంతరాలుంటే ఇంప్లీడ్ కావచ్చని చెప్పిన హైకోర్టు విచారణ ఈనెల 29వ తేదీకి వాయిదా వేసింది.

కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలపై రిట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ వికాస్ మంచ్ హైకోర్టును ఆశ్రయించింది. బోర్డును జీహెచ్ఎంసీలో విలీనం చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిందని, వెంటనే అడ్డుకోవాలని పిటిషన్‌లో కోరింది.

నేడు హైకోర్టుకు హోలీ సెలవు

హోలీ పండుగ సందర్భంగా మంగళవారం హైకోర్టుకు సెలవు. ఈనెల 8వ తేదీన సెలవని గతంలో ప్రకటించారు. తిరిగి 9న హైకోర్టు పనిచేస్తుంది. మంగళవారం సెలవు కారణంగా అందుకు ప్రతిగా సెప్టెంబర్ 2వ తేదీ శనివారం హైకోర్టు పనిచేస్తుందని రిజిస్ట్రార్ జనరల్ తెలిపారు.

రేవంత్‌కు అదనపు భద్రత కల్పించండి

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

నవతెలంగాణ - హైదరాబాద్

టీపీసీసీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్‌రెడ్డి పాదయాత్ర వేళ రాత్రిళ్లు ఆయన బస చేసేప్పుడు అదనపు భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసు శాఖకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి విజయ్‌సేన్‌రెడ్డి సోమవారం ఆదేశాలు జారీ చేశారు. పాదయాత్ర నేపథ్యంలో అదనపు భద్రత కల్పించేలా ప్రభుత్వానికి ఉత్తర్వులివ్వాలని రేవంత్ వేసిన రిట్‌ను కొట్టేయాలని ప్రభుత్వం కోరింది. పాదయాత్ర వేళ 69 మంది పోలీసుల భద్రత ఉందన్నారు. దీనిని రేవంత్ న్యాయవాది వ్యతిరేకించారు. ఆ 69 మంది అదనపు పోలీసులు ట్రాఫిక్ సమస్యలను చూసుకుంటారని, రేవంత్ రాత్రిళ్లు బస చేసేప్పుడు తగిన భద్రత లేదన్నారు. రాత్రిళ్లు బస చేసే చోట తగిన భద్రత కల్పించేలా ఉత్తర్వులివ్వాలని అభ్యర్థించారు. ఇందుకు అనుగుణంగా ఉత్తర్వులిచ్చిన హైకోర్టు విచారణను వాయిదా వేసింది.

హెచ్ఎండీఏకు ఊరట

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో రాంకీ నిర్మించిన నిర్మాణాలను రిజిస్ట్రేషన్లు చేయరాదని సబ్ రిజిస్ట్రార్‌కు గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ నిలిపేసింది. రాంకీ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ కంపెనీ చేపట్టిన ప్రాజెక్టులోని విల్లాలు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్‌ను అనుమతించాలని సింగిల్ జడ్జి తీర్పును హెచ్ఎండీఏ సవాల్ చేసింది. ఇందులో స్టే ఆదేశాలను జారీ చేస్తూ చీఫ్ జస్టిస్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. 2008లో రాంకీ సంస్థ, హెచ్ఎండీఏ ఎంవోయూ చేసుకున్నాయి. తర్వాత రద్దు చేసుకున్నప్పుడు రాంకీ సంస్థ రూ.100 కోట్లు చెల్లించేందుకు అంగీకరించింది. రూ.25 కోట్లు ఇచ్చింది. నిర్మాణాలు చేశాక అమ్మేయబోతుంటే హెచ్ఎండీఏ అడ్డుకుంది. దీనిపై రాంకీ వేసిన కేసులో సింగిల్ జడ్జి రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇచ్చారు. దీనిపై హెచ్ఎండీఏ సవాల్ చేసిన అప్పీల్ పిటిషన్‌ను సోమవారం డివిజన్ బెంచ్ విచారించి స్టే ఇచ్చింది. విచారణను ఈనెల 23వ తేదీకి వాయిదా వేసింది

పీఆర్సీపై విద్యుత్ ఉద్యోగుల చర్చలు విఫలం

- ఆందోళనలు యథాతథం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ ఉద్యోగుల వేతన సవరణపై యాజమాన్యం కార్మిక సంఘాలతో జరిపిన చర్చలు విఫలమయ్యాయి. విద్యుత్ సంస్థల సీఎమ్‌డీలు, ఇతర ఉన్నతాధికారులు సోమవారం విద్యుత్‌సౌధలో కార్మిక సంఘాల జేఏసీల నేతల్ని చర్చలకు ఆహ్వానించిన విషయం తెలిసిందే. చర్చల ప్రారంభంలోనే అధికారులు పీఆర్సీ కమిషన్ 5 శాతం వేతన సవరణ సిఫార్సు చేసిందనీ, తాము మరో ఒక్క శాతం కలిపి 6 శాతం ఫిట్‌మెంట్ ఇస్తామని ప్రతిపాదించారు. దీనిపై జేఏసీ నేతలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. 30 శాతానికి తగ్గకుండా వేతనాలు పెంచాలనీ, ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్‌కు మార్పుతో పాటు ఇతర అంశాలపై కూడా ఒక నిర్ణయానికి రావాలని కోరారు. దాదాపు మూడు గంటలకు పైగా చర్చలు జరిగినా అధికారులు తమ ప్రతిపాదనను మాత్రమే వినిపించారు. దీనితో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీఎస్‌పీఈఏ) జేఏసీ నేతలు సమావేశం మధ్యలోంచి అర్థాంతరంగా లేచివచ్చేశారు.

టీఈఈఏజేఏసీ నేతలతో చర్చించేందుకు యాజమాన్యం చేసిన ప్రయత్నాలు కూడా ఫలించలేదు. వారు కూడా యాజమాన్య ప్రతిపాదనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనితో చర్చలు జరిగిన తీరును విద్యుత్‌శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, మరోసారి జేఏసీలను చర్చలకు ఆహ్వానిస్తామని సీఎమ్‌డీలు చెప్పారు. దీనితో చర్చలు అర్థంతరంగా వాయిదా పడ్డాయి. అనంతరం టీఎస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ దేవులపల్లి ప్రభాకరరావు, టీఎస్ఎస్పీడీసీఎల్, టీఎస్ఎన్పీడీసీఎల్ సీఎమ్‌డీలు జీ రఘుమారెడ్డి, ఏ గోపాలరావు, టీఎస్ ట్రాన్స్‌కో జేఎమ్‌డీ శ్రీనివాసరావు తదితరులు మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసి చర్చల సారాంశాన్ని వివరించారు. విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాననీ, జేఏసీ నేతల్ని మరోసారి చర్చలకు ఆహ్వానించాలని మంత్రి వారికి సూచించినట్టు సమాచారం. యాజమాన్యంతో చర్చల్లో టీఎస్‌పీఈఏ జేఏసీ ఛైర్మెన్ పీ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్‌రావు, కో ఛైర్మెన్ ఈ శ్రీధర్, కో కన్వీనర్ బీసీ రెడ్డి, వైస్ ఛైర్మెన్‌లు వజీర్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

తమ జేఏసీ పీఆర్సీ కోసం ఇచ్చిన పిలుపులో భాగంగా నిర్ణయించిన ఆందోళన కార్యక్రమాలు యథాతథంగా జరుగుతాయని తెలిపారు. చర్చల్లో టీఎస్‌ఈఈఏజేఏసీ అధ్యక్షులు ఎన్ శివాజీ తదితరులు కూడా పాల్గొన్నారు.

సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు రూ.750 కోట్లు

పురపాలికల్లో వడ్డీలేని రుణాలకు నిధులు విడుదల :మంత్రి కేటీఆర్ వెల్లడి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మహిళా దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘాల పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాల కోసం రూ.250 కోట్ల వడ్డీ లేని రుణాల నిధులను విడుదల చేస్తున్నట్టు మంత్రి కే తారకరామారావు తెలిపారు. మరో రూ.500 కోట్ల నిధులను గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలకు విడుదల చేస్తున్నామని చెప్పారు. నిధులు కేటాయించినందుకు మహిళా సంఘాల తరపున ఆయన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని 23 జిల్లాల పరిధిలోని పురపాలక పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాలకు ఈ నిధులు అందుతాయని చెప్పారు. కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ వడ్డీ లేని రుణాల బకాయిలను మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు విడుదల చేశారన్నారు. మహిళా సంఘాల్లోని సభ్యులు అత్యంత ఆర్థిక క్రమశిక్షణతో బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని తిరిగి చెల్లిస్తున్నారని తెలిపారు. రీ పేమెంట్ ఆఫ్ లోన్స్ విషయంలో దేశంలోనే తెలంగాణ మహిళలు అగ్రస్థానంలో ఉన్నారన్నారు. రాష్ట్రంలోని పురపాలికల్లో లక్షా 77 వేలకు పైగా స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని, ఇందులో దాదాపు 18 లక్షల మంది సభ్యులుగా ఉన్నారని వివరించారు. ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు రూ.15,895 కోట్ల రుణాలను లింకేజీ రూపంలో అందించిందన్నారు.

గొప్ప కానుక :మంత్రి ఎర్రబెల్లి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలను విడుదల చేస్తూ ఒక గొప్ప కానుక ఇచ్చిందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. 750 కోట్ల రూపాయల భారీ నిధులను ఆడబిడ్డల కోసం విడుదల చేసిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వాలు పదేండ్లలో రూ.21, 978 కోట్లు రుణాలిస్తే..కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక వివిధ బ్యాంకుల ద్వారా రూ.66,624 కోట్లను మహిళా సంఘాలకు రుణాలుగా ఇచ్చారని వివరించారు.

27 మంది మహిళలకు పురస్కారాలు

సర్కారు ప్రకటన

నవతెలంగాణ -హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విభిన్న రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. ఆయా రంగాలకు చెందిన మొత్తం 27 మందిని ఈ అవార్డులకు ఎంపిక చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి భారతి హెూళికేరి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. 2023 సంవత్సరానికి గానూ ఈ ఎంపిక జరిగింది. అవార్డుతోపాటు ప్రతి ఒక్కరికి రూ.లక్ష చొప్పున నగదు పురస్కారాన్ని అందజేయనున్నారు.

వీరివే అవార్డులు

బానోతు జ్యోతి - అంగన్‌వాడీ టీచర్
గుండా రాజకుమారి - సెంటర్ కోఆర్డినేటర్, భరోసా సెంటర్
ఆల్పి కిండస్‌జెన్ - సోషల్ సర్వీస్
మీనాక్షి గాడ్గె - ముక్రా కే సర్పంచ్
సుజాత దీక్షిత్ - థియేటర్
స్వరూప పొట్లపల్లి - జర్నలిజం
డాక్టర్ బండారు సుజాత శేఖర్ - ఫోక్ లిటరేచర్
అరుణ నారదభట్ల - లిటరేచర్
డాక్టర్ అమూల్య మల్లన్నగారి - హెల్త్
నారా విజయలక్ష్మి(పీహెచ్) - పెయింటర్
ఓఎన్‌ఐ సిస్టర్స్(వినోద, విజయ, విజయలక్ష్మి) - మ్యూజిక్
రుక్మిణి, ఇన్‌స్పెక్టర్ -షీ టీమ్స్ భరోసా సెంటర్
అనసూయ, ఐపీఎస్, డీసీపీ -పోలీసు డిపార్ట్‌మెంట్
అన్విత్తా రెడ్డి - మౌంటెయినర్
త్రిష గొంగడి - స్పోర్ట్స్(అండర్ -19 క్రికెటర్)
డాక్టర్ అనురాధ తడకమళ్ల - క్లాసికల్ డ్యాన్స్
దంటు కనకదుర్గ -సోషల్ యాక్టివిస్ట్
డాక్టర్ మాలతి - హెల్త్, సూపరింటెండెంట్, ఎంజీఎంహెచ్, పేట్లబుర్జ్
సమంత రెడ్డి - ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్
కర్నె శంకరమ్మ - కిన్నెర, ఫోక్
డాక్టర్ గుడూరు మనోజ - ఆద్య కళ
సామళ్ల శ్వేత - కమ్యూనిటీ మొబిలైజేషన్
జి. నందిని - సూపర్‌వైజర్, నిజామాబాద్(అ) ప్రాజెక్ట్
రజియా సుల్తానా - ఏడబ్ల్యూహెచ్, కౌడిపల్లి, ఐసీడీఎస్ - నర్సాపూర్
ఎం. కష్టవేణి - ఆశా వర్కర్
ఇందిర - ఏఎన్ఎం
డాక్టర్ కె. రాణిప్రసాద్ - లిటరేచర్

సంతకాల్లేకుండా ప్రధానికి లేఖనా?

- బిడ్డను కాపాడుకునేందుకు కేసీఆర్ కొత్త డ్రామా : బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సంతకాలు లేకుండా వివిధ పార్టీల నేతల, ముఖ్యమంత్రుల సంతకాలతో ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేఖ రాయడం హాస్యాస్పదంగా ఉందనీ, దొంగ సంతకాలు పెట్టడం కేసీఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ విమర్శించారు. లిక్కర్ కేసులో తన బిడ్డను కాపాడుకునేందుకు సిసోడియా అరెస్టును ఖండిస్తూ కేసీఆర్ కొత్త డ్రామాలకు తెరలేపారన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ అవినీతిపై కోటిమందితో సంతకాలు సేకరించి రాష్ట్రపతికి అందజేస్తామని తెలిపారు. గతంలో వరద సాయం సమయంలో, దళిత బంధు పథకం విషయంలో తన పేరు మీద ఫోర్జరీ లెటర్ సృష్టించారని ఆరోపించారు. రాష్ట్ర సీఎస్‌ను దాదాపు 30 సార్లు కోర్టు ధిక్కరణ కేసుల్లో న్యాయ స్థానం మందలించిందన్నారు. 10 ఫైళ్లు పెండింగ్ లో ఉన్నాయని మహిళా గవర్నర్‌ను బదనాం చేస్తున్న కేసీఆర్ తన దగ్గర 10 వేల ఫైళ్లు పెండింగ్‌లో పెట్టుకున్నారనీ, 50 వేల జీవోలను వెబ్ సైట్లో పెట్టకుండా చీకట్లో పెట్టారని విమర్శించారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, కోశాధికారి బండారి శాంతికుమార్, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాశ్‌రెడ్డి, అధికార ప్రతినిధి పోరెడ్డి కిశోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రీతి కుటుంబానికి న్యాయం దక్కేవరకూ పోరాడుతామని బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు నిరసనగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ లక్ష్మణ్, జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, తమిళనాడు సహ ఇన్‌చార్జి పి.సుధాకర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్. ఇంద్రసేనారెడ్డి, ఈటల రాజేందర్, వివేక్ వెంకటస్వామి, గరికపాటి మోహన్ రావు, విజయ శాంతి, మాజీ మంత్రి విజయరామారావు, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డెడ్ బాడీలను ఎత్తికెళ్లే నీచమైన సర్కార్ కేసీఆర్‌దేనని విమర్శించారు. ప్రీతి హత్య కేసును ప్లాన్ ప్రకారమే నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. సిట్టింగ్ జడ్జితో ఎందుకు విచారణ జరపటం లేదని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలో కొస్తే యూపీ తరహా మహిళలపై అఘాయిత్యాలు చేసే వాళ్ల ఇండ్లను బుల్డోజర్లతో కూల్చేస్తామని హెచ్చరించారు.

అంతర్జాతీయం

వెనిజులా విప్లవ నేత చావెజ్‌కు పలువురు నేతల నివాళులు



లాపాజ్: వెనిజులా కమాండర్, విప్లవ నేత చావెజ్ వర్ధంతి సందర్భంగా పలువురు ప్రపంచ నేతలు ఆయనకు నివాళులర్పించారు. వెనిజులా ప్రజలపై సామ్రాజ్యవాదం దాడి చేసినప్పటికీ, లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాల అధ్యక్షులు, మంత్రులు, పలువురు నేతలు వెనిజులా విప్లవ నేత హ్యూగో చావెజ్‌కు నివాళులర్పించేందుకు సమావేశమయ్యారని మాజీ అధ్యక్షులు హెూండురాస్, మాన్యుయెల్ జలయ పేర్కొన్నారు. చావెజ్ మరణించి పదేండ్లు అయినప్పటికీ.. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోతో పాటు అధ్యక్షులు కొరియా, ఎవో, లులా, క్రిస్టినా, రౌల్, డేనియల్‌లతో పాటు లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాల మంత్రులు... ఇప్పుడు ఇక్కడ కలిసి ఉన్నామని అన్నారు. ఆయన హేతు బద్ధంగా, ఆచరణాత్మకంగా, స్వేచ్ఛాయుత జీవనంతో ప్రత్యేక వ్యక్తిగా నిలిచారని మాన్యుయెల్ అన్నారు. ప్రజలను దోచుకోనే, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాలను అడ్డుకునే సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. చావెజ్‌కు నివాళి అర్పించడమంటే సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించడమేనని బొలీవియా నేత ఇవో మొరైల్స్ అన్నారు. చావెజ్ భౌతికంగా నిష్క్రమించినప్పటికీ.. ఆయన చూపించిన వెలకట్టలేని ఆప్యాయత, సంఘీభావం మనతోనే ఉంటాయని ఈక్వెడార్ మాజీ అధ్యక్షుడు రాఫెల్ అన్నారు. చావెజ్ జీవించి ఉన్నారనీ, ఆయన అంకిత భావానికి, దాతృత్వానికి, మనం అర్పించే అత్యుత్తమ నివాళిని ఎప్పటికీ వదులుకోకూడదని అన్నారు. వెనిజులా నేడు సామ్రాజ్యవాద దురాక్రమణ కింద నలిగిపోతోందని, అయితే చావెజ్ స్ఫూర్తితో ప్రజలు గెలుపు సాధించి తీరుతారని అన్నారు.

ప్రపంచంలోనే మొట్టమొదటి ట్రాన్స్‌జెండర్ ఎంపీ కన్నుమూత..



వెల్లింగ్టన్: ప్రపంచంలోనే మొట్టమొదటి ట్రాన్స్‌జెండర్ ఎంపీ జార్జినా బెయెర్(65) కన్నుమూశారు. చాలాకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడు తున్న ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని బెయెర్ ఫ్రెండ్ ఒకరు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. న్యూజిలాండ్ నార్త్ ఐలాండ్‌లో మారుమూల గ్రామంలో జన్మించిన బెయెర్ తొలినాళ్లలో సెక్స్‌వర్కర్‌గానూ పనిచేశారు. ఆ తర్వాత నటిగా, డ్రాగ్ క్వీన్‌గా అలరించారు. కార్టర్‌టన్‌కు మేయర్‌గానూ ఎన్నికయ్యారు. ఈ పదవి చేపట్టిన తొలి ట్రాన్స్‌జెండర్ కూడా ఈమే కావడం గమనార్హం. 1999లో లేబర్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచి తొలిసారి పార్లమెంటులో అడుగుపెట్టారు బెయెర్. 2007 వరకు ఎంపీగా కొనసాగారు. ఎల్‌జీబీటీక్యూ హక్కుల కోసం పోరాడిన న్యాయవాదిగానూ బెయెర్ గుర్తింపుపొందారు. సెక్స్‌వర్కర్లపై వివక్షపైనా గళమెత్తి వాళ్లకు అండగా నిలబడ్డారు. వ్యభిచారం నేరంకాదనే చట్టాన్ని తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు.

ఎల్ఐసీ మహిళా విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జీవిత బీమా సంస్థ సికింద్రాబాద్ డివిజన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో లక్ష రూపాయలకుపైగా విలువైన వివిధ స్టేషనరీ వస్తువులను (ఎగ్జామినేషన్ పాడ్, పెన్నులు, జామెంట్రీ బాక్స్, నోట్ బుక్కులు, ఫైల్స్ ఫోల్డర్లు, బిస్కెట్ ప్యాకెట్లు) కవాడిగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పేద విద్యార్థులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా మాట్లాడుతూ.. సికింద్రాబాద్ డివిజన్‌లో ప్రతి ఏటా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు. బీఎస్ రవి మాట్లాడుతూ సమాజ ప్రగతిలో మహిళల పాత్ర మరువరానిదని కొనియాడారు. ఉమెన్ సబ్ కమిటీ కన్వీనర్ ఏ. రాధారాణి కో-కన్వీనర్లు ఏవీ పద్మావతి, వీఎస్. రాజ్యలక్ష్మి నేతృత్వంలో లక్ష రూపాలకుపైగా నిధిని ఉద్యోగుల నుంచి సేకరించి స్టేషనరీ వస్తువులు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ కోశాధికారి బీఎస్ రవి, జోనల్ ఫెడరేషన్ ట్రెజరర్ శ్రీనివాసన్, తెలంగాణ రాష్ట్ర మహిళా కన్వీనర్ వి.మైథిలి, సికింద్రాబాద్ డివిజన్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంఎన్. శ్రీనివాసులు, డీఎస్.రఘు, మహిళా నాయకులు ఎన్సీ అనురాధ, హిమబిందు తదితరులు పాల్గొన్నారు. సిటీ బ్రాంచ్-8లో పనిచేస్తున్న ఉద్యోగి మోహన్ కుమార్ విద్యార్థుల ఎత్తును కొలిచే పరికరాన్ని ప్రభుత్వ పాఠశాలకు అందజేశారు.

ధరల పతనంతో ఉల్లి పంటకు నిప్పు




నాసిక్ : ఉల్లి ధరల పతనంతో కృంగిపోయిన మహారాష్ట్రలో నాసిక్ జిల్లాలోని ఒక రైతు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, సాగుదారుల కష్టాలను ఎత్తిచూపుతూ తన పంటకు నిప్పు పెట్టాడు. భోగి మంటలతో హోళికా పండుగ నిర్వహించుకునే రోజున ఈ మహారాష్ట్రలో రైతు ఈ విధంగా నిరసన వ్యక్తం చేశాడు. పంటకు నిప్పు పెట్టి ఆందోళన చేశాడు. ఈ ఆందోళనకు ఆహ్వాన పత్రాన్ని కూడా ముద్రించాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. జిల్లాలోని యోలా తాలుకాలోని మథుల్సాన్ గ్రామంలో ఈ ఘటన జరిగింది. గ్రామానికి చెందిన రైతు కృష్ణ డోంగ్రే తన ఒకటిన్నర ఎకరం పొలంలో పండించిన పంటకు నిప్పు పెట్టాడు. ఈ నిరసనలో సమీప గ్రామాలకు చెందిన రైతులు కూడా పాల్గొన్నారు. 'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను వారి కర్మకు వదిలివేశాయి. తమ అధికార పోరులో పడి రైతు బతుకున్నాడా.. అనే విషయాన్ని కూడా పట్టించుకోవడం లేదు. ఇది మహారాష్ట్రకే కాదు దేశానికి కూడా బ్లాక్ డే. ఉల్లి మంటలను వెలిగించాల్సి వచ్చింది' అని కృష్ణ డోంగ్రే తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు విమర్శించారు. ఆసియాలోనే అతి పెద్ద హోల్‌సేల్ ఉల్లి మార్కెట్‌గా పేరుగాంచిన నాసిక్‌లో లాసల్‌గావ్‌లోని అగ్రికల్చర్ ప్రొడ్యూస్ మార్కెట్ కమిటీ (ఏపీఎంసి)లో ఉల్లి ధర తీవ్రంగా క్షీణించింది. ఇక్కడ కేజీ ఉల్లి ధర రూ 2గా ఉంది. దీంతో ఆగ్రహానికి గురైన రైతులు ఒక రోజు పాటు వేలం పాటను కూడా నిలిపివేశారు. ఉల్లి పంటలకు ధరలు క్షీణిస్తుండటంతో నాసిక్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో రైతులు కూడా ఆందోళనలకు దిగుతున్నారు. గతవారంలో రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఈ ఆందోళనలు కొనసాగాయి. ఆదివారం నాసిక్ జిల్లాలోని నిఫాడ్ తాలుకాలోని శిరస్‌గావ్‌లో కేంద్ర మంత్రి భారతి పవార్‌ను రైతులు ఘెరావ్ కూడా చేశారు. ఉల్లి ఎగుమతులు పెంచామని కేంద్రం గొప్పలు చెబుతున్నా ఉల్లి పంటకు మంచి ధర ఎందుకు రావడం లేదని మంత్రిని రైతులు ప్రశ్నించారు. క్వింటాల్ ఉల్లికి కనీసం రూ. 1,500 మద్దతు ధరను తక్షణమే కేంద్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఆయకట్టు కన్నీటి గోస

యాసంగిలో ఆ ప్రాంతాల్లో నీరందని దుస్థితి

చివరి భూముల్లో ఆరుబట్టిన పైర్లు ఆందోళనలో రైతాంగం



నవతెలంగాణ- మొఫిసిల్ యంత్రాగం

యాసంగిలో వరి సాగు అంచనాలకు మించి రికార్డు సృష్టించింది. కానీ.. ఎన్నో ఆశలతో ఉన్న రైతులకు అక్కడక్కడా ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. సాగునీటి ప్రాజెక్టులు ఆయకట్టు పరిధిలోని యాసంగి పంటలకు నీరందించక నిండా మునిగే పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ దుస్థితి రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో ఉంది. ఒక్కోచోట ఒక్కో పరిస్థితి నెలకొంది. ఖమ్మం జిల్లాలోని నాగార్జున సాగర్ ఆయకట్టుదారులు గోస పడుతున్నారు. కాల్వల నిర్వహణలో లోపాలతో రెండున్నర లక్షల ఎకరాలకు పైగా పంటలు దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. జలాశయం కట్ట మరమ్మతులు పూర్తైనా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఎల్లంపల్లి ఎత్తిపోతలకు మోక్షం లేదు. ఎన్నో ఆశలు పెట్టుకుని సాగు చేస్తే.. వరి పొలాలు నీరందడం లేదని అన్నదాతల వేదన వర్ణనాతీతం. పెట్టిన పెట్టుబడులు, పడిన కష్టం వృథాగా పోయే పరిస్థితులు ఏర్పడ్డాయని, తక్షణం ఆదుకోవాలని అధికారులును కోరుతున్నారు. నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి.

ఎల్లంపల్లి జలాలతో నింపేదెన్నడు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గంగాధర, రామడుగు, పెగడపల్లి, మల్యాల, కొడిమ్యాల, బోయినపల్లి, వేములవాడ మండలాల్లో వేలాది ఎకరాల్లో యాసంగి సీజన్‌కుగాను వరి, పలు రకాల ఆరుతడి పంటలు సాగయ్యాయి.

ఎల్లంపల్లి ఎత్తి పోతలతో నారాయణపూర్ జలాశయంలో నీరు నింపి లిఫ్టు ద్వారా చెరువులు, కుంట ల్లోకి మళ్లించాల్సి ఉన్నా అధికారులు పట్టింపులేని ధోరణి లో ఉన్నారన్న ఆరో పణలు వినిపి స్తున్నాయి. నారాయణపూర్ ప్రాజెక్టు నింపాల్సి ఉన్నా తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈ కారణంగా కరీంనగర్ జిల్లాలోని పలు గ్రామాల బావుల్లో భూగర్భ జలాలు అడుగంటి, ఎల్లంపల్లి జలాలు అందక వేలాది ఎకరాల వరి పొలాలు, ఆరుతడి పైరు ఆరుబట్టడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎల్లంపల్లి జలాలతో నారాయణపూర్ ప్రాజెక్టు నింపి పంటలకు నీరందించాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది.

పశువులను మేపాల్సి వస్తుంది

ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పైరుకు మొదటి దశలోనే నీరు అందకపో వడంతో పశువులను మేపాల్సి వస్తుందని మంచిర్యాల నియోజకవర్గంలోని కడెం చివరి ఆయకట్టు రైతులు ఆవేదన చెందుతున్నారు. గూడెం లిఫ్టు ద్వారా పొలాలకు నీరందుతుందనే ఆశతో నాట్లు వేస్తే.. ఇప్పుడు నీరందక బావులు ఎండిపోయే దశకు చేరుకు న్నాయని చివరి ఆయకట్టు రైతులు వాపోతున్నారు. కడెం నీటి మట్టం డెడ్ స్టోరేజ్‌కి చేరడం, గూడెం లిఫ్ట్ మోటార్లు తరచూ మొరాయించడం, పైప్‌లైన్‌లు పగిలిపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ దశలో శ్రీరాంసాగర్ నుంచి నీటిని కడెంకు తరలించి ఆయకట్టుకు నీరందించాలని రైతులు కోరుతున్నారు.

పొలం ఎండిపోయే పరిస్థితి వచ్చింది

నాకున్న రెండున్నర ఎకరాల్లో వరి సాగు చేశాను. ఇప్పటికీ పొలం సరిగా తడువక 20 రోజులవుతోంది. ఇప్పటికే రూ.50 వేల పెట్టుబడి దాటింది. వ్యవసాయ బావి ఉన్నప్పటికీ కాలువలు పారక అందులో నీళ్లు కూడా మిగలడం లేదు. పొలం ఎండిపోయే పరిస్థితి వచ్చింది. అన్యాయం జరగకుండా చూడాలి.

- రావుల ప్రేమ్‌సాగర్, పెద్దంపేట్, హాజీపూర్ మండలం.

జలాశయం నింపి పంటలను కాపాడాలి

నారాయణపూర్ ప్రాజెక్టు నింపి ఎండుతున్న పంటలకు నీరివ్వాలి. జలాశయంపై ఆశలు పెట్టుకునే పంటలు సాగు చేశాం. కట్ట మరమ్మతులు పూర్తి చేసి నెల రోజులు కావస్తున్నా నీరు నింపక జాప్యం జరుగుతోంది. అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల గత వర్షాకాలంలో పంటలు మునిగి నష్టపోయాం. ఇప్పుడు కాలువలకు నీరు వదలక పంటలు ఎండిపోయి మళ్లీ నష్టపోయే పరిస్థితి ఏర్పడింది.

- రైతు ఎడవల్లి కిష్టారెడ్డి- చర్లపల్లి(ఎన్)

సమస్యల్లో నాగార్జునసాగర్ ఆయకట్టు

ఖమ్మం జిల్లాలోని నాగార్జునసాగర్ ఆయకట్టు సమస్యల్లో చిక్కుకుంది. సాగు నీరు కోసం రైతాంగం తంటాలు పడాల్సి వస్తోంది. బోనకల్ బ్రాంచ్ కెనాల్(బీబీసీ) పరిధిలో నీటి సరఫరా మరింత తగ్గింది. బీబీసీ పరిధిలోని బోనకల్ మండలం ఆళ్లపాడు మేజర్ వద్ద రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటిని క్రమబద్ధీకరించే రెగ్యులేటర్‌ను నిర్మించలేదు. ఫలితంగా నీళ్లు ఇక్కడ ఆగకుండా.. ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోతున్నాయి. దాంతో ఇక్కడి పొలాలకు నీరందడం లేదు. నల్లగొండ జిల్లాలో కొన్నిచోట్ల ప్రధాన కాల్వ దెబ్బతినడంతో పాలేరు రిజర్వాయర్‌లో సామర్థ్యం మేరకు నీరు నిల్వ చేయలేకపోతున్నట్టు నీటి పారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. నిర్వహణ లోపాలు కూడా ఉన్నాయి. పరిస్థితి ఇలాగే ఉంటే పంట దెబ్బతినే ప్రమాదం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి

- తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదనాయక్



నవతెలంగాణ-కంఠేశ్వర్

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదానాయక్ డిమాండ్ చేశారు. వైద్యారోగ్య శాఖలో ఉన్న పలు సమస్యలపై సోమ వారం నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యాద నాయక్ మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న రెండవ ఏఎన్ఎంలు, ఈసీఏఎన్ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఎ.ఎన్.ఎంలు, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను బేష రుతుగా రెగ్యులర్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి అధికారం చేపట్టగానే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థ లేకుండా చేసి అందరినీ బేషర తుగా శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తామని మాయ మాటలు చెప్పి రెండుసార్లు అధికారం లోకి వచ్చినా ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని విమ ర్శించారు. పీఆర్‌సీ బకాయిలు చెల్లించడం లేదని తెలిపారు. కనీసవేతనం అమలు చేయడం లేదన్నారు. బేషరతు గా వైద్య ఆరోగ్యశాఖలో, వివిధ కేటగిరిలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరిని శాశ్వత పద్ధతిన నియమించాలని డిమాండ్ చేశారు. కనీసవేతనం అమలు చేస్తూ పీఆర్‌సీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే వేతనంతో కూడిన మెటర్నరీ లీవ్‌లు అందించాలని, రికార్డులు, రిపోర్టులు, ఇంటర్నెట్ వాడకం గురించి విధిగా అదనపు అలవెన్సులు మంజూరు చేయాలని కోరారు. ఖాళీ పోస్టులన్నిం టినీ భర్తీ చేసి పనిభారం తగ్గించాలన్నారు. కార్య క్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్, జిల్లా అధ్యక్షులు శంకర్‌గౌడ్, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జార్జ్, షాదుల్లా, మురళి, వేణు గోపాల్, ప్రవీణ్‌రెడ్డి, పుష్ప, సంధ్య, గంగా జమున, కవిత పాల్గొన్నారు.

8న మునుగోడులో పాదయాత్ర ప్రారంభం

- 12న యాదాద్రిలో బహిరంగ సభ : వీఆర్ఏ హక్కుల సాధన సమితి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8 నుంచి నల్లగొండ జిల్లా మునుగోడు నుంచి పాదయాత్ర చేపట్టనున్నట్టు వీఆర్ఏ హక్కుల సాధన సమితి చైర్మెన్ ఆర్.విజయ్ ప్రకటించారు. సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తమ పాదయాత్ర మునుగోడు నుంచి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వరకు కొనసాగుతుందని తెలిపారు. 12న యాదాద్రిలో బహిరంగ సభ నిర్వహిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడంలో భాగంగా చేస్తున్న ఈ పాదయాత్రలో వీఆర్ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. 8న పాదయాత్ర ప్రారంభంలో మహిళా వీఆర్ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రేపు కంటివెలుగు శిబిరాలకు విరామం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీన (బుధవారం) రాష్ట్రవ్యాప్తంగా కంటి వెలుగు వైద్య శిబిరాలకు విరామం ప్రకటించారు. మహిళా వైద్య సిబ్బంది సంబరాలు చేసుకునేందుకు వీలుగా వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఒక ప్రకటనలో తెలిపింది.

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోండి

- ఏఐసీసీకి రాష్ట్ర నాయకులు ఫిర్యాదు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

జూన్ 2021లో రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడైనప్పటి నుంచి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వివిధ సందర్భాల్లో పార్టీకి వ్యతిరేకంగా బహిరంగ వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు చెరుకు సుధాకర్, ఈరవత్రి అనిల్, అద్దంకి దయాకర్, బెలయ్యనాయక్, అయోధ్యరెడ్డి, గోమాసశ్రీనివాస్...ఈమేరకు సోమవారం ఏఐసీసీకి ఫిర్యాదు చేశారు. తాజాగా పార్టీ నేత చెరుకు సుధాకర్‌ను చంపేస్తామంటూ బెదిరించిన ఆడియో వైరల్ అవుతున్నదని తెలిపారు. దానిపై విమర్శలు వెల్లువెత్తుతున్న ఆవిషయాన్ని వెంకట్‌రెడ్డి ఖండించలేదని గుర్తు చేశారు. మునుగోడు ఉపఎన్నిక అభ్యర్థిగా పాల్వాయి స్రవంతికి టికెట్ దక్కడంతో వెంకట్‌రెడ్డి కీలక పాత్ర పోషించినప్పటికి ఆమెను గెలిపించడానికి ప్రయత్నించలేదని గుర్తు చేశారు. ఉపఎన్నిక ప్రచారం సందర్భంగా ఆస్ట్రేలియా వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థికి కాకుండా బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన తన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరిన విషయాన్ని పేర్కొన్నారు. వరంగల్ డిక్లరేషన్ బహిరంగ సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఏ పార్టీతోనూ పొత్తు ఉండదంటూ చెప్పినప్పటికీ, పొత్తు ఉంటుందంటూ పార్టీ వైఖరికి భిన్నంగా వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యల వెనుక బీజేపీ ఉందంటూ ఫిర్యాదు పేర్కొన్నారు. గతంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీపై వెంకట్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. వెంకట్ రెడ్డి అనుచరులు టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేశారని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర రాష్ట్రంలో కొనసాగినప్పటికి అందుబాటులో ఉండి కూడా వెంకట్‌రెడ్డి దూరంగా ఉన్నారని పేర్కొన్నారు. దానికి కొనసాగింపుగా రాష్ట్రంలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొనకుండా పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని వివరించారు. వెంకట్‌రెడ్డి పార్టీ సిద్ధాంతాలను దెబ్బతీసేలా, ఉదయ్‌పూర్ ప్రకటనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో ఆయన చేస్తున్న వ్యాఖ్యలు పార్టీ క్యాడర్‌ను గందరగోళపరుస్తున్నాయనీ, మనోభావాలను దెబ్బతీస్తున్నారనీ, తెలంగాణ, కష్టపడి పనిచేసే కేడర్‌ను కంగదీస్తోంది.

ప్రజాస్వామ్య రక్షణ మీది.. మీ ఆరోగ్య రక్షణ మాది..

పోలీసుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు: మంత్రి హరీశ్‌రావు

- సంగారెడ్డి పోలీస్ ఆరోగ్య రక్ష మెడికల్ క్యాంపు ప్రారంభం



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజాస్వామ్య రక్షణలో నిమగ్నమైన పోలీసుల ఆరోగ్య రక్షణ బాధ్యత తమదని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అందులో భాగంగా ముందుగా సంగారెడ్డి జిల్లా వైద్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ ఆరోగ్యరక్ష మెడికల్ క్యాంపుతో పాటు గాంధీ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు.

బీబీనగర్లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎయిమ్స్ మెడికల్ కాలేజీ.. పేరు గొప్ప గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా ఉన్నదని ఆరోపించారు. 58 ఏండ్లుగా తెలంగాణకు కేవలం మూడు కాలేజీలే ఉండేవని.. ఈ ఎనిమిదేండ్ల కాలంలో 12 మెడికల్ కాలేజీలను.. మౌలిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పోలీస్ మెడికల్ క్యాంప్ మొదటి విడతగా సిద్దిపేట జిల్లాలో ప్రారంభించగా.. రెండో విడతగా సంగారెడ్డిలో ప్రారంభించినట్టు తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా రాత్రింబవళ్లు కష్టపడుతూ.. సమయానికి సరైన భోజనం లేక పోలీసులు అనారోగ్యాలకు గురవుతున్నారని.. అలాంటి వారికి ఈ ఆరోగ్య రక్ష కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ ఆరోగ్య రక్ష మెడికల్ క్యాంపులో భాగంగా 57 రకాల పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎ. శరత్, జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్, అదనపు ఎస్పీ టి.ఉష విశ్వనాథ్, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, డీఎంహెచ్ఓ గాయత్రి, మెడికల్ సూపరింటెండెంట్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ కార్యాలయంపై దాడికి ఎస్‌డబ్ల్యూఎఫ్ ఖండన

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అగర్తలాలోని త్రిపుర మోటార్ శ్రామిక్ యూనియన్ కార్యాలయంపై బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ గూండాల దాడిని టీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) రాష్ట్ర కమిటీ, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండించాయి. కార్యాలయంపైకి దాడిచేసి, దోచుకోవడం హేయమైన చర్య అని పేర్కొన్నాయి. తక్షణం నిందితులను అరెస్టు చేసి వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. త్రిపురలో ప్రజలు, ఇండ్లు, కార్యాలయాలపై ఆర్‌ఎస్‌ఎస్-బీజేపీ గూండాలు జరిపిన దాడులపై తక్షణమే స్పందించి నిరసన తెలియజేయాలని అన్ని అనుబంధ సంఘాలకు ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య విజ్ఞప్తి చేశారు.

దాడిని ఎస్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్‌రావు, ప్రచార కార్యదర్శి పీ రవీందర్‌రెడ్డి ఖండించారు.

8న మహిళా ఉద్యోగులకు సెలవు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని (మార్చి8) పురస్కరించుకుని ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం సాధారణ సెలవు దినంగా ప్రకటించింది. సోమవారం ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

ఎరువుల దుకాణంలో రైతు కులం నమోదు అనాగరిక చర్య

- కేంద్ర ప్రభుత్వ రసాయన ఎరువుల మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ తక్షణం రద్దు చేయాలి
- రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల నిరసన



నవతెలంగాణ-వైరాటౌన్

ఎరువుల విక్రయ కేంద్రంలో రైతు కులం నమోదు అనాగరిక చర్య అని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. కేంద్ర ప్రభుత్వ రసాయనిక ఎరువులు మంత్రిత్వ శాఖ ఫిబ్రవరి 21న ఎరువుల విక్రయ కేంద్రంలో రైతుల కులం నాలుగు కేటగిరీల్లో నమోదు చేయాలని నోటిఫికేషన్ విడుదల చేసిందని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం వైరాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీలు కుదించడం కోసం కులం విభజన రైతుల్లో తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. రైతులు గిట్టుబాటు ధర, మద్దతు ధరలకు చట్టబద్ధత, దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ డిమాండ్ చేస్తూ ఉద్యమాలు చేస్తుంటే వాటి గురించి ప్రభుత్వం పట్టించుకోకుండా ఎరువులకు ఆధార్ కార్డు అనుసంధానం, కుల నమోదు, నగదు బదిలీ ఆలోచన చేస్తూ రైతులను, వాస్తవ సాగుదారులను వ్యవసాయానికి దూరం చేసే చర్యలు వేగవంతం చేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కుల నమోదు నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, రైతు సంఘం జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, సీఐటీయూ జిల్లా నాయకులు సుంకర సుధాకర్, గోపవరం సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, పారుపల్లి కృష్ణారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

10 నుంచి జాతీయస్థాయి పద్య, సాంఘిక నాటిక పోటీలు



పోటీలను ప్రారంభించనున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ఈ నెల 10వ తేదీ నుంచి జాతీయస్థాయి పద్య, సాంఘిక నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలంగాణ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్ష, కార్యదర్శులు బోయినపల్లి భుజంగరావు, పులి కృష్ణమూర్తి తెలిపారు. సోమవారం స్థానిక వినాయక దేవాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతికశాఖ, మిర్యాలగూడ సంస్కృతిక కళా కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పద్య, సాంఘిక నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డులో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 10 నుంచి 20 వరకు పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీలో 10 పద్య నాటక, 9 సాంఘిక నాటకపోటీలు ప్రదర్శన జరుగుతుందని చెప్పారు. ఈనెల 20న ముగింపు సభ బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందన్నారు. పద్యనాటిక పోటీల్లో ప్రథమ బహుమతి రూ.40,000 ద్వితీయ బహుమతి 20,000, తృతీయ బహుమతి 10,000, సాంఘిక నాటిక పోటీల్లో ప్రథమ బహుమతి రూ.20,000, ద్వితీయ బహుమతి 15,000, తృతీయ బహుమతి 10,000 చొప్పున నగదు బహుమతితోపాటు షీల్డ్ అందించబడుతుందని చెప్పారు. పోటీలను విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రారంభిస్తారని,ముగింపు సభకు పర్యటక, క్రీడా, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ హాజరుకానున్నట్టు తెలిపారు. అలాగే, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ కేవీ.రమణాచారి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కోటిరెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఎమ్మెల్యే భాస్కరరావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్ హాజరవుతున్నట్టు తెలిపారు. ప్రేక్షకులు అధిక సంఖ్యలో హాజరై పోటీల ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సాంస్కృతిక కళా కేంద్రం నిర్వహణ కార్యదర్శి పీ.రామవతారం, ప్రచార కార్యదర్శి మామిడాల ఉపేందర్, కోశాధికారి పీ.లక్ష్మీనారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెరిగిన ప్రాధాన్యం...

స్వయం సహాయక సంఘాలకు రుణాలు

- షీటీమ్‌ల ద్వారా మహిళా భద్రత



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నదనీ ఆ మేరకు మహిళా స్వయం సహాయ సంఘాలకు (ఎస్‌హెచ్‌జీ) తగిన విధంగా రుణాలు అందజేస్తున్నదని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టింది. దేశంలో ఎక్కడా లేని విధంగా పథకాలను అమలు చేస్తున్నది. మహిళా అభివృద్ధి కోసం స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జీ), ఆరోగ్య లక్ష్మీ, కళ్యాణ లక్ష్మీ , మహిళా భద్రత కోసం షీ టీమ్‌లు, భరోసా కేంద్రాలు, ఏర్పాటు చేసింది. ఈ మేరకు నీతి ఆయోగ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసించింది.

సంఘటిత శక్తిని పెంచేందుకు..

మహిళల్లో సంఘటిత శక్తిని పెంచే లక్ష్యంలో భాగంగా 'మహిళా స్వయం సహాయక సంఘాల'ను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసింది. మహిళలను పొదుపు వైపు మళ్లించడం ద్వారా ఆ కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడం, అదే సమయంలో ఆర్థిక క్రమ శిక్షణ వైపు మళ్లించడం సంఘాల ఏర్పాటులో ముఖ్య ఉద్దేశం. మహిళా సాధికారతలో స్వయం సహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జీ) ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. రాష్ట్ర ఆవిర్భావానికి ముందు 3,60,311 స్వయం సహాయక సంఘాలు ఉండగా, ఆ తర్వాత గత ఎనిమిదేండ్లలో 76,321 స్వయం సహాయక సంఘాలను కొత్తగా ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని, గ్రామీణ ప్రాంతాలలో ప్రస్తుతం 4,36,512 మహిళా స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. రాష్ట్రంలో 32 జిల్లా సమాఖ్యలు,553 మండల, 17,954 గ్రామ సమాఖ్యలు పనిచేస్తున్నాయి.

షీటీమ్‌లు..

రాష్ట్ర ప్రభుత్వం మహిళా భద్రతా, సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నది. దేశంలోనే తొలి సారిగా అడిషనల్ డైరెక్టర్ జనరల్ పోలీస్ అధికారి స్థాయి ఆధ్వర్యంలో "ఉమెన్ సేఫ్టీ వింగ్"ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మహిళల ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టింది. విభాగంలో షీ టీమ్స్, భరోసా, షీ భరోసా సైబర్ ల్యాబ్, మానవ అక్రమ రవాణా నివారణతో పాటు ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తోంది. మహిళలు సమాజంలో ఎదుర్కుటుంటున్న పలు సమస్యలపై కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో భరోసా కల్పించె దిశగా ఆరు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది.

కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్

బాల్య వివాహాలను అరికట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కుటుంబాలకు చెందిన వధువులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నది. ఈ పథకం అమలల్లోకి వచ్చిన తరువాత బాల్యవివాహాల శాతం తగ్గడమే కాకుండా మహిళ అక్షరాస్యత మెరుగుపడింది.

ఆరోగ్య సంరక్షణ కోసం..

తల్లీ బిడ్డ ఆరోగ్య సంరక్షణ కోసమే కేసీఆర్‌కిట్ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టింది.దీంతో ఇప్పటి వరకు 13,29,951 మంది లబ్ధిపొందారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యవంతులుగా ఎదిగేందుకు ఆటంకంగా ఉన్న పోషకాహార,ఇమ్యూనైజేషన్ లోపాలను అధిగమించుటకు కె.సి.ఆర్.కిట్ పథకాన్ని ప్రభుత్వం పటిష్ఠంగా అమలుచేస్తున్నది.

మాస్కులు ధరించండి

- పల్మోనాలజిస్ట్ డాక్టర్ రాజీవ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజలు మాస్కులు తప్పనిసరిగా ధరించాలనీ, కరచాలనం వంటి వాటికి సాధ్యమైనంత మేరకు దూరంగా ఉండాలని హైదరాబాద్ ఎర్రగడ్డలోని ప్రభుత్వ చెస్ట్ ఆస్పత్రి కన్సల్టెంట్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ రాజీవ్ సూచించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న జ్వర బాధితుల్లో ప్రతి నలుగురిలో ఒకరికి నిరంతరం దగ్గు, జ్వరం, శ్వాసకోశ సమస్యలకు హెచ్3 ఎన్2 వైరస్ కారణమని ఐసీఎంఆర్ గుర్తించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు చేతులు కడుక్కోవడం, మాస్కులు ధరించాలనీ, కరచాలనం, ఆలింగనం వంటి వాటికి దూరంగా ఉండాలని కోరారు. యాంటీ బయాటిక్స్ వాడకుండా రోగలక్షణాల మేరకు చికిత్స తీసుకోవాలని తెలిపారు. కోవిడ్ సమయంలో అజిత్రోమైసిన్ ఐవర్ మెక్టిన్ ఎక్కువగా వాడటం ప్రతికూల పరిస్థితులకు దారి తీసిందని చెప్పారు. దగ్గు, వికారం, వాంతులు, గొంతు మంట, శరీర నొప్పి, అతిసారం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. తరచుగా ముక్కును, నోటిని తాకడం మానేయాలని, దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు ముక్కును, నోటిని కప్పుకోవాలని, ఎక్కువగా ద్రవాలు తీసుకోవాలని, జ్వరం, శరీర నొప్పి విషయంలో పారాసెటమాల్ తీసుకోవాలని, బహిరంగంగా ఉమ్మేయడం మానేయాలనీ, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యున్ని సంప్రదించాలని సూచించారు.

ప్రజా సమస్యలపై 34వ రోజు పర్యటన



నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రజా సమస్యలపై హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని షిరిడినగర్ కాలనీలో సోమవారం కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ రెడ్డి 34వ రోజు కాలనీ వాసులతో కలిసి తిరుగుతూ సమస్యలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఫోటోల కోసమే పనిచేస్తున్నారని, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. డివిజన్‌లో సమస్యలు లేని కాలనీ లేదని, హామీలు ఇచ్చి నెరవేర్చకుండా మరుగునపడిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాలనీ వాసులకు హామి ఇచ్చారు. అధికార పార్టీ నాయకులపై, స్థానిక ఎమ్మెల్యే పని తీరుపై కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు మళ్లీ ఎలక్షన్స్ టైమ్ లోనే అన్ని గుర్తుకు వస్తాయాంటూ మండిపడ్డారు.

12న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు



నవతెలంగాణ-హయత్‌నగర్

ఈనెల 12న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆత్మగౌరవ సదస్సు ఉంటుందని ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం హయత్‌నగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద వాల్ పోస్టర్లు విడుదల చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, రాష్ట్ర కన్వీనర్ గుర్జని వెంకటేశం గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, నాయకులు కాటపాక స్కైలాబ్, బోడ నరసింహ, కోటా సత్తిరెడ్డి, కాటేపాక బాబురావు, లక్ష్మి నాయక్, జ్యోతినాయక్, శాంతినాయక్, పద్మావతినాయక్, రాజు నాయక్, జెనిగె రాము, కళ్యాణ్, వెంకటేష్, రమేష్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

జంతు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన జీహెచ్‌ఎంసీ కమిటీ



నవతెలంగాణ-నాగోల్

ఇటీవల నగరంలో చోటు చేసుకుంటున్న కుక్కల దాడుల సంఘటనలను దృష్టిలో పెట్టుకొన జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 8 మంది కార్పొరేటర్లతో ఒక ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటైంది. ఈ నేపథ్యంలో సోమవారం నాగోల్ డివిజన్‌లోని ఫత్తుల గూడాలో గల జంతు సంరక్షణ కేంద్రాన్ని సోమవారం కమిటీ సభ్యులు సందర్శించారు. అనంతరం యానిమల్స్ ఫర్ పీపుల్స్ ప్రయివేటు సంస్థ నిర్వాహకులు, అధికారులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు మాట్లాడుతూ నగరంలోని ప్రతీ గల్లీలోని కుక్కలను గుర్తించి ప్రజలపై దాడులకు పాల్పడకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. పిల్లల నియంత్రణ ఆపరేషన్లు నిర్వహిస్తూనే వ్యాక్సినేషన్ ఎప్పటికప్పుడు చేయాలని, ఏ మాత్రం



కుక్కల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని తెలిపారు.

ఇటీవల కుక్కల దాడిలో మరణించిన పిల్లాడి తల్లిదండ్రుల పుత్రశోకం చెప్పలేనిదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటన తిరిగి పునరావతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.వచ్చే సమావేశానికి నగరంలోని పెంపుడు కుక్కలు, ఇతర కుక్కల సంఖ్యలను తేల్చాలని వాటికి ఆపరేషన్లు వ్యాక్సినేషన్స్, ఇతర ఖర్చులు కు గల బడ్జెట్ ని రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ ఎం రజిత, రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ,చిల్కానగర్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్, బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి, మల్కాజిగిరి కార్పొరేటర్ వి. శ్రావణ్, రియాసత్‌నగర్ కార్పొరేటర్ మిరాజ్ ముస్తఫా బేగ్‌లతోపాటు నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, అనిమల్ ఫర్ పీపుల్స్ నిర్వాహకురాలు వసంతి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ విల్సన్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్, వెటర్నరీ డాక్టర్లు రంగహీద్, రమణారావు, లక్ష్మి, యాదగిరిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

చోరీ చేసిన వాహనంపై తిరుగుతూ దొంగతనాలు



నవతెలంగాణ-హయత్‌నగర్

పగలు రెక్కీ నిర్వహించి రాత్రి పూట తాను దొంగిలించిన వాహనంపై తిరుగుతూ దొంగతనాలు చేసే వ్యక్తిని ఎల్బీ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం ఎల్బీ నగర్‌లో ఉన్న డీసీపీ కార్యాలయంలో డీసీపీ సాయి శ్రీ వివరాలను వెల్లడించారు. ఇబ్రాహీం పట్నం నియోజకవర్గ పరిధిలోని ఇంజాపూర్‌లో నివాసం ఉంటున్న సాయి కుమార్ నాయక్ స్వస్థలం నల్గొండ జిల్లా, దేవరకొండ. అతను పదో తరగతి వరకు చదివి జోమాటో లో పనిచేసేవాడు. సులభంగా డబ్బు సంపాదన కోసం రాత్రి పూట తాళం వేసి ఉన్న ఇండ్లలో చోరీలకు పాల్పడి విలువైన వస్తువులు బంగారం అపహరించేవాడు వాహనాల తనిఖీలో భాగంగా అతని వద్ద ఉన్న నెంబర్ ప్లేట్ లేని వాహనాన్ని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా చోరీకి గురైన వాహనంపై చోరీలకు పాల్పడే వాడని నిర్ధారణ చేశారు. అతని పై ఎల్బీనగర్, వనస్థలిపురంలో 3 కేసుల్లో,పంజాగుట్ట లో ఒక కేసు ఉన్నట్లు తెలిపారు. అతని వద్ద నుండి 85 గ్రాముల బంగారం,150గ్రాముల వెండి,3 ద్వీ చక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం వాటి విలువ రూ. 7 లక్షలు ఉంటుందన్నారు. ఆమె వెంట ఎల్బీ నగర్ ఏసీపీ శ్రీధర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అంజి రెడ్డి, ఎస్ఐలు ప్రభు లింగం, నరేందర్, సిబ్బంది యాదగిరి, జంగయ్య శ్రీను, బిక్షం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో ప్రధాన భూమిక పోషిస్తున్న సీసీ కెమెరాలు



- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-మీర్‌పేట్

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలో 28వ డివిజన్ శివసాయి నగర్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకై మనం కంటి నిండా నిద్రపోవాలంటే ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, మీర్ పేట్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి, ఫోర్ లీడర్ భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు కామేష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



60 శాతం ఎస్.ఎన్.డి.పి.పనులు పూర్తి

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

నవతెలంగాణ -ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో 60 శాతం ఎస్.ఎన్.డి.పి.పనులు పూర్తయినట్టు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్.ఎన్.డి.పి.అధికారులచే సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే మే లోపు పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే బండ్లగూడ నుంచి నాగోల్ వరకు, బాతుల చెరువు నుంచి ఇంజపూర్ నాల వరకు పూర్తి స్థాయిలో పనులు చేయడం జరిగిందని తెలిపారు. వంగ శంకరమ్మ నుంచి సరూర్ నగర్ చెరువు వరకు, చంద్ర గార్డెన్ నుంచి సరూర్ నగర్ చెరువు వరకు, సరూర్ నగర్ చెరువు నుంచి చైతన్య పురి నుంచి కోదండరాం నగర్ వరుకు చేసే పనుల్లో వేగం తగ్గిందని అధికారుల మీద ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు. పనుల్లో అలసత్వం వద్దన్నారు.కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ కిషన్, ఈ.ఈ. కృష్ణ రావు, డి.ఈ.లు కిరణ్, ప్రసాద్, పలువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

కష్టపడి చదువుకుంటేనే బంగారు భవిష్యత్తు

- హయతనగర్ సీఐ హెచ్.వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-హయత్‌నగర్

విద్యార్థులు కష్టపడి చదువుకుంటేనే జీవితంలో బంగారు భవిష్యత్ ఉంటుందని హయతనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్.వెంకటేశ్వర్లు తెలిపారు. హయత్ నగర్‌లోని శ్రీస్వామి శంకర్ ఫంక్షన్ హాలులో శ్రీజ్ఞాన చైతన్య జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, హయతనగర్ సీఐ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించినట్టయితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారని తెలిపారు. స్నేహితులతో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మద్యం, సిగరేట్, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రణాళికాబద్ధంగా చదువుకుంటే తమ టార్గెట్‌ను సులభంగా చేరుకోవచ్చని వివరించారు. కష్టపడి చదివి విద్యాసంస్థకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు. అనంతరం ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక ప్రదర్శనలు ఎ చూపరులను ఆకట్టుకున్నాయి. కాంగ్రెస్ రాష్ట్ర మహిళా నాయకురాలు కళ్లెం సుజాతరెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, నాయకుడు పారంద రమేష్, బీజేపీ రాష్ట్ర నాయకులు బండారి భాస్కర్, ఎర్రవెల్లి సత్యనారాయణ, పారంద మహేష్, కళాశాల కరస్పాండెంట్ ఎల్ఎస్ఎన్ మూర్తి, డైరెక్టర్లు ఎం.స్వప్న, కేశవరావు, లెక్చరర్లు శ్రీదేవి, సీతాదేవి, మత్రత్, పుష్పలత, భాగ్యలక్ష్మి, మానస, దీపిక, వెంకన్న, రమేష్, మధుసూదన్ రావు, ఏఓలు సందీప్, నాగేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

వాకింగ్, రన్నింగ్ ఆరోగ్యానికి ఎంతో మేలు

- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,
- ఎల్బీనగర్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ గుప్తా



నవతెలంగాణ-సంతోష్‌నగర్

వాకింగ్ రన్నింగ్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎల్బీనగర్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ గుప్తా అన్నారు. కర్మన్‌ఘాట్ చంపాపేట్ ప్రధాన రహదారిపై ఉన్న ఓనస్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ బాలరాజు నాయుడు, డాక్టర్ స్వరూప్ స్వామి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఉదయం నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జైపాల్ రెడ్డి, డీసీపీ శ్రీనివాస్ గుప్తాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే నడక అలవాటు చేసుకుంటే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. వయస్సుకు సంబంధం లేకుండా ప్రతీ ఒక్కరు వాకింగ్ చేయాలని, యువత రన్నింగ్ చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ తినడం వల్ల అనేక రోగాల బారిన పడుతున్నారని, ఆహార నియమాలు కూడా పాటించాలని సూచించారు. ఆర్థోపెడిక్ ఎండీ డాక్టర్ బాలరాజు నాయుడు మాట్లాడుతూ మోకాళ్ల అరుగుదల జరుగుతుందని దానిని నివారించుటకు వాకింగ్ రన్నింగ్ ఎంతో దోహదపడుతుందన్నారు. గతంలో వయస్సు మీద పడిన వారికి మోకాళ్ల అరుగుదల వచ్చేదని ప్రస్తుతం 40 ఏండ్లు దాటిన వారికి సైతం మోకాళ్ల అరుగుదల వస్తుందని దీని అన్నిటికి కారణం వాకింగ్ రన్నింగ్ లేకపోవడమే అన్నారు. 5కే రన్ కార్యక్రమంలో సుమారు 200 మంది పాల్గొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



కాలనీ పారిశుధ్య పనుల పరిశీలన

నవతెలంగాణ-సంతోష్‌నగర్

రెవెన్యూ బోర్డు కాలనీలో జరిగే పారిశుధ్య నిర్వహణ పనులను సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ పరిశీలించారు. రెవెన్యూ బోర్డు కాలనీలో పాదయాత్ర నిర్వహించి స్థానికంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్లు, ఫుట్‌పాత్, పార్క్ అభివద్ధికి ప్రతిపాదనలు చేశామని, త్వరలోనే వాటి పనులను మొదలుపెడుతామన్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించటానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, సమస్యలను పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త కాపు రవీందర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు భక్తవత్సలం, వర ప్రసాద్, అచ్యుత్రావు, సత్యనారాయణబాబు, మనోహర్, మంజులరెడ్డి, శ్రీధర్రెడ్డి, కల్యాణ్ పాల్గొన్నారు.

హడావుడిలో తవ్వారు.. మరమ్మతులు మరిచారు..



నవతెలంగాణ-సంతోష్ నగర్

అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపం మలక్ పేట నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని పిల్లి గుడిసె బస్తి వద్ద ప్రజలకు ఇబ్బందిగా మారింది. ప్రధాన రహదారిపై మ్యాన్ హెూల్ మర మ్మతులు చేపట్టి మధ్యలోనే మరిచిపోయారు. దాంతో అది ప్రమాదాలకు నెలవుగా మారింది. రాత్రి వేళల్లో వాహన దారులు, పాదాచారులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి వెళ్లినప్పటికీ కూడా సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వద్దులు పడుతున్న బాధలు వర్ణనాతీతమనీ తక్షణమే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మ్యాన్ హెూల్ పైకప్పు వేయించాలని కోరు తున్నారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

న్యూ మారుతీనగర్‌లో పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ -ఎల్బీనగర్

న్యూ మారుతి నగర్ సౌత్ ప్రాంతంలో సోమవారం చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్త పర్యటించి ప్రజలను స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులు రోడ్డు, డ్రయినేజీ పనులను వారు సోమవారం పర్యవేక్షించారు. ఇదే ప్రాంతంలో మూసి ఒడ్డున ఉన్న కాలనీలో కొంత మంది గంజాయి సేవిస్తూ సంఘ విద్రోహ కార్యక్రమాలకు పాల్పడుతున్నారని స్థానికులు కార్పొరేటర్‌కు పిర్యాదు చేశారు. వెంటనే కార్పొరేటర్ పోలీసులను ఫోన్‌లో సమాచారం ఇచ్చి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉపేందర్, శివకుమార్, అంజిబాబు, ఆనంద్, జగదీష్, రవి కుమార్, కమల్, కాలనీ వాసులు చలపతిరావు, మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే..



- డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రంశేఖర్ అన్నారు.సోమవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు, తల్లిదండ్రులకు లెనిన్ నగర్ కాలనీలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థుల తల్లిదండ్రులకు అందరికీ చదువు రాకపోవటం వలన వారి పిల్లల చదువు ఎలా ఉంటుందో తెలియదన్నారు. ఈ విషయాన్ని ఉపాధ్యాయులు గుర్తించి విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు కృషి పట్టుదలతో కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.

బోడుప్పల్‌లో వక్ఫ్ బోర్డు సమస్య నుంచి కాపాడాలని కోరుతూ జేఏసి అధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి. సోమవారం మారుతి నగర్ కాలనిలోని హనుమాన్ దేవాలయం వద్ద చేపట్టిన నిరసన దీక్షలో 17 వ డివిజన్‌లో మహిళలు దీక్షకు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం, మారుతి నగర్ కాలని సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బోడుప్పల్



'విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం'

నవతెలంగాణ-సంతోష్‌నగర్



నవ సమాజం అభివృద్ధి, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు అని సీఈవో చైతన్య, జెడీఈవో అంకమ్మరావు అన్నారు. సోమవారం భాష్యం లిటిల్ చాంప్స్ చంపాపేట్, సంతోష్ నగర్ సంయుక్తంగా ప్రాథమిక స్థాయి విద్యార్థులకు మీర్ పేట్ భాష్యం మైదానంలో వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చక్కటి నత్య ప్రదర్శనలు ఇచ్చారు.బుడి బుడి అడుగులు సంగీతానికి అనుగుణంగా వేస్తూ పాటలకు తగిన హావభావాలతో వీక్షకులను ఆకట్టుకునేలా చేశారు. సీఈవో చైతన్య మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి మొదటి మెట్టు బాలలే అన్నారు. అనంతరం జెడ్ఈఓ అంకమ్మ రావు మాట్లాడుతూ బాలలు ప్రాథమిక దశనుండే ఉపాధ్యాయుల సహకారంతో రేపటి ఉన్నత స్థాయికి చేరతారన్నారు. నేటి కాలంలో తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును పూర్తిగా పాఠశాలల పైనే వేయకుండా వారు కూడా పట్టించుకోవాలని, పిల్లలకు సెల్ ఫోన్‌లు దూరంగా ఉంచాలని, చదువుతో పాటుగా ఆటపాటలు విద్యార్థులకెంతో అవసరమని ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ జైల్స్ ఐజి సైదయ్యన్నారు. సంతోష్ నగర్ ప్రధానోపాధ్యాయురాలు సునీతను చంపాపేట్ ప్రధానోపాధ్యాయురాలు ప్రీతా సునీల్‌ను అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో పురుషులతో సమానంగా మహిళలు

- హైదరాబాద్ డీఆర్వో సూర్యలత



నవతెలంగాణ-సిటీబ్యూరో

సమాజంలో దేశాభివృద్ధిలో పురుషులతో పాటు సమానంగా మహిళలు ముందున్నారని హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి సూర్యలత అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్లో మహిళా దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి రంగంలో మహిళల భాగ్యస్వామన్ని ప్రోత్సహించడానికి వారి హక్కుల గురించి మహిళలకు అవగాహన కల్పించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతియేటా జరుపుకుంటున్నామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో చైతన్యవంతులవుతున్నారని, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో వాళ్ల ప్రతిభను కనబరుచుకుంటూ నిరూపించుకుంటున్నారన్నారు. స్త్రీలను గౌరవించడం మన ఖంప్రదాయం అని తెలిపారు. మహిళా దినోత్సవ సందర్భంగా కలెక్టరేట్ సిబ్బందికి చిరు కానుకలు పంపిణీ చేశారు. ఆటలు, పాటలు, ఉపన్యాసాలు మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ సంగీత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అపర్ణ, అడిషనల్ పీఆర్వో అరుంధతి, కలెక్టరేట్ మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'వచ్చే ఎన్నికల్లో బీజేపీ పతనం ఖాయం'

నవతెలంగాణ-సరూర్‌నగర్



పేదల కడుపు కొట్టి పెద్దలకు సద్దులు మోస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాహెద్ అన్నారు. సోమవారం ఆర్కేపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం, అభివద్ధి పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుంటే, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెట్రోలు, గ్యాస్, డీజిల్ ధరలు పెంచుతూ పేద ప్రజల నడ్డి విరుస్తున్నారు అని ధ్వజమెత్తారు. ధరల పెరుగుదల చూసి సామాన్య ప్రజలు భయపడే సచ్చేదిన్ గా మారిందన్నారు. బీజేపీ ప్రభుత్వ పాలనలో సామాన్యులు బతకడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. ప్రజలను పీడించే ఏ ప్రభుత్వం మనగడ సాధించలేదని, బీజేపీ ప్రభుత్వానికి ఇంటిదారి తప్పదన్నారు.

బీఆర్ఎస్ నాయకుడిపై దాడి ఘటనలో కార్పొరేటర్‌పై కేసు

నవతెలంగాణ-బోడుప్పల్



బీఆర్ఎస్ నాయకుడిపై దాడి కేసులో ముగ్గురిపై మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.... బీఆర్ఎస్ పీర్జాదిగూడ కార్పొరేషన్ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ పై ఆదివారం మేడిపల్లిలో జరిగిన దాడిలో ఆయన తలకు తీవ్రమైన గాయమైంది. శ్రీనివాస్ నాయక్ చికిత్స పొందుతున్నాడు. ఆయన భార్య రాజేశ్వరి మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టిన పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేశారు.. నిందితులలో ఏ1 జరాట్ల శివ, ఏ2గా కేతవత్ గోపి, ఏ3 గా పీర్జాదిగూడ 2 వార్డు కార్పొరేటర్ కేతవత్ సుభాష్ నాయక్ లు ఉన్నారు. వీరిపై 324,రెడ్ విత్ 34 సెక్షన్ అభియోగాలు మోపారు. ఈ కేసును మేడిపల్లి పోలీస్ ఎస్‌హెచ్ఓ గోవర్ధన గిరి నేతృత్వంలో ఎస్ ఐ సందిప్ దర్యాప్తు చేస్తున్నారు.

కార్పొరేటర్ పై మూడు కేసులు నమోదు అయ్యాయి

పీర్జాదిగూడ కార్పోరేషన్ 2 వార్డు కార్పొరేటర్ కేతవత్ సుభాష్ నాయక్ పై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే రెండు కేసులు నమోదు కాగా తాజాగా మూడో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు..

పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థికి 33 సంఘాల మద్దతు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికలలో పీఆర్టీయూ టీఎస్ అధికార అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డికి 33 ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతును ప్రకటించాయి. టీటీ జాక్ చైర్మెన్ పింగిలి శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మహా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయా సంఘాల రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరై తమ మద్దతును ప్రకటించాయి. ఈ సందర్భంగా పీఆర్టీయూ టీఎస్ అనుబంధ సంఘాల నాయకులు రాజ గంగారెడ్డి, కనకచంద్రం, కాంతికృష్ణ, కృష్ణమూర్తి, అస్మదుల్లాఖాన్, కుత్బుద్దీన్, స్వరూప, మాలతి, జగదీష్, క్రాంతికుమార్, వెంకటేష్, కేశవులు తదితరులు మాట్లాడుతూ తమ సంఘాల పక్షాన చెన్నకేశవ రెడ్డి గెలుపుకోసం కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన అధ్యాపక, ఉపాధ్యాయ సంఘాలన్నీ మద్దతు ప్రకటించినందున చెన్నకేశవ రెడ్డి గెలుపు నల్లేరుపై నడక అని అన్నారు. ఈ ఎన్నిక ఉపాధ్యాయ, అధ్యాపకులు ఆత్మగౌరవానికి పరీక్ష అని, రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరూ ఏకతాటిపైకి వచ్చి చెన్నకేశవ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి కార్పొరేట్ శక్తులకు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. టీటీ జాక్ చైర్మెన్ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కేవలం పీఆర్టీయూ టీఎస్‌తోనే సాధ్యమని, చెన్నకేశవ రెడ్డి గెలుపుతో సమస్యల పరిష్కారం మరింత సులభతరం చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రాజెక్టును సందర్శించిన ఎంపీ రంజిత్ రెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని చేవళ్ల పార్లమెంట్ సభ్యులు జీ.రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్ని నియోజకవర్గలకు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ ప్రెసిడెంట్‌లు మార్కెట్ కమిటీ చైర్మెన్‌లు, కౌన్సిలర్ పుష్పమ్మ, కొండల్ యాదవ్, సర్పంచులు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యలతో కలిసి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణానికి అధిక ప్రాధాన్య ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

హెడ్ కానిస్టేబుల్ ఇంట్లో చోరీ

నవతెలంగాణ-హయత్‌నగర్



ఓ కానిస్టేబుల్ ఇంట్లో దొంగతనం జరిగిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లా పూర్ మెట్ మండల పరిధిలోని పసుమాముల గ్రామము సాయి రెడ్డి కాలనీ లో నివాసం ఉంటున్న బత్తుల శివ నారాయణ. హైదరాబాద్ సిటీలో ఏ ఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారు. ఈనెల 3న అతని స్వస్థలం అయిన ప్రకాశం జిల్లా కు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి. సోమవారం ఇంటికి వచ్చి చూడగా ఇంటికి వేసి ఉన్న తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లో ఉన్న బీరువాలో వస్తువులు చిందరవందరగా పడి ఉండడం చూసి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. బీరువాలో ఉన్న 56 గ్రాముల బంగారు ఆభరణాలు. రూ. 3,70,000నగదు గుర్తు తెలియని దుండగులు అపహరణ చేశారని పిర్యాదు చేసారు. ఘటన స్థలానికి ఎల్బీ నగర్ జోన్ డీసీపీ సాయి శ్రీ, ఎల్బీ నగర్ ఏసీపీ శ్రీధర్ రెడ్డిలు చేరుకుని పరిశీలించారు. సీసీ కెమెరాల నిఘా ఆధారంగా నిందితులను పట్టుకునే ప్రయత్నంలో పోలీసులు ఉన్నారు.

ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. కాప్రాలోని ఎల్లారెడ్డిగూడలో అల్లం బుచ్చయ్య కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. అతని కుమారుడైన 25 ఏండ్ల అల్లం అజయ్‌కుమార్ ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం చేసేవాడు. తెలిసిన వారి వద్ద డబ్బులు తీసుకుని గత నెల 25న ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దాంతో అతని ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువులు వద్ద వెతికిన సమచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జమ్మిగడ్డలో గంజాయి విక్రేత అరెస్టు

- 300 గ్రాముల గంజాయి స్వాధీనం



నవతెలంగాణ-జవహర్‌నగర్

గంజాయి విక్రయిస్తున్న నిర్వాహకుడిని మల్కాజిగిరి ఎస్‌ఓటీ పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఓటీ ఇన్‌స్పెక్టర్ రాములు తెలిపిన వివరాల ప్రకారం... కాప్రాలోని జమ్మిగడ్డలో గంజాయి అమ్ముతున్నట్టు సమాచారం అందుకున్న ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేశారు. విక్రేత తుంగపిండి రామ్‌ను అరెస్ట్ చేయగా, మరో నిందితుడు శంకర్ పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి 300గ్రాములు ఉంటుందని, 1 మొబైల్ ఫోన్‌ను పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ప్రజలను ఇబ్బందులకు గురి చేసేవారిపై కఠిన చర్యలు

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- బన్సీలాల్‌పేట డివిజన్ పొట్టి శ్రీరాములు నగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించిన మంత్రి

నవతెలంగాణ-బేగంపేట్

ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం బన్సీలాల్ పేట డివిజన్‌లోని పలు ప్రాంతాలలో మంత్రి విస్తతంగా పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా పొట్టి శ్రీరాములు నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీని సందర్శించి స్థానిక ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా స్థానికులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. తమ కాలనీ చుట్టూ ఉన్న ప్రహరీ గోడపై నుంచి రాత్రి వేళల్లో కొందరు దూకి వస్తున్నారని, భవనం పైకి ఎక్కి మద్యం సేవిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అలాగే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు మంత్రి



స్పందిస్తూ.. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వ్యక్తులను గుర్తించి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని గాంధీ నగర్ సీఐ మోహన్‌రావును ఆదేశించారు. తమకు సరిపడా నీరు సరఫరా కావడం లేదని మంత్రి దృష్టికి తీసుకురాగా, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. తాగునీటి సరఫరా నల్లాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. వెంటనే నూతన బోర్ వెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం సీసీనగర్‌లో పర్యటించగా, డ్రయినేజీ, తాగునీటి సమస్యలు పరిష్కరించాలని కోరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. డ్రయినేజీ, వాటర్ పైప్‌లైన్ పనులు పూర్తి అయిన అనంతరం రోడ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. కాలనీలోని భద్రకాళి అమ్మవారి ఆలయం పునర్నిర్మాణం చేపట్టాలని స్థానిక మహిళలు కోరగా చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం సందర్భంగా కాలనీలో పోసిన మట్టి కుప్పలు, వ్యర్థాలు అలాగే ఉన్నాయని, వాటిని తొలగించాలని కోరారు. అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా జయప్రకాష్ నగర్ లో అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. నూతన రోడ్డు నిర్మాణం కోసం పాత రోడ్డు తవ్వకం చేపట్టగా, డ్రయినేజీ లైన్ ధ్వంసమైందని, నూతన లైన్ చేపట్టాలని స్థానిక ప్రజలు మంత్రికి విన్నవించారు. స్పందించిన మంత్రి వెంటనే డ్రయినేజీ, వాటర్ పైప్ లైన్ పనులను చేపట్టాలని ఆదేశించారు. అనంతరం రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని చెప్పారు. మంత్రి వెంట కార్పొరేటర్ హేమలత, ఈఈ సుదర్శన్, హౌసింగ్ ఈఈ వెంకట దాసు రెడ్డి, వాటర్ వర్క్స్ జీఎం రమణారెడ్డి, హార్టికల్చర్ డీడీ రాఘవేందర్, ఎలెక్ట్రికల్ ఏడీఈ కష్ణ, శాని టేషన్ డీఈ శ్రీనివాస్, తహసిల్దార్ జానకి, బీఆర్ఎస్ నాయకులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, వెంకటేష్ రాజు, లక్ష్మీపతి, రాజు తదితరులు ఉన్నారు.

కార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి



నవతెలంగాణ-జవహర్‌నగర్

కార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, వారి భద్రత కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రభుత్వం పెట్టిందని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. రాష్ట్ర విద్యుత్ మీటర్స్, రీడింగ్ యూనియన్ నాయకులు తమ ఉద్యోగాలకు భద్రత కల్పించాలని కోరుతూ కార్పొరేటర్ ఏకే మురుగేష్ ఆధ్వర్యంలో సోమవారం మంత్రి మల్లారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా కార్మికులకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తు వారిని కడుపుల్లో పెట్టుకున్ని చూసుకుంటున్నది తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు. దీనిపై స్పందించిన మంత్రి వెంటనే కార్మికులకు న్యాయం జరిగేలా చేస్తానని హామి ఇచ్చారు. కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దులుయాదవ్, యూనియన్ నాయకులు వెంకటేష్, లక్ష్మణ్, రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్నందున వారు అందచేసిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు ఏమాత్రం పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్ అన్నారు. సోమవారం శామీర్‌పేటలోని జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టరేట్ ఏఓ వెంకటేశ్వర్లు, లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, వినతులు, విజ్ఞప్తులను జిలా_రెవెన్యూ అధికారి లింగ్యానాయక్ స్వీకరించారు. మొత్తం 107 దరఖాస్తులు వచ్చాయి. ఆయా దరఖాస్తులను



జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్ సంబంధిత శాఖల అధికారులకు తెలియజేస్తూ వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైతే సంబంధిత సమస్యను అర్జీ సమర్పించిన వెంటనే పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ కాలనీ ఎన్నికల్లో ట్రేడ్ యూనియన్ నాయకుల గెలుపు



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి 137 డివిజన్‌లోని నవ భారత్ హౌసింగ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో ట్రేడ్ యూనియన్ నాయకులు అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడు జి.ఆర్ విజయ్ కుమార్ తన సమీప ప్రత్యర్థి ఒరిగంటి లక్ష్మి నారాయణపై 40 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఆయన గతంలో బీడీఎల్ కంపెనీ ట్రేడ్ యూనియన్ రంగంలో పనిచేశారు. గత 20 ఏండ్లు గా ప్రజలు పక్షాన పోరాటాలు నిర్వహిస్తున్నారు. ప్రధాన కార్యదర్శి గా బి. ఎల్లయ్య తన ప్రత్యర్థిపై 52 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. కోశాధికారిగా ప్రతాప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొదటిసారి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించారు ట్రేడ్ యూనియన్ లో పనిచేసిన వారు ఎన్నికల్లో గెలుపొం దడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు



మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

- ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

నవతెలంగాణ-కాప్రా

ఏఎస్ రావు నగర్ డివిజన్‌లోని అణుపురం కమ్యూనిటీ హాల్లో సొలిస్ హాస్పిటల్, అభయ ప్రో ఫ్యాషన్, జొయ్ అలుకాస్, బీఎల్ఆర్ ట్రస్ట్, ఈక్విటాస్ వారి సహకారంతో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం, అభయ 13వ వార్షికోత్సవం వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సోదరీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వివిధ రంగాల్లో సేవలందించిన మహిళలకు అవార్డులు, సర్టిఫికెట్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి, అభయ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఉషా, అభయ ఫౌండర్ శేషు, సుచిత్ర రెడ్డి, ఝాన్సీ, కివి శర్మ, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, కీసర సర్పంచ్ మాధురి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనుముల నర్సింహ రెడ్డి, ఎం.డి బాజీ భాష, రాజేశ్వరరావు, ఈక్విటీస్ బ్యాంక్ మేనేజర్ హరిప్రసాద్, జోయ్ అలుకాస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సతీష్, అణుపురం అసోసియేషన్ సెక్రెటరీ రామ కష్ణ, సమర్పకుల సంస్థల సిబ్బంది, అభయ అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిభాయి ఫూలే అవార్డును అందుకున్న అనురాధరెడ్డి



నవతెలంగాణ-మల్కాజిగిరి

శక్తి మహిళా మండలి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కె. అనురాధరెడ్డికి సావిత్రిభాయి ఫూలే అవార్డును అందచేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జ న్యాలు, హత్యలు, లైంగికదాడుల పట్ల స్పందిస్తూ అలాంటి దురాగతాలను ఎండగడుతూ సమాజంలో స్త్రీలకు అండగా ఉంటూ వారిని చైతన్య పరుస్తూ వారిలో ధైర్యాని నింపు తున్న కారణంగా ఈ అవార్డుకు ఎంపిక చేశామన్నారు. మనం ఫౌండేషన్ ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకొని 2023 సంవత్సరానికి గాను వరల్డ్ గోల్డ్ హ్యూ మనిట్రెన్ ఉమెన్ అవార్డుకు ఎంపికి చేసి అవార్డును, సర్టిఫికెట్‌ను అందచేశారు. ఈ కార్యక్రమంలో సినీ హీరో కిరణ్‌రాజు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బొడ్డపాటి దాసు,హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి రాజేశ్వరి, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో పోలీసులు, అధికారులతో సీఈవో సమావేశం

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఏప్రిల్ నెలలో జరగనున్న కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల నేపథ్యంలో సోమవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో సీఈఓ నాయక్ పోలీస్ అధికారులతో బోర్డ్ ఎన్నికల కోడ్ అవగాహన సదస్సు నిర్వహించారు నార్త్‌జోన్ డీసీపీతో ఏసీ పీలు, పలు పోలీస్ స్టేషన్‌లకు చెందిన సీఐలు, ఎస్‌ఐలు, బోర్డు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోర్డు సీఈవో పోలీస్ అధికారులకు, కంటోన్మెంట్ ఎన్నికల మాడ్రన్ క్రోడ్ గురించి వివరించారు అదేవిధంగా ఎన్నికలు ప్రశాంత వాతా వరణంలో జరిగేలా పోలీసులు చర్యలు



చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో బోర్డు సిబ్బంది అధికారులు పాల్గొన్నారు

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-నాచారం

నాచారం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో రూ. 25 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ నాచారం డివిజన్‌లో పేదలు నివసించే బస్తీలలో ఇప్పటికే 80 శాతం వరకు సీసీ రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించినట్టు పేర్కొన్నారు. మిగిలి పోయిన పనులను త్వరలోనే ప్రతిపాదనలు పంపించి కాలనీలో రోడ్ల ఏర్పాటుకు కషి చేస్తామని తెలిపారు. అధికారుల పర్యవేక్షణతో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల ముత్యంరెడ్డి, సాయిజెన్ శేఖర్, విఠల్ యాదవ్, చంద్రశేఖర్, శ్రీధర్, అజ్మీరి బేగం, కట్ట బుచ్చి గౌడ్, రఫిక్, అలీమ్ పాల్గొన్నారు.



టెలికం కాలనీ మాజీ కార్యదర్శి, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు డి.రాంచంద్రయ్య సోమవారం కన్ను మూశారు. మృతదేహాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనిల్ కిశోర్ గౌడ్ సందర్శించి నివాళులర్పించారు. రాంచంద్రయ్య మతి కాలనీకి తీరని లోటు అన్నారు. **నవతెలంగాణ-నేరేడ్‌మెట్**

ప్రభుత్వ పాఠశాలల్లో జ్యోతి చెన్నకేశవరెడ్డి ప్రచారం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీటీ జాక్ బలర్చిన పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి తరపున వారి సతీమణి జ్యోతి చెన్నకేశవరెడ్డి సైదాబాద్, మాదన్నపేట్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సోమవారం తన తోటి మహిళా ఉపాధ్యాయులతో కలసి సికింద్రాబాద్ మండలంలోని పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఏ.ప్రతాప్ రెడ్డి, సికింద్రాబాద్ మండల అధ్యక్షులు సీహెచ్ నారాయణ, ప్రధాన కార్యదర్శి ఎంబీ రవీందర్, అపర్ణ,



సైదాబాద్ మండల అధ్యక్షులు మందడి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మన్నెం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

యశోద ఆస్పత్రిలో 'బ్లడ్ కాన్సర్ సర్వైవర్స్ సమ్మిట్'



నవతెలంగాణ-బేగంపేట్

బ్లడ్ క్యాన్సర్‌ల గురించి అవగాహన కల్పించేందుకు, 'బ్లడ్ క్యాన్సర్‌లు పూర్తిగా నయం కావడమే కాకుండా బ్లడ్ క్యాన్సర్ రోగులు కూడా విజయవంతమైన చికిత్స తర్వాత పూర్తిగా సాధారణ జీవితాన్ని గడపవచ్చు' అనే వాస్తవాన్ని నొక్కిచెప్పేందుకు సోమవారం సోమాజిగూడలో యశోద హాస్పిటల్‌లో చికిత్స తీసుకొని "బ్లడ్ క్యాన్సర్" ను జయించిన విజేతల మధ్య "బ్లడ్ కాన్సర్ సర్వైవర్స్ సమ్మిట్"ను నిర్వహించుకోవడం చాలా ఆనందించదగ్గ విషయం అని యశోద హాస్పిటల్స్, డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి తెలిపారు. యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ, హెమాటో-ఆంకాలజిస్ట్, బీఎంటీ స్పెషలిస్ట్, డాక్టర్ గణేష్ జైషత్వర్, మాట్లాడుతూ... 'రక్త క్యాన్సర్‌ను హెమటోలాజిక్ క్యాన్సర్ అని కూడా పిలుస్తారు, ఇది రక్తం, ఎముక మజ్జ లేదా శోషరస వ్యవస్థను ప్రభావితం చేసే ఒక రకమైన క్యాన్సర్. ఇందులో లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా వంటి వివిధ రకాల క్యాన్సర్‌లు ఉన్నాయి. రక్త క్యాన్సర్ ఏ వయస్సు వారిలోనూ, స్త్రీ పురుషుల మధ్య కూడా ఒకేవిధంగా ప్రభావితం చేస్తుంది. రక్త క్యాన్సర్లు అన్ని క్యాన్సర్లలో 8.2 శాతంగా ఉన్నాయి. భారతదేశంలో రక్త క్యాన్సర్ల సంభవం సంవత్సరానికి 1 లక్ష జనాభాకు 5.5 కేసులు నమోదవుతున్నాయి. దీని ప్రకారం, దేశంలో సంవత్సరానికి 80,000 కొత్త రక్త క్యాన్సర్లు నిర్ధారణ అవుతున్నాయి. అలాగే దేశంలో ప్రతీ 7 సెకన్లకు ఒక కొత్త రక్త క్యాన్సర్ నిర్ధారణ అవుతుంది, ప్రతి 20 సెకన్లకు, భారతదేశంలో బ్లడ్ క్యాన్సర్‌తో ఎవరోఒకరు మరణిస్తున్నారని డాక్టర్. గణేష్ జైషత్వర్ అన్నారు.

ఈ సంవత్సరం ప్రపంచ బ్లడ్ క్యాన్సర్ డే థీమ్ "నేటి నిర్ధారణ. రేపటి ఆశ." బ్లడ్ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం వల్ల పూర్తిగా నయం చేసే అవకాశాలను గణనీయంగా మెరుగు పరుస్తుందని డాక్టర్. గణేష్ జైషత్వర్, సీనియర్ హెమాటో-ఆంకాలజిస్ట్, బీఎంటీ స్పెషలిస్ట్ అభిప్రాయపడ్డారు. 'ఇప్పుడు వచ్చే మెజారిటీ బ్లడ్ క్యాన్సర్‌లు ఆధునిక కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ వంటి అత్యంత అధునాతన చికిత్సా ఎంపికలతో నయం చేయవచ్చు. వాస్తవానికి, ఈ చికిత్సలు గత కొన్ని దశాబ్దాలుగా అందుబాటులో ఉన్నాయి. కానీ ఇప్పుడు మరింత ప్రభావవంతంగా, తక్కువ విషపూరితమైనవిగా మారాయి. దీనికి సీఏఆర్-టీ కణాలు వంటి తాజా ఇమ్యునోథెరపీలు తోడవడమే ఇందుకు కారణం. ఇది ఒక విధంగా రక్త క్యాన్సర్‌లకు వ్యతిరేకంగా శస్త్రచికిత్స సమ్మె లాంటిది. ఈ టార్గెటెడ్ థెరపీలు ఈ ఇమ్యునోథెరపీల ద్వారా పక్కనున్న ఆరోగ్యకరమైన కణాలను ప్రభావితం చేయకుండా కేవలం రక్త క్యాన్సర్ కణాలను ఎంపిక చేసి చంపుతాయి, తద్వారా కొన్ని రకాల రక్త క్యాన్సర్‌లకు వ్యతిరేకంగా మరింత విజయం సాధించడంతో సహాయపడుతున్నాయి.

హైదరాబాద్ కు చెందిన 65 ఏండ్ల వెంకటేశ్వర్ రావు, తన కుమార్తెతో తన మూలకణ దాతగా సగం సరిపోలిన బీఎంటీ (హాప్లో ఒకేలాంటి మూలకణ మార్పిడి) చేయించుకున్నాడు. 1). భారతదేశం మొదటి విజయవంతమైన డబుల్ హాప్లో-ఒకేలా మూలకణ మార్పిడి, 2). 67 సంవత్సరాల అత్యంత అధునాతన వయస్సు కోసం హాప్లో-ఇడెంటికల్ ట్రాన్స్‌ప్లాంట్, 3). బీఎంటీ కోసం ఇద్దరు సోదరుల కోసం ప్రపంచంలోని మొట్టమొదటి సింగిల్ అంతర్జాతీయ దాత మూలకణాలు ఉపయోగించబడుతున్నాయి, 4). భారతదేశం మొదటిది విజయవంతమైన ఎక్స్ వీవో టీ వయోజన రోగులకు హాప్లో-ఇదేమికల్ బీఎంటీని తగ్గిస్తుంది. యశోద హాస్పిటల్, సోమాజిగూడ గత 8 సంవత్సరాలలో 300 కంటే ఎక్కువ విజయవంతమైన బీఎంటీలను నిర్వహించిందని డాక్టర్. గణేష్ జైషత్వర్ తెలిపారు.

వైద్యం చేయించుకోలేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్‌తో మేలు



నవతెలంగాణ-ఓయూ

అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎలాంటి వైద్య సమస్యలూ రాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి ఆదుకుంటామని సీఎం కేసీఆర్ హామీనిచ్చారని తెలిపారు. తార్నాక డివిజన్ చందిన గుప్తా రంగారావు అలీ మారియో గబ్బర్ సీఎం సహాయ నిధి చెక్కులను తార్నాకలోని తమ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డితో కలిసి అందజేశారు.

సన్ పరివార్ బాధితులకు న్యాయం చేయాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రభుత్వం వెంటనే స్పందించి సన్ పరివార్ బాధితులకు న్యాయం చేయాలని సన్ పరివార్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సన్ ఫర్ వార్ బాధితులు సైమన్ మనోహర్ రావు యూనిస్ హాజరై మాట్లాడుతూ సన్ పరివార్ సంస్థలపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేయాలి అని డిమాండ్ చేశారు. మెతుకు రవీందర్ బెయిల్ రద్దు చేసి వెంటనే అరెస్టు చేయాలి అని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సన్ పరివార్ బాధితులకు న్యాయం చేయాలి అని కోరారు. ఈ ధర్నాలో సన్ పరివార్ బాధితుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం

- నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- బాధితులకు ఎక్స్‌గ్రేషియా అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

బాధితులకు ప్రభుత్వం తరుపున అండగా ఉంటామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. అంబర్‌పేట వీధి కుక్కల దాడిలో చనిపోయిన బాలుడి కుటుంబానికి మేయర్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత్ల, కార్పొరేటర్లతో కలిసి రూ.9,71,900 ఎక్స్ గ్రేషియా చెక్కును అందజేశారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి బాలుడి తండ్రి గంగాధర్‌ను పిలిచి ఎక్స్ గ్రేషియా అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులతో మేయర్, హైలెవల్ కమిటీ సభ్యులు మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున కూడా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. క్షేత్రస్థాయిలో పాఠశాల విద్యార్థులకు, స్లమ్, టౌన్ లెవల్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లకు అవగాహన కల్పిస్తున్నట్టు మేయర్ తెలిపారు. ఇటీవల అన్ని పార్టీల కార్పొరేటర్లు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో జీహెచ్ఎంసీ రూ.6 లక్షలు, మేయర్ తరపున రూ.2 లక్షలు, మేయర్ గౌరవ వేతనం రూ.65వేలు, డిప్యూటీ మేయర్ గౌరవ వేతనం రూ.32,500, కార్పొరేటర్లు బన్నాల గీత రూ.10వేలు, బాబా ఫసియుద్దీన్ రూ.7,800, సామల హేమ రూ.7,800, మన్నె కవితా రెడ్డి రూ. 8 వేలు, రజిత రూ.8వేలు, సోహెల్ ఖాద్రి రూ.7,800, విజయ్ కుమార్ గౌడ్ రూ.7వేలు, వనం సంగీత రూ.10వేలు, వి.కవిత రూ.8వేలు కలిపి మొత్తం రూ. 9,71,900 చెక్కును సోమవారం డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కార్పొరేటర్‌లతో కలిసి మేయర్ మృతి చెందిన బాలుడు తండ్రి గంగాధర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శృతిఓజా, చీఫ్ వెటర్నరీ ఆఫీసర్ అబ్దుల్ వకీల్, హైలెవల్ కమిటీ సభ్యులు (కార్పొరేటర్లు) బాబా ఫసియుద్దీన్, సామల హేమ, వనం సంగీత, బన్నాల గీత, శ్రవణ్, సి.ఎస్.రెడ్డి, కొప్పుల నర్సింహా, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



రూ.4లక్షల ఎక్స్ గ్రేషియా అందజేత

లోయర్ ట్యాంక్ బండ్ వద్ద (టి.బి.టి) అకస్మాతుగా జరిగిన అగ్ని ప్రమాదంలో చెయ్యి విరిగిన బాధితులకు రూ.4 లక్షల ఎక్స్ గ్రేషియాను నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అందజేశారు. లోయర్ ట్యాంక్ బండ్ యస్‌సీటీపీ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో చెయ్యి విరిగిన, తలకు దెబ్బ తగిలిన బాధితులైన యు.చంద్ర, యు.సురేష్‌లకు ఒక్కొక్కరికి రూ. 2లక్షల చొప్పున మొత్తం రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియాను సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అందజేశారు.

రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేత

గార్బేజ్ టిప్పర్ ప్రమాదంలో చనిపోయిన యూసుఫ్ ఖాన్ కుటుంబానికి రూ.2 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కును మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అందజేశారు. గతేడాది అక్టోబర్ 18వ తేదీన గుడిమల్కాపూర్ ఫ్లవర్ మార్కెట్ వద్ద గార్బేజ్ టిప్పర్ ప్రమాదంలో చనిపోయిన యూసుఫ్ ఖాన్ కుమారుడు అయూబ్ ఖాన్‌కు సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ డిప్యూటీ కమిషనర్ నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌రావు హాస్పిటల్ గల్లీలో పొంగుతున్న డ్రయినేజీ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్ అశోక్‌రావు హాస్పిటల్ గల్లీలో మ్యాన్ హోల్స్ నిండిపోయి రోడ్లపై డ్రయినేజీ మురికి నీరు నిత్యం పారుతున్నది. ఈ విషయమై అధికారులు, నాయకులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ వారు తాత్కాలిక మరమ్మత్తులు మాత్రమే చేస్తున్నారు. శాశ్వతంగా లీకేజీలను అరికట్టలేకపోతున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని డ్రయినేజీ నీరు బయటికి రాకుండా, రోడ్లపై పారకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

దుర్వాసన భరించలేకపోతున్నాం : రజియా బేగం

రహమత్‌నగర్ బస్ స్టాండ్ సెంటర్‌లో ఆకులు అమ్ముకుని జీవిస్తున్నాను. ఇక్కడ కూర్చుని వ్యాపారం చేయాలంటే దుర్వాసన భరించలేకపోతున్నాం. దోమలు, ఈగలతో రోగాలు వస్తున్నాయి. మురికి నీరు రోడ్లపై పారకుండా, నీరు నిల్వ ఉండకుండా అధికారులు కానీ, స్థానిక నాయకులు గానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వాహనదారులు ఈ గల్లీ నుంచి వెళ్లేటప్పుడు మురికి నీరు చిమ్మి కొడుతూ, మాపై పడుతుంది. ఎన్నిసార్లు స్థానిక కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదు.

జ్వరాలు వస్తున్నాయి : సునీత

రహమత్‌నగర్ బస్టాండ్ సెంటర్‌లో మట్టి కుండలు అమ్ముతూ జీవిస్తున్నాను. అశోక్‌రావు గల్లీలో నిత్యం మురికి నీరు రోడ్లపై పారుతుంది. ఇక్కడ కూర్చుని వ్యాపారం చేయాలంటే దుర్వాసన భరించలేకపోతున్నాం. రోగాలు వస్తున్నాయి. కార్పొరేటర్, అధికారులు స్పందించి డ్రయినేజీ పైపులకు శాశ్వత మరమ్మతులు చేసి, లీకేజీ కాకుండా చూడాలి.

ప్రతి రోజూ ఇదే పరిస్థితి : సర్వర్ పాన్ షాప్ యజమాని

ప్రతిరోజూ ఇలాగే డ్రయినేజీ పొంగుతుండడంతో నా దగ్గర పని చేసే వర్కర్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దుర్వాసన తట్టుకోలేక షాపులో కూర్చోలేక వ్యాపారం చేసుకోలేక చాలా ఇబ్బంది పడుతున్నాను.

మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి



- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-అడిక్‌మెట్

కేంద్రం మహిళలకు చట్టసభల్లో 33శాతం రేజర్వేషన్లు కల్పించేందుకు తక్షణమే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేసారు. లోవర్ ట్యాంక్ బండ్, శెట్టిబలిజ సంఘం హాల్‌లో పీకేఆర్‌కే ఈవెంట్స్ సంస్థ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించింది. ఎంపీ ఆర్.కృష్ణయ్య, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీసీ కమిషన్ చైర్మెన్ వకుళాభరణం కృష్ణమోహన్ హాజరై మాట్లాడారు. దేశంలో బలమైన మహిళా రాజకీయ ప్రముఖులతో, భారత రాజకీయాల్లో మహిళల స్థానం రోజురోజుకూ పెరిగిపోతుందన్నారు. పార్లమెంటులో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడానికి, మహిళా రిజర్వేషన్ బిల్లు ఎగువ, దిగువ సభలో ప్రవేశపెట్టబడిందనీ, రాజ్యసభ ఆమోదించిందనీ, లోక్‌సభలో పెండింగ్‌లో ఉందని గుర్తు చేసారు. దాన్ని లోక్ సభలో తిరిగి ప్రవేశపెట్టాలని కోరారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కేవలం ఎండమావిగా మిగిలిపోకూడదనీ, మహిళలంతా సంఘటితమై బలమైన పోరాటాల ద్వారా 33శాతం రిజర్వేషన్లు దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. ముఠా గోపాల్ మాట్లాడుతూ 'సుస్థిరమైన రేపటి కోసం నేడు లింగ సమానత్వం' అనే నినాదంతో ఆంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు జరుపుకుంటారని గుర్తు చేశారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈ భూమిపై ఉన్న మహిళలందరికీ సమాన అవకాశాలను తీసుకురాగల సానుకూల మార్పుల వైపు మానవాళి దృష్టిని ఆకర్షించడానికి ఒక సందర్భాన్ని అందిస్తుందన్నారు. వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' వారోత్సవాలు లింగ సమానత్వం, సమానత్వం, మహిళా సాధికారతను సాధించడంలో సాధించిన పురోగతిని జరుపుకునే సందర్భాన్ని సూచిస్తాయన్నారు. విజయాలను విమర్శనాత్మకంగా ప్రతిబింబించేలా, లింగ సమానత్వం వైపు మరింత ఊపందుకోవడానికి కృషి చేస్తాయన్నారు. లింగ ఆధారిత హింసను అరికట్టడంలో, మహిళలు , బాలికల హక్కులను పరిరక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందించి మహిళా ప్రముఖులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నందగోపాల్, రాష్ట్ర యువజన సంఘం కన్వీనర్ కె.రాజ్ కుమార్, విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ రామకృష్ణ వేముల, కవాడిగూడ కార్పొరేటర్ రచన శ్రీ, బీసీ మహిళా సంఘం నేతలు గంగాపురం పద్మ, శ్రీదేవి, సీత, వైఎంసీఏ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సంఘ సేవకులు మినినియం బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 10 నుంచి 15 వరకు స్కిలియోమా-నేషనల్ ఆన్‌లైన్ మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్



నవతెలంగాణ-అంబర్‌పేట

ఐకాన్ ఫౌండేషన్ 6 నుంచి 12వ తరగతి విద్యార్థులకు ఆన్‌లైన్ మోడ్‌లో నెల వ్యవధిలో ఏప్రిల్ 10 నుంచి మే 15 వరకు నేషనల్ వైడ్ ఆన్‌లైన్ స్కాలర్‌షిప్ పరీక్షను నిర్వహిస్తుంది. రిజిస్ట్రేషన్ కోసం ఫౌండేషన్ వెబ్‌సైట్ ఇప్పుడూ తెరిచే ఉంటుంది. అభ్యర్థిత్వ నమోదుకు చివరి తేదీ ఏప్రిల్ 1, ఆర్థిక స్థిరత్వం, దరఖాస్తు లేని మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించడమే జాతీయ విస్తృత పరీక్షను నిర్వహించడం ప్రధాన నినాదం. ఇందులో 2శాతం విద్యార్థులు వివిధ స్కాలర్‌షిప్‌ల కోసం షార్ట్‌లిస్ట్ చేయబడతారు. పోటీ పరీక్షల్లో పాల్గొనేవారి ఆంగ్ల భాషా నైపుణ్యాలను పరీక్షిస్తారు. పరీక్ష విధానం ఆన్‌లైన్‌లో ఉంటుంది. పరీక్ష సరళి ఆంగ్ల భాషపై ఆధారపడి ఉంటుంది. జూబ్లీహిల్స్‌లోని జర్నలిస్ట్ కాలనీలోని వెక్స్ కార్యాలయంలో బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా పి.వి. ప్రభాకర్ రావు, చైర్మన్ పీవీ ఫౌండేషన్ ట్రస్ట్, డాక్టర్ రమేష్ మార్తా, లిజనింగ్ ఆఫీసర్, నిమ్స్, ఓబుల్ రెడ్డి హైస్కూల్ ప్రిన్సిపాల్ రేఖారావు, ప్రెసిడెంట్ హరప్రసాద్ పాండా, ప్రెసిడెంట్ కాప్‌స్టన్, దర్పణ్ వాసుదేవ్, సెల్ఫ్ అవేర్‌నెస్ స్పీకర్, ప్రీతి ఉపాధ్యాయ్, ఫౌండర్ బ్రెయిన్‌కోడ్, రాహుల్, మేనేజింగ్ ఈ సందర్భంగా డైరెక్టర్ ఔమీరా, టీజేపీఎఫ్ ప్రెసిడెంట్ తనుగుల జితేందర్ రావు ప్రత్యేక అతిథులు ప్రస్తుత విద్యా విధానం, కెరీర్ ఎదుగుదలకు భాషా ప్రాధాన్యతపై తమ ఆలోచనలను వెల్లడించారు. "ఇంటర్నేషనల్ నాలెడ్జ్ అండ్ ఆపర్చునిటీస్ నెట్‌వర్క్" ఐకాన్ వ్యవస్థాపకుడు క్రిష్ చింతలూరి, స్కిలియోమా వ్యవస్థాపకుడు దీపా, స్కిలి యోమా సహ వ్యవస్థాపకుడు హరీష్, వెక్స్ వ్యవస్థాపకుడు అండ్ సీఈఓ నవీన్‌లింగ, ఐకాన్ ఫౌండేషన్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి ఈవెంట్‌ను నిర్వహిస్తున్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌతమి అన్నారు. సోమవారం సూరజ్ భవన్ క్లస్టర్ పరిధిలోని తార మైదాన్, పురానాపూల్ టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జామియా నిజాంయలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజలు తరలివచ్చి ఉచిత కంటి వైద్య పరీక్షలు చేసుకున్నారు. వారికి వైద్యులు పరీక్షించి కంటి అద్దాలను అందజేశారు. కంటి వెలుగు శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలస్ట్ రజిత, డీఈఓ శాంతి, ఏఎన్ఎం వనజ, ఆశావర్కర్లు రజిత, నజియా, తదితరులు పాల్గొన్నారు.



'సమాజంపై జన్యుశాస్త్రం, బయోటెక్నాలజీ పరిశోధనల ప్రభావం'పై కన్వెన్షన్



నవతెలంగాణ-ఓయూ

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, తెలంగాణ రాష్ట్ర మండలి సహకారంతో జాతీయ సైన్స్ డే సందర్భంగా "సమాజంపై జన్యుశాస్త్రం, బయోటెక్నాలజీ పరిశోధనల ప్రభావం" పై జాతీయ సైన్స్ కన్వెన్షన్‌ను జన్యుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రారంభోత్సవ వేడుకలను ప్రోగ్రాం సమన్వయ కర్త డా.ఎస్.సోమేశ్వర్ రావు, కన్వీనర్ ప్రొఫెసర్ హెచ్.సురేఖారాణి, జెనెటిక్స్ విభాగాధిపతి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి డీన్, డెవలప్మెంట్, వ్యవహారాలు యూజీసీ ప్రొ.జి.మల్లేశం, సమాజ సంబంధిత పరిశోధన కార్యకలాపాల ప్రాముఖ్యత గురించి, విద్య, ప్రాథమిక పరిశోధన కోసం అన్ని స్థాయిలలో విశ్వవిద్యాలయం ద్వారా మద్దతు పథకాల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా సీసీఎంబి తోపాటు జెనెటిక్స్ అండ్ బయోటెక్నాలజీ అధ్యాపకులు ప్రొఫెసర్ కె.వి.రావు, ప్రముఖ శాస్త్రవేత్త, సీసీఎంబీ సైన్స్ ఆయన చేసిన విశేష కృషి, బొంబాయి నుండి డా.శరత్ చంద్ర ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థిని గౌరవ అతిథిగా వచ్చారు. రాష్ట్రంలోని 16 యూజీ, పీజీ కాలేజీల నుంచి 118 మంది ప్రతినిధులు, ఐఐసీటీ నుంచి ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతినిధుల ద్వారా 33 పోస్టర్ ప్రజెంటేషన్లు, 16 మౌఖిక ప్రదర్శనలు, 13 సమీక్ష కథనాల ప్రదర్శించారు. ఓయూలోని యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ ప్రొ.బి. వీరయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగంతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. వివిధ విభాగాల్లో పోటీ చేసిన వారికి మొత్తం 15 నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాలకు చెందిన డాక్టర్ సందీప్త, మైక్రోబయాలజీ విభాగం అధిపతి డాక్టర్ హమీదా, డాక్టర్ ఆమంచినాగేశ్వరావు, డాక్టర్ వి.సుగుణాకర్, డాక్టర్ రాజు పాడియా, డాక్టర్ సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

వేగం కన్నా ప్రాణం మిన్న



- నిర్లక్ష్యం ఖరీదు నిండు ప్రాణం కాకూడదు
- రహదారులపై క్రమశిక్షణతో వ్యవహరించాలి
- ఏసీపీ శంకర్ రాజు

నవతెలంగాణ-మెహిదీపట్నం

వేగం కన్నా ప్రాణం ఎంతో అమూల్యమైనదనీ, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ఎవరూ తమ విలువైన ప్రాణాన్ని పోగొట్టుకోకూడదనీ, ఇతరుల విలువైన ప్రాణాలను తీయవద్దని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అసిస్టెంట్ కమిషనర్ శంకర్‌రాజు సూచించారు. విద్యార్థుల్లో రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన పెంపొందించడంలో భాగంగా నాంపల్లి, ఆగాపురలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఏడాదీ ఎంతోమంది నిర్లక్ష్యంగా వాహనాలను నడపటం వల్ల ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని తెలిపారు. వారు ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా రోడ్డుపై వెళ్తున్న అమాయకుల ప్రాణాలను సైతం కూడా బలిగొంటున్నారని వాపోయారు. యువత వాహనాలను నడుపుతూ సెల్ ఫోన్‌లో మాట్లాడటం వల్ల రాంగ్ రూట్‌లో వెళ్లడం ద్వారా తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుని తద్వారా తమ తమ కుటుంబాల్లో అంతులేని విషాదాన్ని నింపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి రోడ్లపై నిర్దేశించిన వేగంతోనే వెళ్లాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా స్టాప్ లైన్, జీబ్రాలైన్, ట్రిపుల్ రైడింగ్ తదితర ట్రాఫిక్ సంబంధిత విషయాలపై అవగాహన కల్పించారు. తర్వాత విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ షామిలారెడ్డి, స్కూలు అధ్యాపకులు నరేందర్, ఆస్మా, భీమరాజ్, స్కూల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



నవతెలంగాణ-అంబర్‌పేట

నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం గోల్నాక డివిజన్ పరిధిలోని కార్యాలయంలో బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలో కుమ్మరి బస్తీ నివాసి ఫాతిమా బేగంకి కాలు ఆపరేషన్‌కు సంబంధించి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపే దలను ఆదుకోవడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని తెలిపారు.

ప్రజా ఏక్తా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులుగా పల్లవుల రామకృష్ణారెడ్డి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజా ఏక్తా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా పల్లవుల రామకృష్ణారెడ్డి నియమితులయ్యారు. సోమవారం ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షునిగా పల్లవల రామకృష్ణారెడ్డిని నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోనాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లోపు రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రజా ఏక్తా పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని చెప్పారు. పల్లవుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ పదవీ బాధ్యతలను ఆంధ్రప్రదేశ్‌లో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. తనకు ఈ బాధ్యతలను అప్పగించిన పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ధర్మేందర్ తివారి, జి.మహారాజ్ పద్మజ, ఎంకే నరేందర్, నరేష్, రాజు, అర్షద్ భాయ్, తదితరులు పాల్గొన్నారు.

మిలెట్స్ గోల్డ్ డ్రాప్‌తో మరింత రుచి

నవతెలంగాణ - హైదరాబాద్

రోజువారీ పోషక అవసరాలు తీర్చుకోవడం కోసం మిల్లెట్స్ను కొద్దిగా రోస్ట్ చేయడం లేదంటే, చక్కటి నాణ్యత కలిగిన గోల్డ్రాప్‌ంటి నూనెలో వేయించి తింటే మరింత రుచిగా ఉంటుందని గోల్డ్ డ్రాప్ సేల్స్ అండ్ మార్కె టింగ్ డైరెక్టర్ మితేష్ లోహియా అన్నారు. ఆయన మా ఉంచవచ్చన్నారు. ట్లాడుతూ.... ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా ఫుడీస్, హోమ్ చెఫ్లు తమ అభిమాన ఫుడ్స్కు ఓటు వేయ డంతో అవి ఆ సంవత్సరపు అభివృద్ధి చెందే ధోరణులగా మారుతుంటాయన్నారు. భారతదేశంలో 2023 సంవత్సరపు ఫుడ్ ట్రెండ్స్‌లో వైవిధ్యమైనది చీజ్ అన్నారు. ఇది విభిన్నరూపాలు, రుచులలో లభిస్తుంద న్నారు. దీనిని కూరగాయలు, లేదంటే రోటీ, పుల్కాపై కూడా టాపింగ్ చేసుకోవచ్చన్నారు. ఇంకా వైవిధ్యత చూపాలనుకుంటే నాచోస్, చిప్స్, పాప్కార్న్, కాక్రాస్, స్పగెట్టిపై కూడా ఒకవేళ స్పగెట్టితో కలిపి తీసుకుంటే వేయించిన వెల్లుల్లి, నలగ్గొట్టిన మిరియాలు మరువొద్దన్నారు. అంతర్జాతీయ ధోరణి అయిన ఫాండ్యూ లాంటివి తెలంగాణాలో కూడా కనబ డుతున్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా తృణధాన్యాల సంవత్సరంగా 2023ను జరుపుతున్నారన్నారు. తెలం గాణాలో తృణధాన్యాలను సూపర్‌ఫుడ్‌గా చెబుతుం టార న్నారు. ఈ మిల్లెట్స్ను ఉప్మా, దోశల రూపంలో బ్రేక్ఫాస్ట్గా తినడంతో పాటుగా లంచ్, డిన్నర్లో రైస్కు ప్రత్యామ్నాయంగా తీసుకోవచ్చన్నారు. ఖీర్, లడ్డూ తరహా రుచులనూ ఆస్వాదించవచ్చన్నారు. ఫుడ్ అంటేనే ప్రయోగాలు చేయడమన్నారు. ప్రతి సంవత్స రం విభిన్నమైన ధోరణులు ఈ ఫుడ్లో కనిపిస్తాయన్నారు. తెలంగాణాలో మనం ప్రత్యేకంగా ఈ వంట కాలను రూపొందించడం వల్లనే అంతర్జాతీయంగా వాటి ఖ్యాతి లభించిందన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్-2023ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-హైదరాబాద్

అన్ని విభాగల అధికారులు సమన్వయతో పని చేసి స్వచ్ఛ సర్వేక్షన్-2023 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ సామ్రాట్ అశోక్ ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్-2023 కార్యక్రమంపై సోమవారం చాంద్రాయణ గుట్ట గ్రేస్ ఫక్షన్ హాల్‌లో పలు విభాగల అధికారులు, స్వచ్ఛ సర్వేక్షన్ ప్రత్యేక సిబ్బందితో అవసగాహనా సద్దస్సు నిర్వహించారు. జీహెచ్ఎంసీకి ఉత్తమ ర్యాంకు సాధించేందుకు తీసుకోవాల్సిన ప్రణాళికలోని ముఖ్యమైన అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో సర్కిల్స్ వారిగా స్వచ్ఛ సర్వేక్షన్‌లను నియమించమన్నారు. ప్రజలు స్థానిక ఓపెన్ పాయింట్లలో చెత్త వేయకుండా ఇంటి వద్దకు వచ్చే ఆటో టిప్పర్ సిబ్బంది కి చెత్త అందించే విధంగా అవగాహన కల్పించలన్నారు. ఆటో, టిప్పర్ సిబ్బంది తడి, పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి ఆటో రెండు కంపార్ట్మెంట్లకు పై కప్పు ఉండేలా చర్యలు తీసుకోవలన్నారు. నాలాలు, చెరువులు, కుంటలో చెత్త వేయకుండా చూడాలన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ, 120 మైక్రాన్ కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లు నిషేధించమన్నారు. రోడ్లపై చెత్త చెదారం లేకుండా పారిశుధ్య విభాగం అధికారులు, సూపర్ వేజర్లు, ఎస్ఎఫ్ఏలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. స్థానిక బస్తీ దవాఖానాలు, అన్నపూర్ణ కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ శైలజ, మలక్‌పేట్, సంతోష్ నగర్, చంద్రాయణగుట్ట, చార్మినార్, ఫలక్‌నుమా, రాజేంద్రనగర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు జయంత్, అలివేలు మంగ తాయారు, రిచాగుప్తా, సూర్య కుమార్, రాజేందర్ రెడ్డి, జగన్, యూసీడీ డీపీఓలు యుగేందర్ రెడ్డి, రత్నమ్మ, భాస్కర్, రాకేష్, రాధా రాణి, ఏఎం హెచ్ఓలు డాక్టర్ ఇర్షాద్, ఆంజనేయులు, సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ డీఈలు ప్రశాంత్, శ్రీనివాస్, సానిటరీ సూపర్ వైజర్లు, సానిటరీ జవాన్లు, యూ డీడీ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-అంబర్‌పేట

ఎమ్మెల్యే సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు సంతోష్ అన్నారు. సోమవారం గోల్నాక డివిజన్‌లోని శాంతినగర్, లంకబాగ్ అంబర్‌పేట డివిజన్‌లోని ముఖరం హోటల్ లైన్‌లో ఉన్న చేతి పంపులు పాడైపోయి ఇబ్బందులు పడుతున్నామని అక్కడి కాలనీ పెద్దలు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సొంత ఖర్చుతో మూడు ప్రాంతాల్లోని చేతి పంపులను బాగు చేయించారు. అడిగిన వెంటనే స్పందించి చేతి పంపు మరమ్మత్తు పనులు చేయించిన ఎమ్మెల్యేకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంక బస్తీ ప్రెసిడెంట్ రాజు, నాయకులు ప్రభాకర్, దేవేందర్, చారి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే ప్రహరీ గోడ నిర్మాణం



నవతెలంగాణ-అంబర్‌పేట

త్వరలోనే ప్రహరీ గోడ పనుల నిర్మాణం పూర్తి చేస్తామని హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ అన్నారు. సోమవారం హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్‌గౌడ్ మున్సిపల్ జలమండలి అధికారులతో కలిసి డివిజన్లోని దత్త నగర్, ఆదర్శ బస్తీతోపాటు పలు ప్రాంతాల మీదగా నిర్వహించబడుతున్న ప్రహరీ గోడను సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీవాసులు డ్రయినేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని తెలుసుకుని అధికారులను పిలిచి వారికి ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జలమండలి టీఎంసీ సన్యాసిరావు మేనేజర్ మహేందర్‌రెడ్డి, జి.రామన్‌గౌడ, నర్సింగ్‌గౌడ్, మహేష్, మల్లేష్, జాకీ, సాదిక్, జైస్వాల్, రణధీర్, అఖిల్ అహ్మద్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని భూమి రెడ్డి కాలనీలో నూతనంగా చేపడుతున్న సాయిబాబా ఆలయ నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధిలో ఎల్లవేళలా ముందు ఉంటానని పేర్కొన్నారు. సాయిబాబా ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకల్లో మేయర్

నవతెలంగాణ-దుండిగల్



కుతుబుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో కొలన్ రాఘవరెడ్డి ఫంక్షన్ హాల్ లో సోమవారం మహిళా దినోత్సవం సందర్భంగా ఆకృతి ఫౌండేషన్ నిజాంపేట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారనీ, మహిళా అభ్యుదయానికి మహిళా బంధు సీఎం కేసిఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని తెలియజేస్తూ మరోమారు మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరి వెంగయ్య చౌదరి , సురేష్ రెడ్డి , గాజుల సుజాత పాల్గొన్నారు.

ప్రజా దీవెన ఉన్నంత వరకు బీఆర్ఎస్‌ను ఓడించలేరు

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి



కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి డివిజన్ శేషాద్రినగర్ కమ్యూనిటీ హాల్‌లో బూత్ కమిటీ విస్తత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూకట్‌పల్లిలోని 22 బూత్‌లకు 200మంది బూత్ కన్వీనర్‌లుగా ఎన్నుకున్నట్టు తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో 5500 మంది బూత్ కన్వీనర్‌లుగా ఒక్క బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే పని చేస్తున్నారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూకట్‌పల్లి నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందనీ, ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు బ్రిడ్జిలు, అండర్ పాస్‌లను నిర్మించామనీ, ఇంటింటికీ మంచి నీరు అందిస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్టు తెలిపారు. వృధాప్య వితంతు, వికలాంగ పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా క్షేమం కోసం పని చేస్తుంటే బీజేపీ నాయకులు ప్రజలకు అన్ని ఇస్తాం అని వస్తున్నారు, కానీ ఇప్పటి వరకు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ.2వేల పింఛన్, కల్యాణ లక్ష్మి ఇస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రతి వస్తువు మీద జీఎస్‌టి విధిస్తూ సామాన్య ప్రజలకు బతుకు భారం చేస్తున్నారు తప్ప ప్రజా క్షేమం గురించి బీజేపీ ఆలోచించడం లేదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ సారథ్యంలో తాము చేసిన అభివృద్ధిని చూసి తమ సర్వేల్లో బీఆర్ ఎస్ గెలుపు ఖాయమనీ, ఇతర పార్టీలు చాలా దూరంలో ఉన్నాయని తెలిపారు.ఒక్క హీరోయిన్ కాదు 100 మంది హీరోయిన్లతో ప్రచారం చేసుకున్నా తమను బూతులు తిట్టినా, తాము చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు తమ పక్షానే ఉంటారని తెలిపారు. కూకట్ పల్లిలోని 500 ఏండ్ల గౌని కమాన్‌ను బీజేపీ నాయకులు కబ్జా చేశారన్నారు. కమాన్ బీజేపీ సొంతమా అంటూ విమర్శిస్తూ, కూకట్‌పల్లి నల్ల చెరువు చుట్టూ పార్క్ అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామనీ, ,కానీ నల్ల చెరువు చుట్టూ స్థలాలు, కాజకుంట చెరువు స్థలాలు కబ్జా చేస్తూ మీరున్నరన్నారు. కబ్జాలు తాము చేయలేదని, కబ్జా చేసేది మీరు మరేవర్నో తీసుకొచ్చి ఇష్టానికి మాట్లాడేది మీరే అని తెలిపారు. అబద్ధాలు చెప్పి తిరుగుతున్న బీజేపీ నాయకులక బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే పాదయాత్ర



నవతెలంగాణ-కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల ఆల్విన్ కాలనీ ఫేస్1,ఈస్ట్ సాయి నగర్, వెస్ట్ సాయి నగర్ ,రాఘవేంద్ర కాలనీ, తులసి నగర్, శ్రీ తులసి నగర్, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, ఆదిత్యనగర్, చక్రధర్ నగర్, కాకతీయ నగర్, ధరణి నగర్, ఉజ్జయిని మహంకాళి నగర్, త్యాగరాజు కాలనీ, పాపమ్మ బస్తీ కాలనీల్లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల పై, ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి , కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పాదయాత్ర చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతామ, అసంపూర్తి గా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామనీ, కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ,సమస్యలను పరిగణలోకి తీసుకోని ,వారి విజ్ఞప్తి మేరకు కాలనీలలో స్వయంగా ఇంటిటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని సత్వర పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని త్వరగా సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. డివిజన్‌లోని వివిధ కాలనీలు, బస్తీల్లో పాదయాత్ర చేపట్టడం జరిగిందనీ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామనీ, సంతులిత, సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. కాలనీల్లో క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అక్కడికక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించారు. కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని, ముఖ్యంగా డ్రయినేజీ, మంచి నీరు, రోడ్లు, వీధి దీపాలు, ఎలక్ట్రికల్ సంబంధిత సమస్యలను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చినట్టు తెలిపారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. డ్రైనేజీ, రోడ్లు, మంచి నీరు,విద్యుత్ దీపాలు వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మా రెడ్డి, దొడ్ల రామకష్ణ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెబెర్లు, ఏరియా కమిటీ ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీల వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భారతీయ మెడికోలకు సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నియో-జెడ్ఎస్ఎం యూనివర్సిటీలో చదువుతున్న, ఉక్రెయిన్-రష్యా యుద్ధం వల్ల తిరిగి వచ్చిన భారతీయ మెడికోలందరూ నేడు పట్టభద్రులయ్యారు. వీరిలో, 72 మంది విద్యార్థులు ఎన్ఎంసి రిజిస్ట్రేషన్ కోసం ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఎగ్జామినేషన్ స్క్రీనింగ్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఇది వారి మొదటి ప్రయత్నంలో దాదాపు 70శాతం విజయ రేటు. ఇది భారతదేశంలో కఠినమైన మెడికల్ లైసెన్సింగ్ పరీక్ష. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో నిర్వహించిన 2022 గ్రాడ్యుయేషన్, సక్సెస్ మీట్ లో ఎఫ్ఎంజీఈలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉత్తీర్ణులైన విద్యార్థులందరినీ ఘనంగా సన్మానించారు. ఉక్రెయిన్ యుద్ధం సమయంలో ప్రధాని మోడీ చేపట్టిన ఆపరేషన్ గంగా వల్ల చాలా మంది భారతీయ మెడికోలు ప్రాణ రక్షణ కోసం తమ వైద్య విద్య సమయంలో స్వదేశానికి రావాల్సి వచ్చింది. ఏదేమైనా, ఎన్ఎంసి సడలింపుపై, జపోరిజ్జియా స్టేట్ మెడికల్ యూనివర్శిటీ (జెడ్ఎస్ఎంయూ)లోని ఎన్ఈఓ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎన్ఈఓ) చివరి సంవత్సరం మెడికోల ఉమ్మడి కృషితో డిగ్రీలను పూర్తి చేయగలిగారు. అదే సమయంలో 70శాతం మంది వారి మొదటి ప్రయత్నంలోనే ఎఫ్ఎంజిఇ (స్క్రీనింగ్ టెస్ట్) లో ఉత్తీర్ణులయ్యారు. వారి విద్యా ప్రయాణంలో కొవిడ్ -19 యుద్ధ సంక్షోభం వంటి అపారమైన సవాళ్లను ఎదుర్కొన్న ఈ మెడికోల కృషి, అంకితభావానికి ప్రశంసా సంకేతంగా ఈ విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జి.కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి పట్టభద్రులైన విద్యార్థులకు డిగ్రీలు, ఎఫ్ ఎమ్ జిఇ పాస్ పై బంగారు పతకాలు, కొవిడ్ వారియర్ అండ్ ఎవాక్యుయేషన్ బ్రేవరీ అవార్డుల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేశ్వరరెడ్డి, పి.విజయబాబు, దివ్య రాజ్‌రెడ్డి, డాక్టర్ రాజ్ పాల్గొన్నారు.

ఆయా కాలనీల్లో ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-కుత్బులపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని హరిజన్ బస్తీ, గార్డెన్ బస్తీ, కుత్బుల్లాపూర్ గ్రామం, ప్రశాంత్ నగర్, భోళే శంకర్ నగర్ , భూమి రెడ్డి కాలనీలలో ప్రగతి యాత్రలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించారు. ఈ మేరకు గ్రామస్తులు, బస్తీ వాసులు, కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులతో కలిసి ఎమ్మెల్యే పాదయాత్ర చేస్తూ అభివృద్ధి చేసిన రోడ్లను పరిశీలించారు. అనంతరం మిగిలిన ఉన్న సమస్యలు తెలుసుకున్నారు. వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ బల్వంత్ రెడ్డి, నర్సింహ రెడ్డి, పెద్ది మల్లేష్, మురళి గౌడ్, నరహరి గౌడ్, నాగేష్ , వీరారెడ్డి, లింగంగౌడ్, లక్ష్మణ్ చారి, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, జి.బలరాం, యాదగిరి, శ్రీనివాస్, స్వామి, గడ్డం శ్రీను పాల్గొన్నారు.

హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహణ

నవతెలంగాణ-బాలానగర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో కొంపల్లి మునిసిపల్ కౌన్సిలర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్న శివారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. యాత్రలో భాగంగా నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ కొంపల్లి సెంట్రల్ పార్క్ నుండి ప్రారంభమై కొంపల్లిలోని పలు కాలనీ వాసులతో యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా జ్యోత్స్న శివారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు. రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రజలకు వివరించారు. దరఖాస్తు చేసుకున్న అనేకమంది వృద్ధులకు ఆసరా పింఛన్లు అందడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర రూ.50 రూపాయలు పెంచిందనీ, దీంతో రూ.1200లకు చేరిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు గ్యాస్ ధర కేవలం రూ.450 లు ఉండేదని అన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ రెండు ఒకే తాటిపై ఉన్నాయన్నారు. కొంపల్లి మునిసిపల్ కార్యాలయంలో అధిక నల్లా బిల్లులను తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు. ఒక్కసారి క పార్టీకి అవకాశం ఇవ్వాలని జ్యోత్స్న శివారెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విద్యా ప్రశాంత్ గౌడ్, మునిసిపల్ కౌన్సిలర్ సరిత శివకుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరి ప్రశాంత్ గౌడ్, కందాడి సుదర్శన్ రెడ్డి, ఆదిరెడ్డి సురేందర్ రెడ్డి, షేక్ ఇబ్రహీం, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎర్రోళ్ల కష్ణ, బి. శివ కుమార్, ఎ.గోపాల్ రెడ్డి, అంజి ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ కావలి గోపాల్, జయభేరి గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, పోశెట్టి నగేష్, దొడ్ల శ్రీనివాస్, కావలి శివ, శ్రీనివాస్ గౌడ్, ఎన్ఎస్ యుఐ నేత గొల్ల జాన్, రాకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలి



నవతెలంగాణ-కూకట్ పల్లి/బాలానగర్/కేపీహెచ్‌బీ

అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి పురస్కరించుకుని క్షత్రియ యువజన సంఘం అధ్వర్యంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో పెన్నులు, ప్యాడ్‌లు, కంపాస్ బాక్స్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల్ని ప్రోత్సహిస్తూ ఈ విధంగా వారికి కిట్లను అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్షత్రియ యువజన సంఘం సభ్యులు, వెనుక ఉండి ప్రోత్సహిస్తున్న శ్యామల రాజును అభినందించారు. నియోజకవర్గంలోని విద్యార్థులకు తాను హామీ ఇచ్చినట్టుగా పదవ తరగతిలోని 10/10 సాధించిన విద్యార్థులకు తన సొంత నిధులతో ఐ ప్యాడ్ లను అందిస్తానని తెలుపుతూ. తల్లితండ్రులు తమ పై పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని విద్యార్థులకు సూచించారు. అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారికి ఎదురు నిలబడి ప్రాణ త్యాగం చేసిన గొప్ప మహనీయుడనీ, అతి చిన్న వయసులో దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుడనీ, ఇలాంటి వారి గొప్ప చరిత్ర తెలుసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఎంఈఓ ఆంజనేయులు, క్షత్రియ యువజన సంఘం సభ్యులు శ్యామల రాజు, డిఎస్ రాజు, వరహాల రాజు, సుధీర్ వర్మ, వర్మ, రాము, భీమరాజు, కృష్ణంరాజు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకలపై సమీక్ష

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై సోమవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ మమత పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాలు సర్కిల్, జోనల్ కార్యాలయాలలో నిర్వహించాలన్నారు. 9వ తేదీన ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళల ఆరోగ్యం, భద్రతపై అవగాహన కార్యక్రమాలతో పాటు మహిళా ఉద్యోగులు, శానిటేషన్ కార్యక్రమాలు, టీఎల్ ఎఫ్, ఎస్ఎల్ ఆర్, ఎస్హెచ్జీ మహిళా గ్రూపులకు కార్యక్రమాలు, జెండర్ కమిటీలు, న్యూట్రిషన్ కమిటీల పునరుద్దరణ, 10వ తేదిన ఆరోగ్యం, పోషకాహర కమిటీలు, 11న సర్కిల్ స్థాయిలో, జోనల్ స్థాయిలో మహిళా సాధికారతపై అవగాహన, ఎస్హెచ్జీ ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయం, 12న ఎస్హెచ్జీ ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయం,అన్ని మహిళా వసతి గహాలలో పండ్లు, స్వీట్లు పంపిణీ, 13న బ్యాంక్ లింకేజ్ పరోగ్ రామ్, 14నక్రీడా కార్యక్రమం, 15న సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని సర్కిళ్ళ ఉప కమిషనర్లు, పీఓలకు ఆయా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ట్రెడ్ లైసెన్స్ ఫీజు టార్గెట్ ప్రకారం వసూళ్ళ చేయాలన్నారు. సర్కిల్ వారిగా సమీక్షా నిర్వహించి కమిషనర్ నిర్ణయించిన టార్గెట్ ప్రకారం వసూళ్ళు చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ మొదటి వారంలో ఆస్తి పన్ను వసూళ్ళపై సమీక్షా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డిసిలు రవీకుమార్, రవీందర్ కుమార్, మంగతాయారు, ప్రశాంతి, నాగవేణి, సహయ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, పీఓలు, ఎఎంఓహెచ్లు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను దశలవారీగా పూర్తి చేయిస్తా



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశల వారీగా పూర్తి చేస్తానని కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ రోడ్ నెంబర్ 2లో ఏడేండ్లుగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డును కార్పొరేటర్ సహకారంతో నిర్మించినట్టు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. దీంతో బస్తీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్‌లో ప్రజల సహకారంతో మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తున్నామన్నారు. బస్తీలు, కాలనీల్లో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు కొలుకుల జైహింద్, కాలనీవాసులు పల్ల వెంకట్ రెడ్డి, భిక్షపతి చారి, మురళి నేత, గణేష్ చంద్రశేఖర్, ప్రభాకర్, మనోజ్, యాదగిరి, నాని, తదితరులు పాల్గొన్నారు.

ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రోగ్రాంను ఆరంభించిన శాంసంగ్

నవతెలంగాణ - హైదరాబాద్

కర్నూలులో ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్, తయారీలో (ఐఐఐటీ-డీఎం) శాంసంగ్ ఇండియా అంతర్జాతీయ పౌరసత్వ కార్యక్రమం శాంసంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ ను ఆరంభించింది. మోహన్ రావు గోలి, చీఫ్ టెక్నాలజీ అధికారి, ఎస్ఆర్ఎస్ఐ-బీ, ప్రొఫెసర్. హెచ్.ఏ.రంగనాథ్, ఛైర్మన్, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్, ఐఐటీ-డీఎం కర్నూలు, శాంసంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ ను ఐఐఐటీ-డీఎం కర్నూలులో ప్రారంభించారు. ఇతర ప్రముఖ అతిథుల్లో ప్రొఫెసర్ డి.వి.ఎల్.ఎన్ సోమయాజులు, డైరక్టర్, ఐఐటీడీఎం, కర్నూలు, సంజీవ్ ప్రసాద్ హెడ్-హెచ్ఆర్, శ్రీమాను ప్రసాద్, హెడ్, టెక్ స్ట్రాటజీ, ఎస్ఆర్ఎస్ఐ-బీలు భాగంగా ఉన్నారు. శాంసంగ్ ఆర్ అండ్ డి ఇన్ స్టిట్యూట్ బెంగళూరు చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మోహన్ రావు గోలి మాట్లాడుతూ... శాంసంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ లక్ష్యం ఏమంటే యువతకు సాధికారత కల్పించడం, భవిష్య టెక్ డొమైన్స్లో వారి కోసం అవకాశాలు కల్పించడం, తదుపరి భారతదేశపు అభివృద్ధి గాథను పెంచడమన్నారు. ఐఐఐటీడీఎంలో శాంసంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ ఆరంభించడం గురించి తాము ఎంతో ఉత్సాహంగా ఉన్నామన్నారు. కర్నూలు ఐఐఐటీ డీఎం డైరెక్టర్ డీవీఎల్ఎన్ సోమయాజులు మాట్లాడుతూ... ఐఐఐటీ -డీఎంలో, ఎంతో అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను తమ విద్యార్థులకు కేటాయించడానికి పరిశ్రమతో సహకరించడానికి, ప్రస్తుతమున్న పోకడలు తెలుసుకోవడానికి తాము ఎల్లప్పుడూ ఎదురుచూస్తామన్నారు. శాంసంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ ను ఏర్పాటు చేయడానికి శాంసంగ్ వంటి పరిశ్రమ నాయకులతో సహకరించడం వలన తమ విద్యార్థులను పరిశ్రమకు సిద్ధం చేయడంలో సహాయపడుతుందన్నారు.

భారతదేశపు అగ్రగామి ఫిన్‌టెక్‌గా లెండింగ్ కార్ట్

నవతెలంగాణ - హైదరాబాద్

2014లో హర్షవర్ధన్ లూనియా ఏర్పాటు చేసిన లెండింగ్ కార్ట్ గ్రూప్ చిన్న, మధ్యతరహా సంస్థలకు మూలధనాన్ని సమకూర్చే (వర్కింగ్ క్యాపిటల్) విభాగంలో భారతదేశపు అగ్రగామి ఫిన్‌టెక్‌గా ఉంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇది అహ్మదాబాద్, బెంగళూరు, ముంబై, గురుగ్రామ్‌లతో పాటు దేశ వ్యాప్తంగా విస్తరించి, భారత దేశంలోని అన్ని ప్రాంతాలలో సేవలు అందిస్తోంది. సాంకేతికత, ప్రత్యామ్నాయ డేటా-ఫస్ట్ విధానాలను ఉపయోగించి దేశవ్యాప్తంగా ఉన్న చిన్న, మధ్యతరహా సంస్థలకు రుణాలను అందుబాటులో ఉంచడమే తమ లక్ష్యమన్నారు. పలు సంవత్సరాలుగా తాము బిగ్ డేటా విశ్లేషణ, మిషన్ లెర్నింగ్ అల్గారిథమ్‌ల ధారంగా సాంకేతిక పరికరాలను ఉపయోగించి యాజమాన్య హక్కుల కలిగిన ప్లాట్‌ఫారాలను నిర్మించామన్నారు. పంపిణీ, ఆరిజి నెషన్, పూచీకత్తు, ఎంగేజ్ మెంట్, సేకరణలు వంటి ఎంఎస్ఎం ఈ ఫైనాన్సింగ్‌కు ప్రాథమిక నిర్మాణ అడ్డంకులను పరిష్కరిస్తున్నామన్నారు. తాము 2016లో దేశంలోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాలలోని చిన్న వ్యాపార యజమానుల కు రుణాలు అందించడాన్ని ప్రారంభించామ న్నారు. తాము సుమారు 42 పిన్ కోడ్లను కవర్ చేస్తూ, 700 ఎంఎస్ఎంఈలకు సేవలు అందించామన్నారు. ఏళ్ల తరబడి అంకితభావం, కృషితో తాము తమ అద్భుతమైన ప్రయాణాన్ని కొనసాగిస్తూ తమ లక్ష్యం వైపు కొనసాగుతున్నామన్నారు. అలాగే 2023 నాటికి తాము 12 వేల కన్నా ఎక్కువ పిన్ కోడ్‌లను, 4000 ప్లస్ పట్టణాలు, నగరాలను కవర్ చేస్తూ దేశంలోనే అతిపెద్ద భౌగోళిక పాదముద్రను కలిగి ఉన్నామన్నారు. తమ మొదటి రూ.1000 కోట్ల రుణాల వితరణకు 3 ఏళ్ల పట్టిందన్నారు. తర్వాత 1 ఏడాది నుంచి తాము ప్రతి త్రైమాసికానికి రూ.1000 కోట్ల రుణాలను వితరణ చేస్తున్నామన్నారు. తాము చిన్న మధ్యతరహా రంగంలోని 25 ప్లస్ రంగాలు, 100 ఉపవిభాగాలకు చెందిన దుస్తులు, గృహోపకరణాలు, వస్త్రాలు ఆటోమొబైల్స్, కంప్యూటర్లు, అనుబంధ ఉత్పత్తులు, భవన నిర్మాణ సామగ్రి, లాజిస్టిక్స్, ఫార్మా, మెడికల్ తదితర పరిశ్రమలకు రుణాలు మంజూరు చేశామన్నారు. తాము వీటన్నింటినీ ఒక భౌతిక శాఖ లేదా వినియోగదారునితో ఒక సమావేశం కూడాల లేకుండా డిజిటల్గా సాధించామ న్నారు. విని యోగదారునిపై తమకున్న నమ్మకమే దేశంలోని ప్రముఖ ఫిన్టిక్లలో ఒకటి గా మారడంలో తమకు సహాయప డిందన్నారు. ఫిన్టిక్ విభాగంలో లెండింగ్ కార్ట్ 2022లో ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ బెస్ట్ బ్యాంక్స్ అవార్డులను కేంద్ర ఆర్థికశాఖా మంత్రి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా అందుకుందన్నారు. కార్పొరేట్ గవర్నెన్స్, పెట్టుబడిదారుల సంబంధాలపై తీవ్ర శ్రద్ధ కనబరుస్తూ, పెద్ద స్థాయి ప్రపంచ పోర్ట్‌ఫోలియో కంపెనీలను నిర్వహించడంలో అనుభవం ఉన్న వంశపారంపర్య దీర్ఘకా లిక వ్యూహాత్మక పెట్టుబడిదారుల మద్దతు ఉందన్నారు. బీ2సీ ఆఫ దారుల మద్దతు ఉందన్నారు. బీటసీ ఆఫ్ రింగ్ - పూచీకత్తు- రహిత వ్యాపార రుణాలు, బీ2బీ ఆఫర్ డిజిటల్ ప్లాట్ఫారమ్లు - జాతీయం చేయబడిన లాభదాయ కతను వాటితో సహా తమకు 20 మంది కీలకమైన పాత్రను పోషిస్తోందన్నారు. భాగస్వాము లు ఉన్నారన్నారు. కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తదితర బ్యాంకులు, ఇతర నాన్ బ్యాకింగ్ ఫైనాన్స్ సంస్థలు ఉన్నాయన్నారు. లెండింగ్ కార్ట్ కలెక్ 10 అనేది పాన్ ఇండియా కలెక్షన్స్, సాఫ్ట్వేర్, ఫీల్డ్ సర్వీసెస్, ఎస్ఎంఎస్, ఇ-మెయిల్, వాయిస్ బాట్లు, చాట్ బాట్లు, వాట్సాప్ వంటి వివిధ ఛానెళ్ల ద్వారా 100శాతం డిజిటల్ కమ్యూ నికేషన్ సామర్థ్యాలతో - కలెక్ 10 ఈ రంగంలో వినియోగదారులకు అందు బాటులో ఉన్న అత్యుత్తమ సంస్థలలో ఒక ఉందన్నారు వినియోగదారులకు వారి లోన్ అప్డేట్ గురించి నిరంతరం తెలియజేస్తూ, వారికి అవగాహన కల్పిస్తుందన్నారు. తెలంగా కార్ట్ ణలో పంపిణీ చేసిన రుణాల సంఖ్య-13,971. వినియోగదారుల సంఖ్య-11.585. హైదరా బాద్‌లో పంపిణీ చేసిన రుణాల సంఖ్య-8,815. హైదరాబాద్లో వినియోగదారుల సంఖ్య-7,465గా ఉందని తెలిపారు.

మహిళా దినోత్సవ వేడుకలకు రండి

నవతెలంగాణ-దుండిగల్



దుండిగల్ మునిసిపల్ పరిధి గండిమైసమ్మలోని మునిసిపల్ కార్యాలయంలో సోమవారం దుండిగల్ చైర్‌పర్సన్ శంభీపుర్ క్రిష్ణవేణి క్రిష్ణని మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 8వ తేదీన మహిళ దినోత్సవ సందర్భంగా బౌరంపేట యస్.బి.ఐ. కాలనీలో నిర్వహించబోయే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవ్వలని ఆహ్వాన పత్రికను వారికి అందజేసిన కాలనీ సభ్యులు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు ఉజ్వల, రాధ, రమణమ్మ, సుగుణ, సరోజినీ, తదితరులు పాల్గొన్నారు.



కనీస వేతనాలను సవరించండి

వెంటనే జీవోలు విడుదల చేయాలి

- ఐదు ఫైనల్ నోటిఫికేషన్లనూ గెజిట్ చేయాల్సిందే
- కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలి
- వలస కార్మికులకు రక్షణ కల్పించాలి
- కార్మికశాఖ కార్యాలయం ఎదుట సీఐటీయూ ధర్నాలో వక్తలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని 75 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో వేతనాలను సవరించాలనీ, ఫైనల్ చేసిన ఐదు నోటిఫికేషన్లను వెంటనే గెజిట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కనీస వేతనాల సలహా మండలి సభ్యులు భూపాల్ డిమాండ్ చేశారు. వలస కార్మికులకు కనీస రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని విజ్ఞప్తిచేశారు. వారానికి ఐదు రోజుల పనిని అమలు చేయాలని విన్నవించారు. కనీస వేతనాలను సవరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ లోని కార్మిక శాఖ కార్యాలయం(అంజయ్య భవన్) ఎదుట భారీ ధర్నా నిర్వహించారు.వందలాది మంది కార్మికులు ధర్నాకు తరలొచ్చారు. ఈ ధర్నాకు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లిఖార్జున్ అధ్యక్షత వహించగా...రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జయలక్ష్మి, కార్యదర్శులు జె.వెంకటేశ్, బి.మధు, బి.ముత్యంరావు, ఎం.వెంకటేశ్, కె.ఈశ్వర్‌రావు, పి. శ్రీకాంత్, కూరపాటి రమేష్, రాష్ట్ర సీనియర్ నాయకులు పి. రాజారావు, నాయకులు జె. కుమార్, ఎం. చంద్రమోహన్, సాయిలు, పి. విష్ణు, జి. శ్రీనివాస్, కె. రాజయ్య, ఎల్లయ్య, చంద్రారెడ్డి, కల్లూరి మల్లేష్, వై. సోమన్న, ఎలక్ట్రిసిటీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ ఇ. గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ..కోర్టులో కేసులుండటం, యాజమాన్యాల అభ్యంతరాల వల్ల కనీస వేతనాల సవరణలో జాప్యం జరుగుతున్న మాట వాస్తవమేనన్నారు. వీలైనంత త్వరలో కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామనీ, సీఐటీయూ వినతిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీనిచ్చారు. అంతకు ముందు ధర్నానుద్దేశించి చుక్కరాములు, భూపాల్ మాట్లాడుతూ..రాష్ట్రంలో కనీస వేతనాలను సవరించకపోవడం వల్ల కోటి మందికి పైగా కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 నుంచి ఇప్పటివరకు రెండుసార్లు కనీస వేతనాల సలహా మండలి ఏర్పాటు చేసి కార్మిక శాఖ ద్వారా ప్రతిపాదనలు తెప్పించుకొని పెండింగ్‌లో పెట్టడం దారుణమన్నారు. 1948 కనీస వేతనాల చట్టం ప్రకారం ఐదేండ్లకోసారి వేతనాలు సవరించాలన్నారు. రాష్ట్రంలో 15 ఏండ్ల నుంచి వేతనాలు సవరించలేదన్నారు. చట్ట ప్రకారం ఇప్పటివరకు కనీసం మూడు సార్లు కనీస వేతనాలు సవరించాల్సి ఉండేదన్నారు.

ఈ కాలంలో నిత్యావసర సరుకుల ధరలు, ఇంటి అద్దెలు, ఇతర ఖర్చులు విపరీతంగా పెరిగాయనీ, వాటిని తట్టుకునే పరిస్థితి కార్మికులకు లేదని చెప్పారు. యజమానులు చెల్లించాల్సిన వేతనాలను ప్రభుత్వం నిర్ణయించకపోవడం వల్ల పరిశ్రమల యజమానులు విపరీతంగ లాభాలు పొందారని విమర్శించారు. 2021 జూన్‌లో ఐదు రంగాలకు ఫైనల్ నోటిఫికేషన్లు ఇచ్చారనీ, అన్‌స్కిల్డ్ వర్కర్‌కు మినిమం బేసిక్ రూ.18,019, వీడీఏ రేటు రూ.12 నిర్ణయించారని వివరించారు. ఆపై సెమీస్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్ కార్మికులకు వేతనాలు పెంచినప్పటికీ గెజిట్ చేయకపోవడం వల్ల అమలు కావడట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిపై యాజమాన్య సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తే మీటింగ్ పెట్టి కార్మిక సంఘాలు, యాజమాన్య సంఘాల అభిప్రాయాలు తీసుకున్నారనీ, ఆ సందర్భంగా అన్ని కార్మిక సంఘాలు ముక్త కంఠంతో ప్రభుత్వమిచ్చిన ఐదు ఫైనల్ నోటిఫికేషన్లకు ఎటువంటి మార్పులు చేయకుండా గెజిట్ చేయాలని కోరాయని గుర్తుచేశారు. రాష్ట్రంలోని ప్రతి పరిశ్రమలోనూ దాదాపు 90 శాతం మంది కాంట్రాక్టు కార్మికులే ఉన్నారనీ, అందులోనూ అంతర్‌రాష్ట్ర కార్మికులే ఎక్కువ మంది ఉన్నారని వివరించారు. వారికి కాంట్రాక్ట్ లేబర్ యాక్ట్ గానీ, 1979 అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం గానీ అమలు కావడం లేదని చెప్పారు. వారికి కనీస సౌకర్యాలు, హక్కులు కల్పించకుండా యజమానులు వెట్టిచాకిరి చేయిస్తున్న తీరును వివరించారు. కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, సెలవులు, ఉద్యోగ భద్రత ఇతర ఏ కార్మిక చట్టాలు అమలు కావడం లేదని వాపోయారు. వలస కార్మికుల విషయంలో ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ కొరవడిందని విమర్శించారు. కార్మిక శాఖ అధికారుల ద్వారా అన్ని పరిశ్రమల్లోనూ తనిఖీలు చేసి వలస కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

8న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు సెలవు ఇవ్వాలి

సీఎస్‌కు తెలంగాణ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ లీవ్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కోరింది. సోమవారం ఈ మేరకు హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.వెంకటేశ్, జె.కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జె.కుమారస్వామి, ఉపాధ్యక్షులు పద్మశ్రీ వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు సెలవు ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు ఈ సెలవు వర్తించదనీ, సంబంధిత శాఖాధిపతులు సెలవు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్న లక్షలాది మంది మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు నిరాకరించడం అన్యాయమని వాపోయారు. ప్రపంచంలోని మహిళలందరూ సమానత్వం, సాధికారత కోసం హక్కుల దినాన్ని పాటిస్తున్న సమయాన వారిని భాగస్వాములను చేయకపోవడం భావ్యం కాదన్నారు. రాష్ట్ర తొలి మహిళా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తమ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి సెలవు మంజూరు చేయాలని కోరారు.

ప్రపంచ క్లబ్ చాంపియన్‌షిప్‌కు అహ్మదాబాద్ డిఫెండర్స్

- ప్రైమ్ వాలీబాల్ లీగ్ టైటిల్ కైవసం



కోచి (కేరళ) : అహ్మదాబాద్ డిఫెండర్స్ అదరగొట్టింది. ప్రపంచ మెన్స్ క్లబ్ చాంపియన్‌షిప్స్‌లో పోటీపడనున్న తొలి భారత జట్టుగా రికార్డు సృష్టించింది. ప్రైమ్ వాలీబాల్ లీగ్ రెండో సీజన్ చాంపియన్‌గా నిలిచిన అహ్మదాబాద్ డిఫెండర్స్.. ఈ ఏడాది జరుగనున్న ప్రతిష్టాత్మక వరల్డ్ క్లబ్ చాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు ప్రాతినిథ్యం వహించనుంది. కోచిలో జరిగిన ప్రైమ్ వాలీబాల్ లీగ్ ఫైనల్లో అహ్మదాబాద్ డిఫెండర్స్ 15-7, 15-10, 18-20, 13-15, 15-10తో బెంగళూరు టార్పెడోస్‌పై ఘన విజయం సాధించింది. బెంగళూరు టార్పెడోస్‌కు దూకుడుకు అడ్డుకట్ట వేసి అహ్మదాబాద్‌ను ముందంజలో నిలిపిన అంగముత్తు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. ఇక టైటిల్ పోరు ఆరంభంలో బెంగళూరు టార్పెడోస్ దూకుడుగా కనిపించింది. కానీ అహ్మదాబాద్ పుంజుకునేందుకు పెద్దగా సమయం పట్టలేదు. తొలి రెండు సెట్లను అలవోకగా సొంతం చేసుకున్న అహ్మదాబాద్ డిఫెండర్స్ టైటిల్‌కు చేరువైంది. కీలక మూడో సెట్‌లో బెంగళూరు టార్పెడోస్ సత్తా చాటింది. టైబ్రేకర్‌కు దారితీసిన ఈ సెట్‌లో బెంగళూరు 20-18తో అహ్మదాబాద్‌పై పైచేయి సాధించింది. ఆ తర్వాత సెట్‌ను సైతం 15-13తో కైవసం చేసుకుంది. 2-2తో సమవుజ్జీలుగా నిలిచిన తరుణంలో మ్యాచ్ నిర్ణయాత్మక ఐదో సెట్‌కు దారితీసింది. విజేతను నిర్ణయించే సెట్‌లో ఇరు జట్లు పోటాపోటీగా ఆడాయి. పవర్‌ఫుల్ స్ట్రైక్‌లు, కండ్లుచెదిరే బ్లాక్‌లతో అహ్మదాబాద్ డిఫెండర్స్ ముందంజలోకి దూసుకెళ్లింది. నిర్ణయాత్మక సెట్‌ను 15-10తో గెల్చుకుని.. ప్రైమ్ వాలీబాల్ లీగ్ రెండో సీజన్ చాంపియన్‌గా అవతరించింది. తొలి సీజన్ ఫైనల్లో కోల్‌కత థండర్‌బోల్ట్స్‌కు టైటిల్ చేజార్చుకున్న అహ్మదాబాద్ డిఫెండర్స్.. ఈ ఏడాది పట్టు విడువలేదు. ప్రైమ్ వాలీబాల్ లీగ్ టైటిల్‌తో పాటు వరల్డ్ క్లబ్ చాంపియన్‌షిప్స్‌లో పోటీపడే అవకాశం సైతం సొంతం చేసుకుంది.



ముగిసిన టెన్నిస్ టోర్నమెంట్

- నంద్యాల, మెహర్ ప్రకాశ్, అనిరుధ్‌లకు టైటిల్స్

హైదరాబాద్: నాలుగు రోజుల పాటు హోరాహోరీగా సాగిన 13వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా ముగిసింది. జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన పోటీల్లో నంద్యాల నర్సింహారెడ్డి, నీల్‌కాంత్ జోడీ మెన్స్ డబుల్స్ విభాగంలో చాంపియన్లుగా నిలిచారు. పురుషుల 50 ప్లస్ డబుల్స్‌లో నర్సింహారెడ్డి, నీల్‌కాంత్ టైటిల్ పోరులో కెవిఎస్ మూర్తి, సురేశ్‌లపై 10-8తో ఘన విజయం సాధించారు. మెన్స్ 30 ప్లస్ డబుల్స్‌లో అనిరుధ్, సిద్దార్థ జోడీ 10-5తో విజయ్ ఆనంద్, అఫ్రోజ్‌పై గెలుపొందారు. 40 ప్లస్ డబుల్స్‌లో వినోద్, కిరణ్‌లు.. 60 ప్లస్ డబుల్స్‌లో మెహర్ ప్రకాశ్, పాల్ మనోహర్‌లు.. 70 ప్లస్ డబుల్స్‌లో మదన్‌మోహన్, రాంబాబులు విజేతలుగా నిలిచారు. ఇక సింగిల్స్ విభాగంలో రామ్మోహన్ రావు (70 ప్లస్), మెహర్ ప్రకాశ్ (60 ప్లస్), నీల్‌కాంత్ (50 ప్లస్), వినోద్ శ్రీధర్ (40 ప్లస్), అంకిత్ భార్గవ (30 ప్లస్) టైటిళ్లు ఖాతాలో వేసుకున్నారు. ఏకపక్షంగా సాగిన మహిళల ఓపెన్ సింగిల్స్‌లో సౌమ్య నాయుడుపై 10-0తో జానకి గెలుపొందగా.. మహిళల డబుల్స్‌లో ఉన్నతి, జానకి జోడీ 10-0తో సింధూర, అలేఖ్యలపై విజయం సాధించారు. జెహెచ్ఐసీ ఉపాధ్యక్షురాలు ఆదాల బిందుతో కలిసి కోల రాజ్యలక్ష్మీ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

కంగారూ కెప్టెన్ ఔట్

- చివరి టెస్టుకూ దూరమైన పాట్ కమిన్స్
- అహ్మదాబాద్‌లో సైతం స్మిత్‌కు సారథ్య పగ్గాలు



ముంబయి : బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో విలువైన టెస్టు విజయం నమోదు చేసిన ఉత్సాహంలో ఉన్న ఆస్ట్రేలియాకు ఊహించని ఎదురు దెబ్బ!. రెగ్యులర్ కెప్టెన్, స్టార్ పేసర్ పాట్ కమిన్స్ భారత్ తో చివరి టెస్టుకు సైతం దూరమ య్యాడు. కుటుంబ కారణాల రీత్యా న్యూఢిల్లీ టెస్టు అనం తరం స్వదేశానికి వెళ్లిపోయిన పాట్ కమిన్స్.. ఇండోర్ టెస్టుకు అందుబాటులో లేకుండా పోయాడు. చివరి టెస్టు సమయానికి సైతం కమిన్స్ వచ్చే సూచనలు లేకపోవటంతో.. క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) అధికారికంగా అహ్మదాబాద్ టెస్టుకు కమిన్స్ దూరమయ్యాడని తెలిపింది. టెస్టు సిరీస్ అనంతరం భారత్‌తో ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లో ఆడాల్సి ఉంది. వన్డే సిరీస్ జట్టును సైతం పాట్ కమిన్స్ నడిపించాల్సి ఉంది. కానీ ప్రస్తుతానికి వన్డే సిరీస్‌కు కమిన్స్ అందుబాటులో ఉండేది లేనిది సీఏ వెల్లడించలేదు. దీనిపై మరో వారం రోజుల్లో నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

ఇక స్పిన్ స్వర్గధామ పిచ్‌లపై నాణ్యమైన పేసర్ పాట్ కమిన్స్ సేవలను కోల్పోవటం ఆస్ట్రేలియాకు పెద్ద సమస్య కాబోదు!. నాయకుడిగా పాట్ కమిన్స్ కంగారూ సేనను నడిపించిన తీరు కంటే.. ఇండోర్ టెస్టులో స్టీవ్ స్మిత్ ఆసీస్‌ను ముందుండి నడిపించిన తీరు విమర్శల మెప్పు పొందింది. కమిన్స్ లేకపోవటంతో సారథ్య పగ్గాలు మరోసారి స్టీవ్ స్మిత్ అందుకోనున్నాడు. ఓ టెస్టులో నాయకుడిగా సిరీస్‌లో బోణీ కొట్టిన స్మిత్.. మరో టెస్టులో కెప్టెన్సీ పగ్గాలతో సిరీస్‌ను సమం చేసేందుకు చూస్తున్నాడు. ఇండోర్ టెస్టులో విజయంతో ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌కు ఆస్ట్రేలియా అర్హత సాధించగా.. ఓ విజయం దూరంలో నిలిచిన టీమ్ ఇండియా చివరి టెస్టుకు ముందు ఒత్తిడిలో పడింది.

నవచిత్రం



జాన్వీ కపూర్
ఎన్టీఆర్

ఎట్టకేలకు కుదిరింది

శ్రీదేవి తనయ జాన్వీకపూర్ టాలీవుడ్ ఎంట్రీ గురించి గత కొన్నేళ్ళుగా ఎన్నో వార్తలు వినిపించినప్పటికీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయితే ఎట్టకేలకు ఈ వార్తను నిజం చేస్తూ ఆమె టాలీవుడ్ తెరపై మెరవబోతోంది. అది కూడా ఏకంగా ఎన్టీఆర్‌తో స్క్రీన్ షేర్ చేసుకోనుండటం విశేషం.

ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ 30 రూపొందుతున్న సంగతి తెలిసిందే. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ బ్యానర్స్‌పై కొసరాజు హరికృష్ణ, సుధాకర్ మిక్కిలినేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ మరో అమేజింగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఎన్టీఆర్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. సోమవారం జాన్వీ కపూర్ పుట్టినరోజు. ఈ సందర్భంగా మేకర్స్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్‌ను విడుదల చేశారు. మార్చి నెలలోనే సినిమాను లాంఛనంగా ప్రాంభించి, షూటింగ్‌ని కూడా స్టార్ట్ చేస్తారు. ఏప్రిల్ 5, 2024న ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు.

షూటింగ్‌లో గాయం


అమితాబ్ బచ్చన్

బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ బచ్చన్ గాయపడ్డారు. 'ప్రాజెక్ట్ కె' షూటింగ్‌లో ఆయనకు ఈ ప్రమాదం జరిగింది. ప్రభాస్, దీపికా పదుకొనె జంటగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ సినిమా 'ప్రాజెక్ట్ కె'. ఈ చిత్ర షూటింగ్ హైదరాబాద్‌లో ఏకధాటిగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో అమితాబ్ పాల్గొనగా కొన్ని కీలక యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ సమయంలో ఆయనకు గాయాలయ్యాయి. ఇదే విషయాన్ని ఆయన తన బ్లాగ్‌లో పేర్కొంటూ, 'ప్రాజెక్ట్ కె కోసం యాక్షన్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు కుడివైపు పక్కటెముకలకు దెబ్బ తగిలింది. షూట్ రద్దు చేసుకుని హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్‌లో తగిన చికిత్స తీసుకున్నాను. ఊపిరి తీసుకుంటున్నప్పుడు ఇబ్బందిగా ఉండటంతో వైద్యులు కొన్ని వారాల పాటు విశ్రాంతి తీసుకోమన్నారు. వారి సలహా మేరకు ముంబయిలోని నా జల్సా నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నాను' అని అమితాబ్ అన్నారు.

సర్‌ప్రైజ్ చేసే స్కామ్

'మా చాగంటి ప్రొడక్షన్ బ్యానర్‌లో ఫస్ట్ ప్రాజెక్ట్‌గా వస్తున్న చిత్రం 'సిఎస్ఐ సనాతన్'. ఇదొక అద్భుతమైన థ్రిల్లర్' అని అంటున్నారు నిర్మాత అజయ్ శ్రీనివాస్.


అజయ్ శ్రీనివాస్

ఆది సాయికుమార్, మిషా నారంగ్ జంటగా శివ శంకర్ దేవ్ దర్శకత్వంలో ఆయన నిర్మించిన చిత్రమిది. ఈనెల 10న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 'ఆది సాయికుమార్‌కి ఈ మూవీ చాలా పెద్ద విజయం ఇస్తుంది. అలాగే ఇందులోని ప్రతి పాత్రకూ ప్రాధాన్యం ఉంటుంది. ఇలాంటి సినిమాలకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఎంత ముఖ్యమో అందరికీ తెలుసు. మ్యూజిక్ డైరెక్టర్ అనీష్ సోలోమాన్ ఇచ్చిన ఆర్‌ఆర్ ఖచ్చితంగా థియేటర్స్‌లో మోగిపోతుందని చెప్పగలను. టైటిల్ సాంగ్ నెక్ట్స్ లెవల్లో ఉంటుంది. మా డి.వో.పి శేఖర్ ది బెస్ట్ సినిమాటోగ్రఫీ అందించాడు. దర్శకుడు శివశంకర్ దేవ్ అద్భుతంగా తెరకెక్కించారు. ట్రైలర్ చూసిన తర్వాత అందరూ చాలా బావుందని, థ్రిల్లింగ్‌గా ఉందని ప్రశంసలు కురిపించడంతో సినిమాపై మరింత నమ్మకం పెరిగింది. ఒక కంపెనీ సిఇవో మర్డర్ మిస్టరీ ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఇంటర్వెల్ బ్యాంగ్ ఈ మధ్య కాలంలో ఎప్పుడూ చూడనంత సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది. అలాగే ప్రస్తుతం ఇండియాలో చాలామందిని సర్‌ప్రైజ్ చేసిన ఓ పెద్ద స్కామ్‌కు సంబంధించిన ఇష్యూ ఉంటుంది. ఈ ఇష్యూతో ప్రతి ప్రేక్షకుడూ కనెక్ట్ అవుతాడు. ఈ సినిమాకి సీక్వెల్‌ని కూడా ప్లాన్ చేసుకున్నాం. 'వేదాంత్' అనే టైటిల్‌తో మరో సినిమా చేస్తున్నాం' అని తెలిపారు.

ఇండియన్ వరల్డ్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సూరీడు



ఓ సామాన్యుడి జీవితంలో జరిగిన పలు ఆసక్తికర సంఘటనల ఆధారంగా రూపొందిన చిత్రం 'సూరీడు'. ప్రయోగాత్మక చిత్రాల దర్శకుడు డా॥పి.సి.ఆదిత్య దర్శకత్వంలో మహాబోధి క్రియేషన్స్ పతాకంపై భూతం విమల నిర్మించారు. ఈ చిత్రాన్ని ఇండియన్ వరల్డ్ ఫిల్మ్ ఫెస్టివల్ -2023కి ప్రదర్శన నిమిత్తం ఎంపిక చేశారు. ప్రముఖ రచయిత భూతం ముత్యాలు ప్రత్యేక పాత్రలో నటించిన ఈ చిత్రంలో శివాజీరాజా, లక్ష్మీరాజ్, ఆచార్య కృష్ణ, స్వప్న, సుష్మ నైనిక, మాస్టర్ చరణ్ తదితరులు ఇతర పాత్రలను పోషించారు. ఈనెల 19వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు హైదరాబాద్‌లోని అశోక్ హోటల్‌లో ఈ ఫెస్టివల్‌కి ఎంపికైన చిత్రాలను ప్రదర్శిస్తారు. అనంతరం విజేతలను ప్రకటించనున్నారు. తొలి ప్రయత్నంలోనే మా 'సూరీడు' చిత్రం ప్రదర్శనకు ఎంపిక అవ్వడం అదృష్టంగా భావిస్తున్నామని నిర్మాత బి.విమల ఆనందం వ్యక్తం చేయగా, తాను రాసిన కథ 'సూరీడు'గా ప్రదర్శితమవ్వడం తనలోని రచయితకి ఎంతో ప్రోత్సాహం దొరికిందని రచయిత భూతం ముత్యాల చెప్పారు. ఈ చిత్రాన్ని ఇండియన్ వరల్డ్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శిస్తున్నందుకు దర్శకుడు పి.సి.ఆదిత్య సంతోషం వ్యక్తం చేశారు.

యూనిక్ పాయింట్‌తో శర్వా 35వ చిత్రం


శర్వానంద్

'ఒకే ఒక జీవితం' తర్వాత శర్వానంద్ ఓ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇది ఆయన నటిస్తున్న 35వ చిత్రం కావడం విశేషం. ఒక యూనిక్ పాయింట్‌తో ఫ్యూచరిస్టిక్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని శ్రీరామ్ ఆదిత్య స్టైలిష్ సిల్వర్ స్క్రీన్‌పై ప్రజెంట్ చేయబోతున్నారు. అలాగే బెస్ట్ లుక్‌లో శర్వానంద్‌ను చూపించేందుకు ప్రయత్నమూ చేస్తున్నారు. సోమవారం శర్వానంద్ బర్త్ సందర్భంగా న్యూస్ పేపర్ యాడ్‌లా రూపొందించబడిన పోస్టర్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో శర్వా ఫంకీ, స్లీక్, ఎలిగెంట్‌గా కనిపిస్తున్నారు. ఇది చాలా ఇంట్రెస్టింగ్ కాంబినేషన్. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తుండగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ కొనసాగుతోంది. పోస్టర్‌లో చూపిన కోఆర్డినేషన్స్ లండన్‌ను లొకేషన్‌గా సూచిస్తున్నాయి. సినిమాలో శర్వానంద్ క్యారెక్టర్ ఎంత క్రేజీగా ఉండబోతుందో పోస్టర్ కూడా స్పష్టం చేస్తోంది. ఈ పాత్రకు మేకోవర్ జస్ట్ వావ్ అనిపిస్తోంది. క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ చిత్రానికి అత్యంత ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: శ్రీరామ్ ఆదిత్య, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, డీవోపీ: విష్ణు శర్మ, ఎడిటర్: ప్రవీణ్ పూడి, ఆర్ట్: జానీ షేక్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కృతి ప్రసాద్, ఫణి కె వర్మ

నాన్న లైంగికంగా వేధించాడు


ఖుష్బూ

తన తండ్రి తనని లైంగిక వేధింపులకు గురి చేశాడని సీనియర్ కథానాయిక ఖుష్బూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 8 ఏండ్ల వయసులోనే తాను వేధింపులకు గురైనట్లు ఆమె తెలిపారు.

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓ కార్యక్రమంలో పాల్గొన్న నటి, జాతీయ మహిళా అధ్యక్షురాలు ఖుష్బూ మాట్లాడుతూ, 'నాకు 8 ఏండ్ల వయసు ఉన్నప్పుడు నా తండ్రి నన్ను లైంగికంగా వేధించాడు. నన్ను గాయ పరిచి, చిత్ర హింసలకు గురి చేశాడు' అని కన్నీటి పర్యంత మయ్యారు. 'ఒక అబ్బాయి లేదా అమ్మాయి చిన్నతనంలోనే వేధింపులకు గురైతే, అది వాళ్ళను జీవితాంతం భయానికి గురి చేస్తుంది. తన భార్యాపిల్లల్ని చిత్ర హింసలు పెట్టడం, కన్న కూతురిపై లైంగిక వేధింపులకు పాల్పడటాన్ని జన్మహక్కుగా భావించే వ్యక్తి వల్ల నా తల్లి కూడా వైవాహిక బంధంలో ఇబ్బందులు పడింది. దీంతో 15 ఏండ్ల వయసులోనే ఆయనకి ఎదురు తిరగడం మొదలు పెట్టాను' అని చెప్పారు.

విజువల్ వండర్

సిజు విల్సన్ ప్రధాన పాత్రలో కాయాదు లోహర్ కథానాయికగా తెరకెక్కిన మలయాళం యాక్షన్ పీరియడ్ డ్రామా 'పాథోన్‌పథం నూట్టండు'. వినయన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మలయాళంలో విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. ఆల్ ఇండియా ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై సీనియర్ నిర్మాత సిహెచ్.సుధాకర్ బాబు ఈ చిత్రాన్ని 'పులి' అనే టైటిల్‌తో తెలుగులో విడుదల చేస్తున్నారు. ఎస్.కె రామచంద్రనాయక్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నిర్మాతల మండలి అధ్యక్షుడు కె.ఎల్.దామోదర్ ప్రసాద్ ఈ చిత్ర ట్రైలర్‌ని లాంచ్ చేశారు.


సి.హెచ్.సుధాకర్ బాబు, కె.ఎల్.దామోదర్ ప్రసాద్

నిర్మాత సుధాకర్ బాబు మాట్లాడుతూ, 'గతంలో విడుదల చేసిన టీజర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ సినిమా చాలా హయ్యెస్ట్ రేటుపెట్టి కొన్నాను. ఈ సినిమాని చూసి ప్రసాద్ నాయక్ వాళ్ళ తండ్రిగారి పేరుతో సహ నిర్మాతగా చేరారు. పులి కొత్త అనుభూతిని ఇచ్చే సినిమా. పాటలు, యాక్షన్, విజువల్స్ అన్నీ అద్భుతంగా ఉంటాయి. సినిమా చూసిన ప్రతి ప్రేక్షకుడు కొత్త అనుభూతిని పొందుతారు' అని తెలిపారు. 'చరిత్రలో చాలా నిజాలు దాగున్నాయి. అలా దాగున్న ఒక నిజాన్ని చూపించే చిత్రమిది. విజువల్స్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉన్నాయి. కేరళలో ఈ సినిమా ఘన విజయం సాధించింది. తెలుగులో కూడా ఈ సినిమా అద్భుతంగా ఆడుతుందని నమ్ముతున్నాను' అని చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.